# ఆదర్శమూర్తి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చిత్రపటముల వాస్తవికత

ఉపదేశములు

**హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్**

అంతర్జాతీయ అహ్మదియ్యా జమాఅత్ అధినేత

ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్

అనువాదము

**ముహమ్మద్ ఇస్మాయిల్**

Uswa e Rasool Sallallahu Alihi Wasallam
Aur Khakoun ki Haqeeqat

(Rasool Sallallahu Alihi Wasallam Adarshamu
Mariyu Chitra Patamula Wastavikata)

**The Blessed Model of the Holy Prophet**
**Muhammad and the Caricatures**

Consisting of 5 Friday Sermons Of:
Hadhrat Mirza Masroor Ahmad, Imam Jama'at Ahmadiyya,
Khalifatul Masih V
Urdu

**Telugu Translation**
Muhammad Ismail

First Edition : 2015
Copies : 500
Printed at : Fazl-e-Umar Printing Press Qadian
Published by : Nazarat Nashr-o-Isha'at,
Sadr Anjuman Ahmadiyya Qadian
Dist: Gurdaspur, Punjab, India,143516

ISBN : 978-93-83882-51-9

ఇతర వివరాలకు సంప్రదించగలరు

www.alislam.org
www.ahmadiyyamuslimjamaat.in
Toll Free No: 1800-3010-2131

# ముందుమాట

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

ప్రాథమిక దశ నుండే సత్యము – అసత్యము, ధర్మము – అధర్మము మధ్య యుద్ధము కొనసాగినది. కాని అల్లాహ్ సాంప్రదాయము ప్రకారము సత్యము, ధర్మమునే సదా విజయము వరించును. కొందరు వ్యక్తులు గర్వము వలన ఏర్పడే చౌకబారు ప్రచారము పొందుటకు అల్లాహ్ ప్రవక్తలకు పోటీగా నిలబడిరి. తుదకు అసఫలమై, నష్టపోయి, అభాసుపాలైరి. ఇస్లాం, ప్రపంచానికే గర్వకారణమైన సయ్యద్నా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి గురించి అవమానకర పద్ధతిని అవలంభించిన వారు అల్లాహ్ సాంప్రదాయము ప్రకారము విఫలమైరి. ఈ మధ్యనే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకముగా తమ ఈర్ష్యను వెల్లగక్కుటకు అభిప్రాయ స్వేచ్ఛ, పత్రికా స్వాతంత్ర్యం పేరిట ఇస్లాంకు వ్యతిరేకముగా విద్వేషాన్ని రగిలించుటకు పనికి మాలిన, నీచమైన చిత్రములను, కార్టూన్లను వివిధ పుస్తకములు, పత్రికలలో ప్రచురించిరి. దీని ఫలితముగా వివిధ ముస్లిం వర్గములలో, ఇస్లామీయ దేశాలలో తీవ్రమైన నిరసనలు వ్యక్తమైనవి, అగ్నిని రాజేసిరి. కోపమును వ్యక్తపరచుటకు విధ్వంసం సృష్టించనైనది.

సత్యమైన బోధనలను ప్రపంచములో వ్యాపింపజేయుట అల్లాహ్ దయానుసారము అహ్మదియ్యా జమాఅత్ స్థాపన ముఖ్య లక్ష్యము. కనుక ఇటువంటి సందర్భములలో జమాఅత్ అగ్నిని రాజేయక, విధ్వంసమును సృష్టించక విమర్శకుల విమర్శలకు సంతృప్తికర సమాధానములు

ఇచ్చుటతోనే ప్రతిస్పందనను తెలియజేయును. ఈ విధముగా ఇస్లాం స్వచ్ఛమైన, సత్యమైన సందేశమును ప్రపంచము వరకు అందించుటకు ప్రయత్నము చేయబడును. ఇదే ఉద్ధేశముతో అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ (అధినేత) హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఈ ప్రస్థుత సంఘటనల గురించి తమ జుమా ప్రసంగములలో వివరముగా చర్చించిరి. వారు 2006 సం॥లో 10 ఫిబ్రవరి, 17 ఫిబ్రవరి, 24 ఫిబ్రవరి, 3 మార్చి, 10 మార్చి తేదీలలో మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మోర్డన్, లండన్‌లో వీటిని ప్రసంగించిరి. ఒక స్వచ్ఛమైన విశ్వాసుడు ఇటువంటి పరిస్థితులలో ఏ విధముగా ప్రతిస్పందనను తెలియజేయవలెనో, ఈ క్లిష్ట పరిస్థితిని ఏ విధముగా ఎదుర్కోవలెనో ఈ ఖుత్బాల ద్వారా తెలియును.

జమాఅత్ సభ్యులు స్వయముగా ఈ ఉపదేశములను చదువుటయే కాక, ఇస్లాం మనోహర బోధనలను తెలుసుకొనుటకు ఇతరులకు కూడ చదువుటకు ఇవ్వవలెను. ఇదే ఉద్ధేశముతో ఈ ఉపదేశములను వివిధ భాషలలో కూడ ప్రచురించి అందించుచున్నాము.

ఈ పుస్తకమును గౌ॥ ముహమ్మద్ ఇస్మాయిల్ గారు అనువదించగా, రివ్యూ కమిటి ఆధ్వర్యములో షేఖ్ ఇబ్రాహీమ్ నాసిర్, హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ గార్లు పునఃపరిశీలించిరి. ఈ పుస్తక ప్రచురణలో సహకారమందించిన వారందరికి అల్లాహ్ మంచి ప్రతిఫలము నొసంగుగాక! ఆమీన్

ఇట్లు
మునీరుద్దీన్ షంస్
ఎడీష్నల్ వకీలుత్తస్నీఫ్ – లండన్
జూన్ 2006

# విషయ సూచిక


| విషయములు | పుట |
|---|---|
| ... ముందుమాట | III |
| ... విషయ సూచిక | V |
| **జుమా ప్రసంగము: దివి: 10 ఫిబ్రవరి 2006** | 1 |
| ... డెన్మార్క్, పశ్చిమ దేశాలలో అతి నీచమైన చిత్రలేఖముల ముద్రణపై ప్రపంచ ముస్లిముల ప్రతిస్పందన | 3 |
| ... న్యాయమును ఆశించు పలువురి అభిప్రాయము | 5 |
| ... కొందరు ముస్లిం నాయకుల తప్పుడు ప్రతిస్పందనల వలన ఇస్లాంను అపనిందకు గురు చేసే అవకాశము ఇతరులకు లభించును | 7 |
| ... అహ్మదీ ప్రతిస్పందనా పద్ధతి | 10 |
| ... ఇస్లాం, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకమైన కుట్రలను మసీహ్ మౌవూద్ నివారించ వలసియుండెను | 11 |
| ... ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తమ ఉదాహరణను ప్రపంచము ముందుంచుము | 14 |
| ... కార్టూన్లకు వ్యతిరేకముగా అహ్మదియ్య జమాఅత్ తక్షణ చర్య | 18 |
| ... అహ్మదీ యువకులు పత్రికా రంగము (Journalism) ను అవలంభించవలెను | 21 |

| విషయములు | పుట |
| --- | --- |


... పతాకములను కాల్చుట, కూలగొట్టుట వలన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవము స్థాపించబడదు 23

... తమ బాధను ప్రార్థనలో వెలబుచ్చి, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై తరచుగా దురూద్ పంపుము 24

జుమా ప్రసంగము దివి: 17 ఫిబ్రవరి 2006 27

... ఇతరుల భావాలతో ఆడుకొనుట ప్రజాస్వామ్యము కాదు, అభిప్రాయ స్వాతంత్ర్యము అంతకంటే కాదు 30

... ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అగౌరవపరచు చర్యలపై పట్టుబట్టుట అల్లాహ్ శాపమునకు కారణమగును 30

... ఈ పరిస్థితులలో అహ్మదీ ప్రతిస్పందన ఎట్లుండవలెను? 31

... ఇస్లాం గొప్పతనము, వైభవము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్రతను మసీహ్, మహ్దీ సంఘమే ఏర్పరచవలసి యున్నది. 32

... మసీహ్ అవతరణ వాస్తవ అర్థము, మసీహ్ – మహ్దీ పలు కార్యములు, వారి కొన్ని సత్య నిదర్శనములు 33

... మసీహ్ మౌవూద్ నిధులను పంచునను భావము 35

... శిలువ ఖండన, పందిని హతమార్చుట గూర్చి వివరణ 36

... ముస్లిం సమాజము నుండే మసీహ్ మౌవూద్ ప్రభవించవలసి యుండెను 39

| విషయములు | పుట |
|---|---|

... ఒకే వ్యక్తి రెండు నామములు మసీహ్, మహ్ది, మసీహ్ మౌవూద్ ధార్మిక యుద్ధములను అంతము చేయును 41

... అల్లాహ్ వైపు నుండే ప్రభవించినానని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రమాణపూర్వక ప్రకటన 43

... హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఆకాశపు సాక్ష్యము 45

... మసీహ్ మౌవూద్ ప్రేమను హృదయాలలో నిలుపుదునని, వారి వర్గమునకు సకల వర్గములపై విజయము ప్రసాదింతునని అల్లాహ్ వాగ్దానము గలదు 49

**జుమా ప్రసంగము దివి: 24 ఫిబ్రవరి 2006** 53

... పాశ్చాత్య దేశాలు, పత్రికల ద్వంద వైఖరి 56

... ముస్లిముల భయానక దీన స్థితి 57

... ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవిధేయత, మసీహ్ మహ్ది తిరస్కరణే ముస్లిముల అనైక్యత, బలహీనతకు ముఖ్యకారణము 59

... దుఆలు చేయు, శుభములు పొందుటకు అసలు విధానము 61

... దుఆలతోనే విజయములు లభించును 72

... ఇస్లాం పునర్వైభవమునకు మసీహ్ మౌవూద్ (అ) జామఅత్‌లో చేరి ప్రయత్నించవలెను 74

| విషయములు | పుట |
| --- | --- |
| **జుమా ప్రసంగము దివి: 3 మార్చి 2006** | 79 |
| ... ఝుంగ్ పత్రిక లండన్ దౌష్ట్యముగా అహ్మదియ్య జమాఅత్‌ను గూర్చి అసత్య, నిరాధారమైన వార్తను ప్రచురించినది | 81 |
| ... ఈ అసత్య వార్తను వ్యాపించువారితో ఇది ఖచ్చితముగా అబద్ధమని, لَعۡنَةُ اللّٰهِ عَلَى الۡكَاذِبِيۡنَ అంటున్నారు. | 85 |
| ... కార్టూన్లకు విరుద్ధముగా అహ్మదియ్య జమాఅత్ స్పందన, ప్రయత్నం | 86 |
| ... ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అభిమానము | 88 |
| ... ముస్లిం ప్రభుత్వములు స్వార్థ ముల్లాల, దుష్ట శక్తుల చక్రంలో చిక్కకూడదు | 89 |
| ... హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధనల సారాంశము | 91 |
| ... హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దృష్టిలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహోన్నతమైన స్థానము | 95 |
| ... ఖడ్గపు జిహాద్ వాస్తవికత | 98 |
| ... జమాఅత్‌నకు వ్యతిరేకంగా అసత్య వార్త, నీచ పన్నాగాలపై ముఖ్యోద్దేశాన్ని బహిర్గతం చేయుటకై పూర్తి దార్యప్తు చేయించబడును. | 100 |

| విషయములు | పుట |
|---|---|
| **జుమా ప్రసంగము దివి: 10 మార్చి 2006** | 103 |


... ముస్లింల కొన్ని సంఘాల ఇస్లాం వ్యతిరేక చర్యల వల్ల ముస్లిమేతరులకు ఇస్లాంను విమర్శించుటలో సహాయం చేస్తున్నాయి. 104

... ముస్లిమేతరులతో సత్ప్రవర్తన గూర్చి ఇగస్లాం అందమైన శిక్ష 105

... మక్కా అవిశ్వాసుల, ఇస్లాం శత్రువుల క్రౌర్యము, దౌర్జన్యమునకు బదులు ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప సత్ప్రవర్తనా నిదర్శనము 106

... ఇస్లాం ఖడ్గముతో గాక సత్ప్రవర్తన, అభిప్రాయ స్వాతంత్ర్యము, ధర్మ బోధనతో వ్యాపించెను 109

... మానవ విలువలను స్థాపించుటకు, మత సామరస్యమునకు ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిరుపమాణమైన ఆచరణాత్మక ఉదాహరణ 121


✡ ✡ ✡
✡ ✡

☼ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమాభిమాన, కరుణామయ ఆదర్శమును ప్రపంచమునకు తెలుపవలెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత కోణములను ప్రతి దేశములో వివరించుచు, తమ కర్మలను సవరించుకొను అవసరము గలదు.

☼ డెన్మార్క్‌లో ముస్లిముల మనోభావాలను గాయపరచు అతి నీచమైన, అవమానకర చిత్రలేఖనముల ముద్రణ తీవ్ర ఖండన. దానికి వ్యతిరేకముగా ఇస్లాం బోధనల పరిధిలో వుంటూ అహ్మదియ్య సంఘు ప్రతిస్పందన, దాని ప్రభావముల ప్రస్తావన.

☼ ఈ కర్మల వలన ఇస్లాం పట్ల వీరికి గల కోపము, ఈర్ష్య వ్యక్తమగును. ఈ దుష్టుల ఆలోచనలలో గల మలినము, దేవునితో దూరము కనిపించును.

☼ పతాకములను తగులబెట్టుట, దీక్షలు చేయుట, విధ్వంసం లేదా సంక్షోభం సృష్టించుట సరియైన నిరసన పద్ధతి కాదు.

☼ మనము మన ప్రవర్తనలను ఇస్లాం విలువలు, బోధన ప్రకారము మలచుకోవలెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధన, ఆదర్శము స్పష్టముగా వ్యక్తమగు రీతిలో మన ప్రతిస్పందన సదా నుండవలెను.

☼ పత్రికా రంగములో అహ్మదీయులు ప్రవేశించవలెనను పిలుపు.

**జుమా ప్రసంగము: దివి: 10 ఫిబ్రవరి 2006**
**మస్జిద్ బైతుల్ ఫుతూహ్-లండన్-ఇంగ్లాండ్**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ . اَلرَّحْمٰنِ الرَّحِيْمِ . مٰلِكِ يَوْمِ الدِّيْنِ .

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ . اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ .

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ .

وَمَا أَرْسَلْنَاكَ إِلَّا رَحْمَةً لِّلْعَالَمِينَ

إِنَّ اللهَ وَمَلَائِكَتَهُ يُصَلُّونَ عَلَى النَّبِيِّ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا صَلُّوا عَلَيْهِ وَسَلِّمُوا تَسْلِيمًا .

إِنَّ الَّذِينَ يُؤْذُونَ اللهَ وَرَسُولَهُ لَعَنَهُمُ اللهُ فِي الدُّنْيَا وَالْآخِرَةِ وَأَعَدَّ لَهُمْ عَذَابًا مُّهِينًا .

## డెన్మార్క్, పశ్చిమ దేశాలలో అతి నీచమైన చిత్రలేఖనముల ముద్రణపై ప్రపంచ ముస్లిముల ప్రతిస్పందన

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి డెన్మార్క్, పాశ్చాత్య దేశాలలో ప్రచురితమైన అతి నీచ, ముస్లిముల మనోభావాలను కించపరచు, రెచ్చగొట్టు చిత్రాలేఖనమును పత్రికలలో ప్రచురించుట వలన ముస్లిములలో కోపోద్రేకములు ఏర్పడుచున్నవి. దీని గురించి ప్రతి ముస్లిం తరపున ప్రతిస్పందన వ్యక్తమగుచున్నది. సహజముగానే ఈ చర్యపై ప్రతిస్పందన వ్యక్తము కావలసియుండెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఒక అహ్మదీ ఇతరులకంటే అత్యధికముగా ప్రేమించి, అభిమానించును.

ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వలన హజ్రత్ ఖాతముల్ అన్బియా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఔన్యత్యము గూర్చి అవగాహన ఇతరులకంటే అహ్మదీయులకే అధికముగా గలదు. కావున అనేక మంది అహ్మదీయులు తమ ఉత్తరాలలో వారి విచారమును, కోపమును వ్యక్త పరచుచు ఒక శాశ్వత కార్యక్రమము ద్వారా ప్రపంచానికి ఈ గొప్ప సందేశహరుని ఔన్యత్యాన్ని చాటిచెప్పాలని సూచించుచున్నారు. ఈ విషయములో ఎక్కడెక్కడ జమాఅతులు చురుకుగా (Active) యున్నవో పని చేయుచున్నవి. కాని మన నిరసనలు దీక్షలు, విధ్వంసం సృష్టించు రూపములో వుండవు. అంతే కాదు దీక్షలు, విధ్వంసం సృష్టించి పతాకములను తగులబెట్టుట ఇందుకు పరిష్కారము కాదు.

నేడు ఇతర ధర్మముల ధార్మికులు, పాశ్చాత్య దేశముల వారు కూడ ఇస్లాం, ఇస్లాం స్థాపకులైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై అసత్య ఆరోపణలు చేయుచున్నారు. నేడు పాశ్చాత్య దేశముల వారికి ధర్మముపై ఎలాంటి ఆసక్తి లేదు. వారిలోని అధికులు ప్రపంచ ఆటపాటలలో (Invovle) మునిగియున్నారు. దీని లోనే పూర్తిగా నిమగ్నమగుట వలన వారి ధర్మం ఇస్లాం లేదా క్రైస్తవము లేదా మరే ఇతర ధర్మ సంబంధీకులైనను వారికి ఎలాంటి చింత లేదు. ఎందుకనగా వారు ధర్మము నుండి ఎప్పుడో విడిపోయిరి. అధికులలో ధర్మపు పవిత్రత స్పృహ లోపించినది. ఈ మధ్య ఫ్రాన్స్‌లో మరో వార్త కూడ ప్రాచుర్యం పొందినది. అదేమనగా మాకు అల్లాహ్ చిత్ర పటం తయారు చేయు హక్కు కూడ గలదని అనేంత వరకు వీరు దిగజారి పోయిరి. (అల్లాహ్ క్షమించుగాక). వీరు ఇంతటి దుష్ట ఆలోచనలు గల వారు కనుకనే ఇంతటి నీచమైన కార్టూను

చిత్రీకరించిరి. ఇందుకు ప్రతిగా ముస్లిములు తమ ప్రతిస్పందనలు తెలుపగా వీరిలోని కొందరు ఇట్లు వ్రాసినారు. ఇది ఇస్లాం సమాజపు, పాశ్చాత్య ప్రజాస్వామ్యముల మధ్య వ్యత్యాసము, కాని దీనికి సమాజముతో ఎలాంటి సంబంధము లేదు. నేను తెలిపినట్లు వీరిలో అధికులు నైతిక విలువలను సైతం కోల్పోయినారు. స్వేచ్ఛ పేరున అసభ్య పనులు చేయుచు నిస్సిగ్గుగా వ్యవహరించుచున్నారు.

## న్యాయమును ఆశించు పలువురి అభిప్రాయము

వీరిలోను కొందరు న్యాయమును ఆశించువారు, గుణవంతులు కూడ వున్నారు. వారు ఈ సిద్ధాంతమును, నిరసనలను ఇస్లాం, పాశ్చాత్య దేశాల ప్రజాస్వామ్య స్వాతంత్ర్యాల వ్యత్యాసంగా పరిగిణించుటను తప్పుబట్టినారు. ఇంగ్లాండులోని ఒక వ్యాసకర్త రాబర్ట్ ఫిస్క్ (Robert Fisk) చాలా న్యాయముగా వ్యవహరించుచు ఇట్లు వ్రాసిరి. ఇస్లాం సమాజము, పాశ్చాత్య ప్రజాస్వామ్య స్వాతంత్ర్యపు వ్యత్యాసం అను అంశముపై డెన్మార్క్‌కు చెందిన ఒక వ్యక్తి ఇట్లు వ్రాసినారు. ఇది చాలా తప్పుడు విషయము. ఇది సాంస్కృతుల మరియు స్వేచ్ఛల మధ్య వ్యత్యాసము ఎంత మాత్రము కాదు. లేదా ఇది అభిప్రాయ స్వేచ్ఛలకు సంబంధించిన విషయము అంతకంటే కాదు. విషయమేమనగా అల్లాహ్ స్వయముగా అల్లాహ్ ప్రవక్తపై తన బోధనలను అవతరింప జేసినాడని మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను భూమిపై అల్లాహ్ ప్రతినిధిగా ముస్లిములు విశ్వసింతురు. కాని క్రైస్తవులు భావించునది ఏమనగా (ఈయన స్వయముగా ఒక క్రైస్తవుడు అయినందున ఇట్లు వ్రాయుచున్నాడు.) ప్రవక్తల, అల్లాహ్ ప్రియ దాసుల బోధనలు మానవహక్కులు, స్వేచ్ఛ అను నూతన

సిద్ధాంతం ప్రకారం లేనందున వారు చరిత్రలో అనామకంగా మిగిలినారు. ముస్లిములు ధర్మాన్ని జీవితములో భాగంగా భావింతురు. శతాబ్దాలు గడిచి వివిధ పరివర్తనలు వచ్చినను వారి ఈ భావన స్థిరముగానే యున్నది. కాని మనము మన జీవితాలను తమ ధర్మముల నుండి వేరు చేసుకున్నాము. ఇందు వలన నేడు మనం క్రైస్తవం, ఇస్లాం ధర్మముల మధ్య పోటీ అనకుండా పాశ్చాత్య సాంస్కృతి, ఇస్లాంకు పోటీ అంటున్నాంము. అందు వలన మన ప్రవక్తల బోధనలలో పరిహాసమాడినప్పుడు ఇతర ధర్మముల బోధనలను ఎందుకు పరిహసించకూడదు అనుకుంటున్నాము. వారు ఇంకను ఇట్లు వ్రాసిరి. ఈ విధానము ఇంత అనూహ్యామా ? పది పన్నెండు సంవత్సరముల క్రితం Last Temptation of christ అను ఒక చిత్రం విడుదల అయ్యెను. అందులో హజ్రత్ ఈసా అలైహిస్సలాంను ఒక స్త్రీతో అసభ్యకర రీతిలో వుండుటను చూపినప్పుడు చాలా ఆందోళన జరిగినది. పేరిస్‌లో ఒకడు ఆగ్రహానికి లోనై ఒక సినిమాను తగులబెట్టెను. ఒక ఫ్రన్చి యువకుడు హతమార్చబడెను కూడ. మన ధార్మిక మనోభావాలను గాయపరచుటను మేము భరించలేము. కాని ముస్లిములపై అభిప్రాయ స్వేచ్ఛ పేరిట వారి ధార్మిక మనోభావాలను దెబ్బ తీసినప్పుడు వారు సహనం వహించాలని కోరుకోవడం సమంజసమేనా? పాశ్చాత్య దేశాల మార్గదర్శకులు పత్రికలపై, అభిప్రాయ స్వేచ్ఛలపై ఎలాంటి నిషిద్ధాంక్షలు విధించలేమంటున్నారు. అను విషయముపై నాకు నవ్వు వచ్చును. వ్యాసకర్తలు ఇంకను ఇలా అంటున్నారు. వివాదాస్పద చిత్రపటములో ఇస్లాం ప్రవక్తకు బదులుగా బాంబుల డిజైన్ గల కుల్లాహ్ యూదుల (Rabbi) రబ్బీ (తలపై వున్నట్లు చిత్రీకరించినచో, ఈ చిత్రము Anti

Semitism కు సంబంధించినదని యూదుల మతమునకు విరుద్ధముగా కనిపించుచున్నదని తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యేవి కావా ? ఒక వేల అభిప్రాయ స్వేచ్ఛ నిషిద్ధతకు సంబంధించిన అంశమే అయినచో ఫ్రాన్స్, జర్మనీ లేక ఆస్ట్రియాలో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో యూదులను హింసించినారని సవాలు చేయుటను ఎందుకు నిషేధించినారు. ఈ కార్టూన్ల ప్రచురణ వలన ముస్లిముల ధార్మిక సంస్కరణ, వారి సామాజిక స్థితిగతులు సంస్కరణలకు ప్రోత్సాహంగానే ఈ కార్టూన్ వున్నచో ఎవరికి దీనిపై ఎలాంటి అభ్యంతరము వుండేది కాదు. కాని ఈ కార్టూన్‌ల ద్వారా ఇస్లాం బలప్రయోగము చేయు ధర్మమని తెలుపుట తప్ప మరేమి సాధించింది. ఈ కార్టూన్‌ల వలన సంక్షోభము తప్ప మరేమైనా అనుకూల చర్యలు జరిగినాయా?

*(రోజ్‌నామా జంగ్ లండన్, 7 ఫిబ్రవరి 2006 పుట 1-3)*

ముస్లిముల తప్పుడు ఆచరణముల వలన కూడ ఇటువంటి దుశ్చర్యలకు అవకాశం లభించుచున్నది. కాని వారిలోను న్యాయ ప్రియులు కూడ కలరు. వారు సత్యమును తెలుపుటకు ఎన్నడు వెనుకాడరు.

## కొందరు ముస్లిం నాయకుల తప్పుడు ప్రతిస్పందనల వలన ఇస్లాంను అపనిందకు గురు చేసే అవకాశము ఇతరులకు లభించును

ముస్లిముల వివిధ దేశాలలో తెలిపిన నిరసనలు, యూరోపియన్ ప్రభుత్వాల ప్రతినిధుల, పత్రికా ప్రతినిధులు తెలిపిన అభిప్రాయాల నివేదికలను నేను తెప్పించుకున్నాను. వారిలో అధికులు పత్రికా చర్యలను తప్పుబట్టినారు. నేను తెలిపినట్లు వీరు ఏదో ఒక చోట ఇలాంటి వివాదాస్పద

అంశాలను లేవనెత్తి ఈ సూక్ష్మ బుద్ధి గలవారు తమ ఆలోచనలలో గల నీచత్వమును, దైవం నుండి దూరము స్పష్టమగును. వీరికి ఇస్లాంపై గల ఈర్ష్యా, ద్వేషాలు వ్యక్తమవుచున్నాయి. దురదృష్టవశాత్తు ముస్లిముల కొందరు నాయకులు తెలుపు నిరసనలలో గల లోపముల వలన ఇతరులకు ఇస్లాంను అభాసుపాలు చేయు అవకాశం చేకూరుతుంది. వీటి ద్వారానే వీరు కొన్ని రాజకీయ ప్రయోజనాలు పొందుచున్నారు. ముస్లిముల సాధారణ జీవితాలలో గల విధానాలను చూచి ఇక్కడి ప్రభుత్వాలు విసిగిపోతున్నాయి. ఉదాహరణకు ఏ పని చేయకపోవుట, ఎక్కువ సమయం ఇంట్లోనే వుండుట, సామాజిక సహాయము (Social Help) తీసుకుంటారు. లేదా చట్ట విరుద్ధమైన పనులు చేయుట, పన్ను ఎగ్గొట్టుట, అలాగే అనేక దుష్కార్యములు చేయుదురు. ముస్లిములే స్వయముగా ఇలాంటి అవకాశాలను అందించుచున్నారు. వీరు వివేకపు జాతులు అయినందున వాటి ద్వారా ప్రయోజనాన్ని పొందుచున్నారు.

కొన్ని సార్లు హింసను వారే ప్రారంభించినప్పటికి ముస్లిముల ప్రతిస్పందనలో గల లోపముల వల్ల వీరే పీడితులుగా అవతారమెత్తి, ముస్లిములను పీడించు వారిగా చూపుదురు. ముస్లిములలోని అధికులు విధ్వంసాలను సృష్టించుట భావ్యం కాదని భావిస్తారు. కాని నాయకత్వ లోపం వల్ల లేదా సంక్షోభ ప్రియులు అభాసుపాలు చేయుదురు.

ఉదాహరణకు డెన్మార్క్‌కు చెందిన ఒక విలేఖరి నివేదిక ప్రకారము డైనిష్ ప్రజల నిరసన ఏమనగా పత్రిక క్షమాపణలు చెప్పిన అనంతరం ముస్లిములు వారి క్షమాపణలను స్వీకరించి ఈ ఘటనను శాంతియుతంగా పరిష్కరించవలెను. తద్వారా ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను చేరవేసిరి.

Violence నుండి సురక్షితముగా నుండవలెను. వారికి విరుద్ధముగా జరుగుచున్న నిరసనలను టీవీలో ప్రసారమగుటను చూచి ఇక్కడ పిల్లలు భయభ్రాంతులకు గురైనారు. అందులో వారి దేశ పతాకాలను, రాయబార కార్యాలయాలు తగులబెట్టుటను గమనించి యుద్ధ వాతావరణం నెలకొని వుందని, వారిని అంతమొందించు ప్రయత్నం జరుగుతుందని వారు భావించుచున్నారు. ఈ చర్యలను రాజకీయ నాయకులు, సామాన్య ప్రజలు కూడ తప్పు బట్టినారు. మరొక నిరసన ఇట్లు కూడ జరిగినది. ఏమనగా! ముస్లిముల మనోభావాలు దెబ్బ తిన్నందున వారికి ఒక పెద్ద మస్జిద్‌ను నిర్మించి ఇవ్వవలెను. దాని వ్యయాన్ని ఇక్కడి సంస్థలే భరించాలి అను సూచనను కూపన్‌హేగన్ సుప్రీమ్ మేయర్ ఇష్టపడినారు. నేను ఇంతకు ముందే తెలిపినట్లు వారి క్షమాపణలను స్వీకరించవలెనని ముస్లిములలో అధికులు భావించిరి. కాని వారిలో 27 సంఘాలకు ప్రతినిధిగా వున్న నాయకుడు ఇలా అనెను. ఇంతకు ముందే పత్రికల వారు క్షమాపణలు కోరుకున్నను మరొక్కసారి మా ముందుకు వచ్చి క్షమాపణ కోరుకున్నచో మేము ముస్లిం దేశాలకు వెళ్ళి ఈ నిరసనలను ముగించమని తెలిపెదము. వీరు ఇస్లాం భయానక రూపమును చూపుటకు ప్రయత్నించుచున్నారు. సంధి చేసుకోకుండా సంక్షోభం సృష్టించాలని భావించుచున్నారు. అహ్మదియ్య జమాఅత్‌నకు ఈ సంక్షోభంతో ఎలాంటి సంబంధము లేదు. మా వ్యతిరేకులు మమ్ము కూడ ఫోన్‌ల ద్వారా, ఉత్తరాలలో అలా చేస్తాం, ఇలా చేస్తాం అని బెదిరించుచున్నారు. అల్లాహ్ తఆలా జమాఅత్ మస్జిద్‌లను, మిషన్ హౌజ్‌లను వీరి దుశ్చర్యల నుండి రక్షించుగాక ?

తప్పుడు పద్ధతులలో నిరసనలు తెలిపినప్పుడు దానికి రెండవ

వైపు కూడ తప్పుడు ప్రదర్శన జరుగును. ఇంతకు ముందే నేను తెలిపినట్లు వారు తమ చర్యలపై క్షమాపణలు కోరినారు. వీరి చర్యలపై ముస్లిముల నుండి నిరసనలు వ్యక్తమైనప్పుడు వారు చాలా హేయమైన పని చేసినను హింసించు వారై యుండి కూడ ఇప్పుడు బాధితులుగా మారుతారు. డెన్మార్క్‌లో ఇప్పుడు వారు ముస్లిములను క్షమాపణలు కోరుచున్నారు. కాని ముస్లిం నాయకులు మొండితనము ప్రదర్శించుచున్నారు. ముస్లిములు ఇలాంటి సందర్భాలలో కొంత వివేకముతో వ్యవహరించవలెను. తమ నిరసనల పద్ధతులను సమీక్షించుకోవలెను.

## అహ్మదీ ప్రతిస్పందనా పద్ధతి

ఈ కార్యముల వలన మా హృదయములు నిశ్చయముగా అందరి కంటే ఎక్కువ దుఖించినవి, కాని మా ప్రతిస్పందన పద్దతులే వేరు. ఎప్పటివలె అప్పుడప్పుడు ఇట్టి చర్యలు ముందు కూడా చేయవచ్చునని నా అభిప్రాయము. ముస్లింల హృదయాలను కష్టపెట్టు ఏదో ఒకటి చెడు కార్యమొనరించవచ్చును. చట్ట పరంగా ముస్లిములను ప్రత్యేకముగా తూర్పు నుండి వచ్చువారు, పాకిస్తాన్, భారత దేశముల నుండి వచ్చు ముస్లిములపై ఈ సాకుతోనైనా నిబంధనము విధించుటకు ప్రయత్నించు సంకల్పముండ వచ్చును. వారు నిబంధనలు విధించినను లేకున్నను మనము, మన వ్యవహారము ఇస్లామియా మర్యాదలు, శిక్షణ ప్రకారముండవలెను.

నేను చెప్పినట్లు ఇస్లాం, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకముగా ఆది నుండే ఈ కుట్రలు అమలగుచున్నవి. కాని అల్లాహ్ దీనిని రక్షించవలసి యున్నందున రక్షించుచూ వచ్చెను. కనుక వ్యతిరేక ప్రయత్నములన్నియు వ్యర్థమగు చున్నవి.

## ఇస్లాం, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకమైన కుట్రలను మసీహ్ మౌవూద్ నివారించవలసియుండెను

ఈ కాలములో అతడు ఈ ఉద్దేశము కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడులు చేయబడినవి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తర్వాత వారి బోధనను అమలు చేయుచూ వారి ఉత్తరాధికారులు జమాఅత్‌నకు మార్గదర్శనము చేసి ప్రతి స్పందన చూపిరో, దాని ఫలితములను గూర్చి ఒకటి రెండు నిదర్శనములు ప్రవేశపెట్టుచున్నాను. దీని వలన అహ్మదీయుల పై వీరు సమ్మెలో పాల్గొనక వీరికి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై నిందారోపణ చేసినను దు:ఖము కలుగదని నిందారోపణ చేయువారికి జమాఅత్ చేయు చర్యలు తెలిసి పోవును.

మన ప్రతిస్పందనలతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధన, చరిత్ర ఇంకను మెరుగుపడవలెను, పవిత్ర ఖుర్‌ఆన్ శిక్షణ అందరికి విపులముగా తెలియవలెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అపవిత్ర పదజాల దాడులు చూచి నాశనకార్యములకు పాల్పడక అల్లాహ్ సన్నిధిలో మోకరిల్లుచు అతనితో సహాయమాచించెదము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిజముగా ప్రేమించు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ప్రవక్తతో నున్న ప్రేమాభిమానపు రెండు ఉదాహరణలు ప్రవేశపెట్టెదను.

మొదటి ఉదాహరణ క్రైస్తవ పండితుడు అబ్దుల్లాహ్ ఆథంది. అతడు తన పుస్తకములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి

చాలా నీచమైన పదాలు వాడుచు దజ్జాల్ (అనగా పెద్దమోసగాడు) అను పదము వాడెను. ఆ సమయములో ఇస్లాం, క్రైస్తవ ధర్మముల గూర్చి ఒక తర్కవాదము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో కూడ జరుగుచుండెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు నుడివిరి. "కనుక నేను పదైదు రోజుల వరకు వాదించితిని, వాదము సాగుచుండెను. గుప్తముగా ఆథమ్ వాడిన పదాల కొరకు శిక్షపడుటకు ప్రార్థించితిని. వాదన పూర్తయిన తరువాత నేనతనితో ఇట్లంటిని. ఒక వాదమంతమయ్యెను. కాని అల్లాహ్ వైపు నుండి గల పోటీ మిగిలి యున్నది. అదేమనగా మీరు మీ పుస్తకము "అంద్రూన బైబిల్" లో మా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను దజ్జాల్ పేర పిలిచిరి. నేను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను సత్యవంతునిగా నమ్మకస్తునిగా ఎరుగుదును. ఇస్లాం ధర్మము అల్లాహ్ వైపు నుండి యున్నదని నమ్ముదును. ఆ పోటి ఏమనగా దీని తీర్పు ఆకాశము చేయును. అదేమనగా మనిద్దరిలో ఎవరు అసత్యవాదో, అనవసరముగా ప్రవక్తను మోసగాడు, దజ్జాల్ అనునో, సత్యశత్రువో అతడు ఈ రోజు నుండి పదైదు మాసముల వరకు, సత్యమాడు వాని జీవితములోనే సత్యము వైపు మొగ్గనిచో నరకములో చేరును. అనగా న్యాయవంతుడు, సత్యవంతుడైన సందేశహరున్ని దజ్జాల్ అనుట మానక అశ్లీల పదజాలము సంధించుట, దౌర్జన్యము వీడనిచో నరకములో పడును. ఎందుకనగా ఒక ధర్మమును నిరాకరించుట ప్రపంచములో శిక్షార్హత పొందదు. కాని దౌర్జన్యము, అశ్లీల పదజాలము, దుర్మార్గము శిక్షకు కారణమగును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నేనిట్లనినపుడు అతని వర్ణము వివర్ణమై, ముఖము పాలిపోయి చేతులు

వణక సాగినవి. అప్పుడు అతడు వెంటనే తన నాలుక బయటకు తీసి, రెండు చేతులు చెవులపై పెట్టుకొని (రెండు చేతులతో తలను పట్టుకొని) తలను ఊపుట ప్రారంభించెను. ఒక నేరస్థుడు ఒక నేరమును కఠినముగా నిరాకరించి పశ్చత్తాపపడుచు వినయమును ప్రదర్శించునట్లు మరి మరి ఇట్లనుచుండెను. తౌబ తౌబ నేను అవిధేయతగాని అధిక ప్రసంగముగాని చేయలేదు. తరువాత ఎప్పుడు ఇస్లాంనకు వ్యతిరేకముగా ఏమియుననలేదు.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానియైన అల్లాహ్ సింహపు ప్రతిస్పందన ఇది. ఇట్టి దుర్వర్తనులను వీరు ఎదురించువారు.

మరొకతను లేఖ్రామ్, ఇతడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను తిట్టువాడు. అతని వదరబోతు తనము నుండి అతనిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆపడానికి ప్రయత్నించిరి. అతడు మానలేదు. తుదకు వీరి ప్రార్థనా ఫలితముగా అల్లాహ్ అతని బాధాకరమైన మరణవార్త అందించెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయము నందు ఇట్లనిరి. అల్లాహ్, అతని ప్రవక్త ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించుచు అశ్లీల పదజాలమును వాడు ఒక శత్రువు పేరు లేఖ్రామ్. నేను అల్లాహ్‌తో అతని శాపము కొరకు ప్రార్థించినపుడు అతడు నా ప్రార్థన విని 6 సంవత్సరముల వరకతడు సంహరించబడునని నాతో వాగ్దానము చేయుచు శుభవార్త నందించెను. సత్య ధర్మ అన్వేషకులకిది ఒక సంకేతము. కనుక ఇటులనే జరిగెను. అతడు చాలా బాధాకరమైన మరణము పొందెను.

## ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తమ ఉదాహరణను ప్రపంచము ముందుంచుము

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు నేర్పిన పద్ధతులేమనగా ఇట్టి చర్యలకు పాల్పడు వారికి నచ్చ చెప్పుము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్కార్యములను వివరించుము. ప్రపంచ దృష్టిలో కనుమరుగైన ప్రకాశవంతమైన, అందమైన అంశములను తెలుపుము. అల్లాహ్‌తో వీరి కార్యముల నుండి ఆపుటకు అతడే వీరిని శిక్షించవలెనని ప్రార్థించుము. అల్లాహ్ శిక్షా పద్ధతులు అతడే ఎరుగును. ఏ పద్ధతిలో వీరిని శిక్షించవలెనో అతడే బాగుగా ఎరుగును.

రెండవ ఖలీఫా కాలమందు అశ్లీల పదాలతో కూడిన పనికిరాని ఒక రచన "రంగీలా రసూల్" నామముతో రచించబడెను. మరో అవివేకమైన పత్రిక "వర్తమాన్" ప్రచురించబడెను. దీని వలన భారత దేశ ముస్లింలలో ఆవేశము ప్రజ్వరిల్లెను. నలువైపుల కఠినమైన ప్రతిస్పందన వ్యక్తమయ్యెను.

అప్పుడు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ముస్లింలను సంబోధించి ఇట్లనిరి. "ఓ సోదరులారా! జగడమాడు వాడు శూరుడు కాడు. అతడు పిరికివాడు. ఎందుకనగా అతడు ఇంద్రియలోలుడు. (హదీస్ ప్రకారము కోపమును ఆపుకొనువాడు నిజమైన శూరుడు) శూరుడనగా ఒక స్థిరమైన సంకల్పమును పూర్తి చేయు వరకు వెనుకాడడు. వారిదియుననిరి. ఇస్లాం పురోగతి కొరకు మూడు అంశములు శపథము చేయుము. **మొదటిది** అల్లాహ్‌తో భయపడు కార్యమొనరింతుము. ధర్మమును అశ్రద్ధ దృష్టితో చూడము. ముందు మన కర్మలను

దిద్దుకొందుము. **రెండవది** ఇస్లాం ప్రచారములో పూర్తిగా శ్రద్ధ వహించి ప్రపంచ ప్రతి వ్యక్తికి ఇస్లాం శిక్షణ అందునట్లు చేయుదుము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణములు, సత్కార్యములు, అందమైన జీవిత పద్ధతులు తెలియ జేయుదుము. **మూడవది**. మీరు ముస్లింలను ఆర్థిక, నాగరికత బానిసత్వ విమోచన కొరకు పూర్తిగా ప్రయత్నింతురు.

*(అన్వారుల్ ఉలూమ్ సంపుటి 9, పేజీలు 555, 556)*

ఇపుడు ప్రతి ముస్లిం, సామాన్య మానవునిది, లీడర్లది కూడ ఇది కర్తవ్యము. స్వతంత్ర ముస్లిం దేశాలను చూడుము. స్వతంత్రులనబడుచు స్వతంత్రులైనప్పటికి ఇంత వరకు నాగరికత, ఆర్థిక దాసత్వమునకు గురైయున్నారు. పశ్చిమ దేశాల, జాతులపై ఆధారపడి వారిని అనుసరించుచున్నారు. స్వయముగా కార్యములొనరించక ఎక్కువ వరకు వారిపై మనము ఆధారపడియున్నాము. కనుకనే అప్పుడప్పుడు ముస్లిముల ఆవేశములతో వారు ఆడుకొనుచు కూడ యుందురు. మరి వీరు (ర.అ) సీరతున్నబీ సల్లల్లాహు అలైహి వసల్లం సభలను మొదలు పెట్టిరి. నిరసన తెలుపు పద్ధతులివి. కాని ఉపద్రవమును పుట్టించి, విధ్వంసానికి దిగుట కాదు. ముస్లింలను సంబోధించి ఉపదేశించిన ఈ విషయాలు ఎక్కువ వరకు అహ్మదీయులను సంబోధించినవి.

ఈ దేశముల కొన్ని తప్పుడు ఆచారాలు అనుకోకుండ మన కొన్ని కుటుంబాలలో ప్రవేశించుచున్నవి. అహ్మదీయులైన మీరు కూడ సంబోధితులైయుండిరి. వారి నాగరికతలోని మంచివాటిని అనుసరించుము కాని తప్పుడు విషయాల నుండి మనము దూరముండవలెను. మన రియాక్షన్ (Reaction) ఎట్లుండవలెననగా కేవలము కొల్లగొట్టుటకు

బదులు తమను తాము పరిశీలంచుటకు శ్రద్ధ వహించవలెను. మన కార్యములేమని మనము చూడవలెను. మనలో అల్లాహ్ భయమెంత వరకున్నది. అతని ఆరాధన వైపు వున్న శ్రద్ధ ఎంత ? ధర్మ ఆదేశాలు ఎంత వరకు అమలగుచున్నవి ? అల్లాహ్ సందేశము వ్యాపింప జేయుటలోనున్న శ్రద్ధ ఎంత ? ఇవన్నియు గమనించవలెను.

నాల్గవ ఖలీఫా కాలములో **"రుష్దీ"** చాలా అవమానకరమైన పుస్తకము వ్రాసినప్పుడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబె రహిమహుల్లాహ్ కూడ శుక్రవారపు సందేశములలో దానిని రద్దు చేసి యుండిరి. నేననినట్లు ఇట్టి దుర్వర్తనములు జరుగుచునే యుండును. గత సంవత్సర ప్రారంభములో కూడ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గరించి ఇట్టి వ్యాసము వచ్చియుండెను. అప్పుడు కూడ జమాఅత్ అనుబంధ సంస్థలను కూడ వ్యాసాలు వ్రాయుటకు, ఉత్తర ప్రత్యుత్తరములు సాగించి సంబంధాలను వ్యాపింపజేయుచు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలను వివరించుమని చెప్పియుంటిని. ఇదైతే ప్రపంచమును ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందమైన జీవిత అంశములను చూయించుటయే గదా? ఉపద్రవము, అల్లకల్లోలము వలన ఇది సాధ్యమా ? కనుక ప్రతి వర్గములోని అహ్మదీ, ప్రతి దేశపు ఇతర అక్షరాస్యులు, వివేకవంతులైన ముస్లింలను, మీరు కూడ శాంతియుత ప్రతిస్పందన చేయుచు సంబంధాలు పెంచుకొని వ్యాసములు వ్రాసినచో ప్రతి దేశము ప్రతి వర్గమునకు సందేశమందించినట్లు అగునని వారిని కూడ తమతో కలుపుకొనినచో శాంతి భద్రతలకు ఆటంకము వాటిల్లదు. ఎవరేని దీనికి విరుద్ధముగా చేసినచో అతని సమస్య అల్లాహ్ బాధ్యత.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ ప్రపంచమునకు దయామయునిగా పంపెను. స్వయముగా అల్లాహ్ ఇట్లు ప్రకటించెను. ﴿وَمَآ اَرْسَلْنٰكَ اِلَّا رَحْمَةً لِّلْعٰلَمِيْنَ﴾ *(అధ్యాయము అన్బియా సూక్తి : 108)* అనగా నిన్ను మేము సర్వలోకాలకు దయామయునిగా పంపితిమి. వారి కంటె గొప్ప వ్యక్తి, దయను పంచు వ్యక్తి ముందెన్నడు పుట్టలేదు, తరువాత కూడ పుట్టడు. వారి కార్యములు శాశ్వతముగా యుండును. వీటిపై నడుచుటకు ప్రతి విశ్వాసి ప్రయత్నించవలెను. దీనిని అవలంభించు బాధ్యత కూడ అహ్మదీపైనున్నది. వారు సల్లల్లాహు అలైహి వసల్లం యావత్ ప్రపంచమునకు దయామయులుగా నుండిరి. మరి వీరు వారి చరిత్రను భయంకరముగా ప్రవేశపెట్టుదురు. కనుక మనము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమానురాగము, దయానుగ్రహ కర్మలను ప్రపంచానికి చూపవలెను. దీనిని చూపుటకు ముస్లింలు తమ పద్ధతులను, నడవడిని మార్చవలసియుండును. భయానక కార్యముల ప్రశ్నే ఉత్పన్న మగదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు వచ్చిన తరువాత బలవంతముగా వారిని యుద్ధమునకు పురిగొలుపు వరకు సదా యుద్ధమును తప్పించుకొను ప్రయత్నము చేసిరి. తరువాత అల్లాహ్ అనుమతితో తమ రక్షణ కొరకు యుద్ధము చేయవలసి వచ్చెను. కాని అప్పుడు కూడ ఈ ఆదేశముండెను.

وَقَاتِلُوْا فِىْ سَبِيْلِ اللّٰهِ الَّذِيْنَ يُقَاتِلُوْنَكُمْ وَلَا تَعْتَدُوْا ـ اِنَّ اللّٰهَ لَا يُحِبُّ الْمُعْتَدِيْنَ

*(అధ్యాయము అల్‌బఖరహ్ సూక్తి: 191)*

అనగా ఓ విశ్వాసులారా ! అల్లాహ్ మార్గములో మీతో యుద్ధము చేయువారితో యుద్ధము చేయుము. కాని దౌర్జన్యము చేయకుము.

నిశ్చయముగా అల్లాహ్ దౌర్జన్యము చేయువారిని ఇష్టపడడు. అందరి కంటే అధికముగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమపై అవతరించు శాసనమును పాటించువారు. వీరిని గూర్చి ఇట్టి అనుచిత అభిప్రాయాలను వ్యక్తపరచుట చాలా అన్యాయము, దౌర్జన్యము. ఏది ఏమైనా వారు క్షమాపణ కోరినారు. వారిలో ఒకరు క్షమాపణ కోరినాడని మా ముబల్లిఘ్ కూడ నివేదిక ఇచ్చినారు.

## కార్టూన్లకు వ్యతిరేకముగా
## అహ్మదియ్యా జమాఅత్
## తక్షణ చర్య

ఇతర ముస్లింలైతే ఆవేశముతో సమ్మెలు, అల్లర్లు సృష్టించుచున్నారు. ఎందుకనగా వారి ప్రతిస్పందన సమ్మెలు, అల్లర్లు చేయుటయే. ఈ సంఘటన వెంటనే అహ్మదియ్యా జమాఅత్ పత్రికలను సంప్రదించెను. ఈ సంఘటన ఈ రోజుది కాదు. క్రీ.శ. 2006 ఫిబ్రవరిలో ధర్నాలు జరిగినవి. ఇది గత సంవత్సరపు సంఘటన. సెప్టెంబర్ లేదా అక్టోబర్ ఆరంభములో జరిగినది. అప్పుడు మన ప్రచారకులు వెంటనే ఒక విపులమైన వ్యాసము వ్రాసి కార్టూన్లు ప్రచురింపబడిన పత్రికకు పంపిరి. చిత్రాల ప్రచురణపై నిరసన తెలిపిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధ ప్రకారము మేము సమ్మెలు చేసి ఊరేగింపులు తీసి నిరసన తెలుపక మేము కలముతో యుద్ధము చేయుదుము. ఎందుకనగా ఇది కలము యుద్ధము. రేఖాచిత్రమునకు చింతను ప్రకటింతుము. అభిప్రాయ స్వాతంత్ర్యమైతే గలదు. కాని ఇతరుల హృదయాలను గాయపరుచుటకైతే కాదు గదా ? మొత్తమ్మీద శాంతియుత ప్రతిస్పందన

జరిగెను. ఒక వ్యాసము కూడ పత్రికకు పంపబడెను. అది పత్రికలలో ప్రచురింపబడెను. డ్యానిష్ ప్రజల వైపు నుండి చాలా మంచి రీతిలో స్పందన తెలుపబడెను. అదెట్లనగా ఫోన్, ఉత్తరముల ద్వారా వారు మా వ్యాసమును చాలా ఇష్టపడిరని తెలిపిరి. ఒక సమావేశములో పాల్గొనుటకు జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుల ఆహ్వానము అందెను. ఆ మీటింగ్‌లో పాల్గొని వారికి ఇట్లు వివరింపబడెను. మీ చట్టము అభిప్రాయ స్వాతంత్ర్యమును అనుమతించును చాలా మంచిది. కాని ఇతర ధార్మిక మార్గదర్శకుల (నాయకుల) గౌరవనీయ వ్యక్తులను అవమానించడమైతే కాదు గదా! కనుక ఇచట సమాజములో కలిసి మెలసి యున్న ముస్లింలు, క్రైస్తవుల భావాలను దృష్టియందుంచుకొనుట చాలా అవసరము. ఎందుకనగా ఇది లేనిదే శాంతి భద్రతలు స్థాపించబడవు.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందమైన శిక్ష, నడవడి గొప్ప నైతిక గుణములు, అల్లాహ్ ప్రాణుల పట్ల, ఎట్లు, ఎంతవరకు కనికరించువారు, కనికరము, వాత్సల్యమునకు నిదర్శనమై యుండిన వివరములు వారికి తెలుపబడెను. ఇట్టి శిక్షణ గల వ్యక్తి, ఈ గుణగణములున్న వ్యక్తిని గూర్చి ఈ విధమైన రేఖాచిత్రములు గీయుట న్యాయమేనా తెలుపుమని అడగబడెను. మా మిష్నరీచే ఈ మాటలన్నియు విని వారు చాలా ఆనందించి ప్రశంసించిరి. ఒక కార్టూనిస్ట్ అయితె నిస్సంకోచముగా ఇట్లనెను. ఇటువంటి సమావేశము ముందే జరిగినచో ఎన్నటికి ఇట్టి కార్టూన్లు గీయబడేవి కావు. ఇస్లాం బోధ న ఎటువంటిదో మాకిప్పుడు తెలిసినదని వారందరూ తెలుపుచు (Dialogue) డైలాగ్ పరంపరను కొనసాగించవలెనని అందరు కోరిరి.

తరువాత యూనియన్ అధ్యక్షుల వైపు నుండి కూడ ప్రెస్ రిలీజ్ విడుదల అయ్యెను. దానిని అందరి ముందు వినిపించబడెను. T.V. పై ఇంటర్వ్యూ కూడ ప్రసారమయ్యెను. అందరిపై మంచి ప్రభావము పడెను. తరువాత మినిస్టర్‌తో కూడ మీటింగ్ జరిగెను. కనుక ఇట్టి ప్రయత్నము జమాఅత్ ఇతర దేశములలో కూడ చేయును, చేయుచున్నది. మూలమున్నచోట జమాఅత్ చాలా పని చేసినది. కార్టూన్లు వేయుటకు కారణమేమనగా డెన్మార్క్‌లో ఒక డ్యానిష్ రచయిత ఒక గ్రంధము వ్రాసెను. దాని శీర్షిక "ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితము– ఖుర్ఆన్" ఇది మార్కెట్‌లో వచ్చి యున్నది. ఈ గ్రంధ కర్త ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చిత్రాలు వేసి పంపమని కోరియుండెను. కొందరు వేసిన చిత్రాలవి. ముస్లింల ప్రతిస్పందన ఎదురవుతుందని తన పేరును తెలుపలేదు. మొత్తం మీద ఈ పుస్తకము కారణమగుచున్నది. ఈ పత్రికలో కూడ కార్టూన్ కారణమైనది. ఈ విషయములో కూడ శాశ్వతముగా వీరు ప్రయత్నించుచుండవలెను. ప్రపంచములో దీనిని చదివి అభ్యంతర మాటలున్న చోట వాటిని ప్రవేశపెట్టి సమాధానములివ్వవలెను. కాని కొందరు ముస్లింల ద్వారా మేము గీయని కార్టూన్లు ప్రచురించి, వాటిని చూపి ముస్లిం జగత్తును ఉత్తేజపరచుటకు ప్రయత్నము చేయబడుచున్నదను ఊహగానాలు డెన్మార్క్‌లో వినబడుచున్నవి. ఇది నిజమా ? అబద్ధమా ? తెలియదు. కాని మా తక్షణ చర్య వలన వారిలో విషయ జ్ఞానము జనించినది. ఇది ప్రారంభమైయుండెను. వారికి ఈ రోజు తెలియ వచ్చినది. ఇది మూడు మాసముల పూర్వపు విషయము.

నేననిన ప్రకారము ప్రతి దేశము నందు ఆంహజ్రత్ సల్లల్లాహు

అలైహి వసల్లం చరిత్ర అంశములను స్పష్టపరచు అవసరమున్నది. ప్రత్యేకముగా ఇస్లాంను గూర్చి ఇది యుద్ధ ఉన్మాదము గలదను ఊహను నిదర్శనముల ద్వారా రద్దు చేయుట మన కర్తవ్యము. పత్రికలలో కూడ తరచుగా వ్యాసములు వ్రాయవలెనని, పత్రికలకు, వ్రాయు వారికి చరిత్ర సంబంధమైన పుస్తకములు కూడ పంపవచ్చని నేను ముందే చెప్పియున్నాను.

## అహ్మదీ యువకులు పత్రికా రంగము (Journalism) ను అవలంభించవలెను

భవిష్యత్తులో యువకులు జర్నలిజం (Journalism) లో పోవుటకు జమాఅత్ ఒక (Plan) ప్రణాళిక ఏర్పాటు చేయు ప్రతిపాదన కూడ ఒకటి గలదు. (పత్రికలలో, ఆయా ప్రాంతాల వారిలో కూడ ప్రభావము పడుటకు) దీని వైపు అభిరుచి గల వారు అధిక సంఖ్యలో పోవుటకు ప్రయత్నించవలెను. ఎందుకనగా ఈ దుర్వర్తనములు అప్పుడప్పుడు బహిర్గతమగుచుండును. మీడియాతో విశాల సంబంధాలేర్పడినచో ఈ కార్యములను ఆపవచ్చును, ఈ అనాగరిక చర్యలను ఆపవచ్చును. దీని తరువాత కూడ ఎవడేని మొండితనము చూపినచో ఇట్టి వారు ఈ లోకములో, పరలోకములో కూడ అల్లాహ్ శాపగ్రస్తులై ప్రకోపమునకు గురైన వారితో చేరుదురు. అల్లాహ్ ఇట్లు నుడివెను.

اِنَّ الَّذِيْنَ يُؤْذُوْنَ اللّٰهَ وَرَسُوْلَهٗ لَعَنَهُمُ اللّٰهُ فِى الدُّنْيَا وَالْاٰخِرَةِ وَاَعَدَّلَهُمْ عَذَابًا مُّهِيْنًا

*(అహ్జాబ్ అధ్యాయము సూక్తి: 58)*

అనగా అల్లాహ్, అతని ప్రవక్తకు బాధకలిగించిన వారిని అల్లాహ్

ప్రపంచములో కూడ పరలోకములో కూడ శాపగ్రస్తులుగా చేసెను. అతడు వారి కొరకు అవమానకరమైన శిక్ష సిద్ధము చేసియున్నాడు. ఈ ఆదేశము అంతము కాలేదు. మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సజీవమైన ప్రవక్త. వారి బోధన సదా సజీవముగా యుండు బోధన. వారి ధర్మ శాస్త్రము ప్రతి కాలపు సమస్యలను పరిష్కరించు ధర్మ శాస్త్రము. వారిని అనుకరించినచో అల్లాహ్ సామీప్యము లభించును. కనుక వారిని విశ్వసించు వారికి ఏ కారణముతోనైనా కలిగించు బాధ ఈ రోజు కూడ యోగ్యమైనది. అల్లాహ్ వ్యక్తిత్వము సజీవమైనది. అది చేయబడు దుష్కార్యములను చూచుచున్నది.

కనుక ప్రపంచమునకు తెలియజేయుట మన కర్తవ్యము. మీరు కలిగించు బాధ, నష్టమునకు అల్లాహ్ ఈ రోజుకు శిక్షించు శక్తి గలవాడని ప్రపంచమునకు మనము తెలియజేయవలసి యున్నది. కనుక అల్లాహ్ అతని ప్రవక్తకు దుఃఖము కలిగించుటను మానుకొనుము. కాని ఇస్లాం బోధన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్కార్యముల గూర్చి ప్రపంచమునకు తెలియజేయడమే గాక తమ ప్రవర్తనను కూడ సరిదిద్దవలసి యుండును, ఎందుకనగా మన ప్రవర్తన వలననే ప్రపంచ నోరు మూయగలము. ప్రపంచ నోరు మూయడములో ప్రవర్తననే ముఖ్య కారణమగును. నేను రిపోర్ట్‌లో తెలిపినట్లు అచట ఒక ముస్లిం విద్వాంసునిపై కపటవర్తనుడని నిందారోపణ గలదు. ఎందుకనగా అతడు వారితో అనడమొకటి చేయునదొకటి. అంతేగాక పురి గొలుపు వాడు. కనుక మనకు బాహ్య అంతర్గతమును, చెప్పేదొకటి చేసేదొకటిగా లేక ఆదర్శముగా యుండవలెను.

## పతాకములను కాల్చుట, కూలగొట్టుట వలన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవము స్థాపించబడదు

ముస్లింలనబడు వారు అహ్మదీ, షీఅ, సున్నీలు లేదా ఇతర వర్గముల ముస్లిములందరితో నేననునదేమనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వ్యక్తిత్వముపై దాడి సలపబడినచో అల్పావేశమునకు బదులు, పతాకములు కాల్చి వేయుటకు బదులు, విధ్వంసం సృష్టించే బదులు, రాయబారులపై దాడి సలుపుటకు బదులు ఇతరులు ఆరోపించకుండ తమ కర్మలను సరిదిద్దుకొనవలెను. మంటలు రేపి, పతాకములు కాల్చి, ఒక రాయబార కార్యాలయ సామాగ్రిని కాల్చి వేసినచో ప్రతీకారము తీసుకొనబడినదని వీరు భావింతురా ? ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవ స్థానము వారి స్థాయి నవూజుబిల్లాహ్ విలువ ఇంతేనా? కాదు కాదు. మంటలార్పుటకు, ప్రేమదూతగా, శాంతి రాకుమారుడై వచ్చిన సందేశహరుని అనుయాయులము మనము, కనుక కఠినత్వమును అవలంభించుటకు బదులు ప్రపంచమునకు సుందర బోధనలు, వ్యక్తిత్వాన్ని తెలియజేయుము, నచ్చజెప్పుము. వారి (స.అ) అందమైన బోధనను గూర్చి తెలుపుము.

అల్లాహ్ ముస్లింలకు గ్రహణశక్తి, తెలివి నొసంగుగాక! కాని అహ్మదీయులకు నేను తెలుపునదేమనగా వారికి తెలివి, గ్రహణశక్తి వచ్చునో రాదో తెలియదు కాని మీలో ప్రతి బాలుడు, ప్రతి వృద్ధుడు, ప్రతి నవయువకుడు, ప్రతి స్త్రీ పురుషుడు అనాగరిక కార్టూన్ ప్రచురితమైనప్పుడు ప్రతిస్పందనగా ఎప్పుడు ఆరని మంటలు రేపు వారిలో తమను చేర్చుము. కాని ఒక దేశము ఆస్తులను లేదా పతాకములను కాల్చినచో అది కొన్ని

క్షణాలలోగాని కొన్ని గంటలలో గాని ఆరిపోవును. పెద్ద ఉద్రేకముతో మంది నిలబడియున్నారు. (పాకిస్తాన్ ఒక చిత్ర పటములో) గొప్ప కార్యమొనరించు నట్లు మంటలు పెట్టుచున్నారు. ఈ మంట ఐదు నిమిషాలలో ఆరిపోవును. మనము రాజేసిన మంట సదా మండుచున్న మంటగా నుండవలెను. ఆ మంట ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమానురాగాల మంట. వారి (స.అ) ప్రతి సత్కార్యమును అనుసరించి ప్రపంచమునకు చూపు మంట అది. అది మీ హృదయాలలో ప్రజ్వలించినచో వెలుగుచునే యుండవలెను. ఆ మంట ప్రార్థనలుగా మారి దాని జ్వాలలు ప్రతి క్షణము ఆకాశమునకు చేరునట్టిదై యుండవలెను.

## తమ బాధను ప్రార్థనలో వెలబుచ్చి, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై తరచుగా దురూద్ పంపుము

కనుక ప్రతి అహ్మదీ తమ హృదయములో ఈ మంటను ప్రజ్వలించవలెను. తమ బాధను ప్రార్థనలుగా మార్చవలెను. కాని దీని కొరకు కూడ కారణము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధారమే అవసరము. తన ప్రార్థనల అంగీకారమునకు, అల్లాహ్ ప్రేమానురాగాలు ఆకర్షించుటకు, ప్రపంచ పనికిరాని మాటలతో తప్పియుండుటకు, ఈ విధమైన పొంగు ఉపద్రవముల నుండి తమను సురక్షితముగా పెట్టుటకు, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమను హృదయాలలో మండించుటకు, తన లోక పరలోకమును సవరించుటకు, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పై అసంఖ్యాక దురూద్ పంపవలెను. అధికముగా దురూద్ పంపవలెను. ఈ ద్రోహముతో నిండిన ప్రపంచముతో తమను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమలో ముంచి వేయుటకు,

తమ తరములను అహ్మదియ్యత్, ఇస్లాంలో యుండునట్లు చేయుటకు ప్రతి అహ్మదీ అల్లాహ్ ఈ ఆదేశమునకు పూర్తిగా కట్టుబడి యుండవలెను.

اِنَّ اللّٰهَ وَمَلٰٓئِكَتَهٗ يُصَلُّوْنَ عَلَى النَّبِيِّ۔ يٰٓاَيُّهَاالَّذِيْنَ اٰمَنُوْا صَلُّوْا عَلَيْهِ وَسَلِّمُوْا تَسْلِيْمًا

*(అల్ అహ్‌జాబ్ సూక్తి 57)* అనగా విశ్వసించిన ఓ ప్రజలారా ! మీరు కూడ ఇతనిపై దురూద్, సలాం పంపుచుండుము. ఎందుకనగా అల్లాహ్ అతని దూతలు సందేశహరునిపై అనుగ్రహమును పంపు చుందురు.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక సారి ఇట్లనిరి. నాపై అల్లాహ్, అతని దేవదూతలు దురూద్ పంపుటయే చాలు. మిమ్ములను రక్షించు కొరకే మిమ్ములను ఆజ్ఞాపించబడినది.

*(తఫ్సీర్ దుర్రె మన్సూర్ 'సూచన' తర్ఘీబ్ ఇస్ఫహాని, ముస్నద్ దేలి, 'సూచన' దురూద్ షరీఫ్ పుట 158. రచన మౌలానా ముహమ్మద్ ఇస్మాయీల్ గారు హలాల్పూరి, క్రొత్త ఎడీషన్)*

మన ప్రార్థనలు స్వీకరించబడుటకు ఈ దురూద్ అవసరము కలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయిని దిగజార్చుటకు, అవమాన పరచుటకు వీరు ఎంత ప్రయత్నించినా అల్లాహ్, అతని దేవదూతలు వారిని దీవించుచున్నందున, వారి దీవెనల ప్రార్థనలకు విరుద్ధముగా వీరెన్నడు సఫలము కాలేరని హదీసు మొదటి బాగము నమ్మకము కలిగించుచున్నది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర వ్యక్తిత్వంపై దాడులు చేయుటలో వీరికేమియును లభించదు. ఇస్లాం తప్పక ప్రగతి సాధించును. ప్రపంచమును జయించును. ప్రపంచమంతటా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకము రెపరెపలాడును. ఇన్షాఅల్లాహ్.

నేను చెప్పినట్లు వారి సత్య ప్రేమి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారా ఈ కాములో అల్లాహ్ దీనిని

నిర్ణయించినాడు.

హజ్రత్ మౌల్వీ అబ్దుల్ కరీమ్ సియాల్కోటి రజియల్లాహు అన్‌హు గారి ఒక పంక్తి ఇట్లు గలదు. వారిట్లనిరి. "హజ్రత్ ఇమామ్ అలైహిస్సలాతు వస్సలాం ఒక సారి ఇట్లు ప్రవచించినట్లు నేను వినియుంటిని. దురూద్ షరీఫ్ వలన నేనిట్లు చూచెదను. అల్లాహ్ శుభములు విచిత్ర జ్యోతి రూపములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు పోవును. అక్కడికి వెళ్ళి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనసులో కలిసి పోవును. అనంతరం అక్కడి నుండి అనంత పాయలుగా బయలు దేరి తమ తమ స్థోమత ప్రకారము ప్రతి భాగ్యునికి చేరును. నిశ్చయముగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధారముగా లేనిదే ఎటువంటి శుభము ఎవరికి లభించదు. దురూద్ షరీఫ్ ఏమిటి ? ఈ కాలువలు వెలువడే రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ఆస్థానమును కదిలించుటయే. అల్లాహ్ అనుగ్రహము, శుభమును పొందగోరువాడు అధికంగా దురూద్ షరీఫ్ చదవవలెను. తద్వారా ఆ అనుగ్రహములో కదలిక ఏర్పడును."

*(అఖ్‌బార్ అల్‌హకమ్ సంపుటి 7 నంబర్ 8 పుట 7, దివి: 28 ఫిబ్రవరి 1903)*

ఈ కాలపు పీడనముల నుండి రక్షించబడుటకు, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమను హృదయములలో స్థిరపరచుటకు. వారు అందించిన బోధనను ప్రపంచములో వ్యాపింపజేయుటకు వారిపై దురూద్ పంపుచు, అల్లాహ్ వైపు మొకరిల్లుచు, అతనితో సహాయము యాచించు అతని అనుగ్రహము, ప్రయోజనమునకు వారసులగుచూ పోవుదుము గాక! అల్లాహ్ మనకు సహాయమందించుగాక! *(ఆమీన్)*

☼ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అవమానించు కార్యములపై మొండి వైఖరిని అనుసరించుచు వాటిని వరుసగా నిస్సంకోచముగా చేయుట దైవాగ్రహాన్ని రెచ్చగొట్టుటకు కారణమగును.

☼ ప్రపంచములో సంభవించు ఈ భూకంపములు, తుఫానులు, విపత్తులు ఆసియాకే పరిమితం కాదు. అల్లాహ్ మసీహ్ యూరప్‌ను హెచ్చరించినాడు. అమెరికాను కూడ హెచ్చరించి యున్నాడు. కనుక అతని ప్రకోపాన్ని రెచ్చగొట్టకుము.

☼ తన, తన ప్రియుల పట్ల ప్రకోపము కలిగిన అల్లాహ్ తన ఆగ్రహ శక్తులతో ప్రత్యక్ష్యమగు శక్తి కూడ గల వాడు.

☼ ముస్లిం దేశములు, ముస్లిం అనబడు వారు కూడ తమ ప్రవర్తనలను చక్క దిద్దుకొనుము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థానమును, వారి (స.అ.స) సౌందర్యమును ప్రపంచమునకు తెలియపర్చుము.

☼ నేడు ముస్లిములకే కాదు సర్వ ప్రపంచపు సరియైన దిశను నిర్ణయించుటకు అల్లాహ్ తన ప్రియమైన సందేశహరుని నిజమైన ప్రేమికున్ని పంపెను. అతన్ని గుర్తించి, అతన్ని అనుసరింపుము.

☼ ఇస్లాం గొప్పతనము, వైభవమును, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్రతను మసీహ్, మహ్దీ సంస్థయే స్థాపించి, స్థాపింపజేయవలయును. ఇన్షాఅల్లాహ్.

☼ ప్రతి ధర్మ బోధన ప్రకారము రావలసియున్న వాడు వచ్చెనని తమ తమ సమాజములో ప్రతి ధర్మము వారికి ప్రతి అహ్మది స్పష్టముగా తెలియపర్చవలెను.

**జుమా ప్రసంగము దివి: 17 ఫిబ్రవరి 2006**

**మస్జిద్ బైతుల్ ఫుతూహ్-లండన్-ఇంగ్లాండ్**

أَشْهَدُ أَنْ لَّآ إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

గత జుమా ప్రసంగములో, అంతకు ముందు ప్రసంగించిన రెండు జుమా ప్రసంగాల అంశమునే నేనింకా చెప్పదలచి యుంటిని. కాని పాశ్చాత్య దేశాల పత్రికలు పాల్పడిన అనుచిత, దుశ్చర్యల వలన ముస్లిం ప్రపంచములో ఏర్పడిన దుఃఖము, కోపముతో కూడిన అలలు, బహిర్గతమైన ప్రతిస్పందన గురించి ఏదైనా చెప్పుట అనివార్యమని నేను భావించితిని. తద్వారా అహ్మదీయులు కూడ ఇలాంటి సమయంలో తమ వైఖరి ఏ విధంగా వుండాలో తెలుసుకోగలరు. అల్లాహ్ దయానుసారము వారికి ఇంతకు ముందే తెలుసు. కాని గుర్తు చేయవలసిన అవసరము గలదు. ఇలాంటి పరిస్థితులలో ఒక స్వచ్ఛమైన ముస్లిం ప్రతిస్పందన ఏ విధంగా వుండాలో ప్రపంచానికి కూడ తెలియును.

## ఇతరుల భావాలతో ఆడుకొనుట ప్రజాస్వామ్యము కాదు, అభిప్రాయ స్వాతంత్ర్యము అంతకంటే కాదు

ఒక ధర్మ గౌరవనీయ పెద్దలను గూర్చి తప్పుడు అభిప్రాయము వెలుబుచ్చుట ఏ విధమైన స్వాతంత్ర్యమునకు కూడ సంబంధించినది కాదని వేము ప్రపంచానికి బోధించగా, స్వాతంత్ర్యము, అభిప్రాయ స్వాతంత్ర్యమునకు వీర ధీరులైన మీరు ఇతరుల భావాలతో ఆడుకొనుట స్వాతంత్ర్యము కాదు గదా అభిప్రాయ స్వాతంత్ర్యము కూడ కాదు. ప్రతి దానికి ఒక హద్దుండును. కొన్ని నియమ నిబంధనలుండును. ప్రతి వృత్తిలో నీతి నియమములుండునట్లు జర్నలిజంలో కూడ నీతి నియమములుండును. అదే విధముగా ఏ విధమైన ప్రభుత్వమున్నను దానికి కూడ నియమ నిబంధనలుండును.

అభిప్రాయ స్వతంత్రత అనగా ఇతరుల భావాలతో ఆడుట, వారిని కష్టమునకు గురి చేయుట ఎన్నటికి కాదు. పశ్చిమ దేశాలు గర్వపడు స్వతంత్రత ఇదే అయినచో ఇట్టి స్వతంత్రత పురోగతి వైపు గాక క్షీణత వైపు గైకొనిపోవు స్వతంత్రతయగును.

## ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అగౌరవపరచు చర్యలపై పట్టుబట్టుట అల్లాహ్ శాపమునకు కారణమగును

పశ్చిమ దేశాలు శీఘ్రగతిలో ధర్మమును విడిచి స్వతంత్రత పేర ప్రతి రంగములో నైతిక విలువలను నాశనము చేయుచున్నవి. ఏ విధముగా తమ మరణమును ఆహ్వానించుచున్నారో వారికి తెలియదు. ఇప్పుడిప్పుడే ఇటలీలో ఒక మంత్రి గారు పనికిరాని అశ్లీల కార్టూన్‌లను తన టి.షర్ట్‌పై ముద్రించి తాను ధరించడమే గాక ఇతరులను నా నుండి తీసుకొని

ధరించుమని పురిగొల్పుచున్నారు. పిల్లలు ముందుకు వచ్చుచున్నారని వినికిడి. ముస్లింల చికిత్స ఇదేనని అనుచున్నారు. ముస్లింల చికిత్స ఇదేనని మాకు తెలియదు కాని ఇట్టి చర్యల వలన వారు అల్లాహ్ కోపమునకు తప్పక గురి అగుచున్నారు. తెలివిలేక అయినదేదో అయినది కాని దానిని క్రమము తప్పక మొండితనముతో చేయుచు మనము చేయునదేదో అది సరియైనదని భావించుట అల్లాహ్ ప్రకోపమును తప్పక ఉత్తేజపరచును.?

## ఈ పరిస్థితులలో అహ్మదీ ప్రతిస్పందన ఎట్లుండవలెను?

నేను తెలిపినట్లు మిగిలిన ముస్లింల ప్రతిస్పందనను గూర్చి వారెరుగుదురు. కాని ఒక అహ్మదీ ముస్లిం ప్రతిస్పందన వారికి తెలియజేయడము, అల్లాహ్ ప్రకోపము నుండి భయపెట్టడముండవలెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందమైన జీవితమును ప్రపంచము ముందుంచవలెను. శక్తిమంతుడు, సర్వాధికారైన అల్లాహ్ ముందు మోకరిల్లి సహాయ్యమునాచించుము. వారు శిక్ష వైపే పరుగెత్తినచో తమ ప్రియుల పట్ల అభిమానము గల అల్లాహ్ తన క్రోధకాంతులను ప్రదర్శించును. సర్వశక్తులకు యజమాని అయిన అతడు మానవ చట్టాలకు కట్టుబడి లేక ప్రతి దానికి సర్వాధికారి. అతని శిక్ష పడినపుడు మానవుడు ఊహించని విధముగా ప్రతిది నాశమగును.

కనుక పశ్చిమ దేశాల, ఇతర దేశాల వ్యవహారమును చూచి అల్లాహ్ సన్నిధిలో అధికముగా మోకరిల్లవలెను. అల్లాహ్ మసీహ్ యూరప్‌నకు కూడ వార్నింగ్ (హెచ్చరిక) ఇచ్చియున్నాడు. అమెరికాకు కూడ వార్నింగ్ ఇచ్చియున్నాడు. ప్రపంచములో వచ్చు ఈ భూకంపాలు, ఈ ఉపద్రవములు, ఆపదలు ఇవి కేవలము ఆసియా వరకే పరిమితమైనవి కావు. అమెరికా దీని ఒక తళక్కు చూచెను. ఓ యూరప్! నీవు కూడ సురక్షితముగా లేవు.

అందు వలన అల్లాహ్‌కు భయపడుము, అల్లాహ్ అభిమానమును పిలువకుము. కాని ముస్లిం దేశాలు గాని, ముస్లిం అనబడు వారు కూడ తమ వ్యవహారమును చక్కదిద్దుకొనవలెను. ఆం:హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి, వారి ఆం:హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందమైన గుణగణాలు తెలుపు వ్యవహారము, ప్రతిస్పందన ప్రపంచమునకు చూపినచో ఇదే ఒక విశ్వాసుని నిజమైన ప్రతిస్పందన.

## ఇస్లాం గొప్పతనము, వైభవము, ఆం:హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్రతను మసీహ్, మహ్దీ సంఘమే ఏర్పరచవలసియున్నది

నేడు జరుగుచున్న కార్యములు అనగా స్వదేశీ ప్రజలనే హతమార్చుట, తమ దేశ ఆస్తులను తగులబెట్టుట మొదలగు చర్యలు ఇస్లాంకు ప్రతిస్పందన ఎట్లనబడును. ఇతర జాతుల శత్రుత్వములో కూడ నీతి, నిజాయితిని వదులుటకు ఇస్లాం అనుమతించక, వివేకముతో వ్యవహరించుటకు ఆజ్ఞాపించును. ఇందుకు పూర్తి విరుద్ధముగా పాకిస్తాన్, ఇతర ముస్లిం దేశాలలో జరుగుచున్నది. అక్కడి విదేశి వ్యాపారలకు లేదా రాయబార కార్యాలయాలకు నష్టం కలిగించుట లేదా స్వదేశీ ప్రజలనే ఇబ్బందులకు గురిచేయు రీతిలో ప్రవర్తించుట మొదలగు విషయాల వలన ఇస్లాం అపనిందకు గురవుచున్నది తప్ప మరే ప్రయోజనం కలుగదు. కావున ముస్లిములు దుష్ట ఉలమాలు, నాయకులను అనుసరించి తమ ఇహ, పరలోకాలను నాశనం చేసుకొనుటకు బదులు వివేకముతో వ్యవహరించవలెను. అల్లాహ్ తఆలా తన ప్రియ సందేశహరుడు సల్లల్లాహు అలైహి వసల్లం సత్య ప్రేమిని ప్రపంచములో గల ముస్లిములందరికి

దిశానిర్దేశ చేయుటకు పంపియున్నాడు. కావున వారిని గుర్తించి, వారిని అనుసరించుము. ప్రపంచ సంస్కరణ, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకమును ప్రపంచములో ఎగురవేయుటకు మసీహ్, మహ్ది సంస్థలో చేరుము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పద్ధతిపై నడుచువాడు, నడిపించు మరో మార్గము, మరో మార్గదర్శకుడు లేడు. ఇస్లాం గొప్పతనము, వైభవమును, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్రతను మసీహ్, మహ్ది సంస్థయే స్థాపించి, స్థాపింపజేయవలయును. ఇన్షాఅల్లాహ్.

## మసీహ్ అవతరణ వాస్తవ అర్థము, మసీహ్ – మహ్ది పలు కార్యములు, వారి కొన్ని సత్య నిదర్శనములు

ప్రతి ఒక్కరు, ముస్లిం అనబడు వారు కూడ దీనిని గమనించవలెను. మనము కూడ వీరికి నచ్చచెప్పవలెను. రాబోయే మసీహ్ ఇంకా అవతరించలేదు, లేదా వారు అనగా మహ్ది ఫలానా ప్రాంతములో అవతరించవలసి యుండెను అను ఈ నామ మాత్రపు ఉలమాల చర్చలలో మనము చిక్కి పోకూడదు. ఒక హదీసును అర్థము చేసుకోనందున ఈ అభిప్రాయమును ప్రవేశపెట్టడం జరుగుచున్నది. ఈ కథనమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లు తెలిపిరి. వారిట్లందురు.

“మరియమ్మ కుమారుడు మసీహ్ ఇద్దరు దైవదూతల భుజాలపై చేతులు వాల్చి ఆకాశము నుండి దమిష్క్‌లో తూర్పు భాగమున గోపురం వద్ద అవతరించునను హదీసు గట్టి, స్పష్టమైన విషయమును ఎట్లు నిరాకరించవచ్చును.?” (అనగా స్పష్టముగా విషదీకరించిన విషయమును ఎలా తోసిపుచ్చివేయగలమని వారంటున్నారు.

దీనికి సమాధానముగా వారిట్లనిరి.)

"దీనికి సమాధానమేమనగా! ఆకాశము నుండి దిగుట అనగా భౌతికంగా ఆకాశము నుండి దిగుట కాదు. సరియైన హదీసులలో ఆకాశము అను పదము కూడ లేదు. దిగుట (నుజూల్) అను పదము సాధారణమైనది. ఒక వ్యక్తి ఒక ప్రాంతము నుండి బయలు దేరి మరో ప్రాంతములో ఆగినచో అతన్ని కూడ దిగినాడని అందురు. ఉదాహరణకు ఫలానా సైన్యము లేదా గుడారము దిగినది అని అందురు. దీని అర్థము ఆ సైన్యము, గుడారము ఆకాశము నుండి దిగినదని భావింతురా. ఇదియేగాక ఇనుమును మేము ఆకాశము నుండి దింపినామని స్వయముగా అల్లాహ్ కూడ పవిత్ర ఖుర్ఆన్‌లో అనెను. ఈ విధముగా చూచినచో ఆకాశము నుండి దిగుట అని వీరు భావించునట్లు భౌతికంగా దిగుట ఎంత మాత్రము కాదని విషదమగుచున్నది."

*(ఇజాల ఔహామ్ - రూహాని ఖజాయిన్ సంపుటి 3 పుట 132, 133)*

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి. దీని వివరణలో పుష్కలమైన హదీసులు గలవు. ప్రజలకు సరియైన పరిజ్ఞానం లేనందున ఉలమాలు తప్పుదారి పట్టించుచున్నారు. అనంతరం ఇట్లు తెలిపిరి. "ఇందు వల్లనే యూదులు మోసపోయినారు. హజ్రత్ ఈసాను స్వీకరించలేదు." ఇవి చాలా వివరణలతో కూడుకున్న విషయాలు. కనుక ఖుత్బాలో వివరించుట సాధ్యము కాదు. పరిస్థితులకనుగుణంగా అహ్మదీయులు ఈ విషయాలను తమ పరిధిలో స్పష్టముగా వివరించవలెను. తద్వారా సాధ్యమైనంత ప్రజలు పవిత్ర స్వభావికులు, సద్గుణవంతులు విముక్తి పొందగలిగే వారు పొందగలరు. ప్రతి ధర్మ బోధన ప్రకారము రావలసియున్న వాడు వచ్చెనని తమ తమ సమాజములో ప్రతి ధర్మము

వారికి ప్రతి అహ్మది స్పష్టముగా తెలియపర్చవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి.

"అబూ దావూద్ తన సరియైన (పుస్తకము)లో వ్రాసిన హదీసును ఇప్పుడు నేను పాఠకుల ముందుంచి దానిని అనుకూలమైన దాని గురించి తెలిపెదను. అబూ దావూద్‌లో ప్రస్తావించబడిన ఈ భవిష్యవాణి హారిస్ నామము గల ఒక వ్యక్తి అనగా حرّاث ماوراء النّهر ద్వారా సమర్ ఖంద్ నుండి ప్రభవించి, ప్రవక్త వంశమునకు బలము చేకూర్చును. వారికి సహాయ, సహాకారము లందించుట ప్రతి విశ్వాసిపై విధిగా విధించబడినది. ఈ భవిష్యవాణి, ముస్లిముల ఇమాం ముస్లిముల నుండే వచ్చునని మసీహ్ భవిష్యవాణి ఈ రెండు భవిష్యవాణులు కూడ ఒకే అంశానికి సంబంధించినవి. ఈ రెండు నాకు సంబంధించినవేనని దైవవాణి ద్వారా నాకు తెలుపబడినది. మసీహ్ భవిష్యవాణి ప్రత్యేక గుణాలు రెండు గలవు. ఒకటి ఆ మసీహ్ ప్రభవించినప్పుడు ముస్లిముల అంతర్గత పరిస్థితి క్షీణించిపోయి యుండును. వారు దానిని తన సరియైన బోధనల ద్వారా సంస్కరించును."

ఈ అంశాన్ని ఇంతకు పూర్వపు ఖుత్బాలలోను ప్రస్తావించినాను. ముస్లిముల పరిస్థితి క్షీణించిపోయినదని అది ఒక సంస్కర్తను కోరుకుంటుందని వీరే స్వయముగా అంగీకరించుచున్నారు.

**మసీహ్ మౌవూద్ నిధులను పంచునను భావము**

ఇట్లు తెలిపిరి. "వారి సరియైన బోధనల ద్వారా సంస్కరించును. వారి ఆధ్యాత్మిక బీదత్వమును, అంత దారిద్ర్యమును పూర్తిగా దూరం చేసి విజ్ఞానపు ఆభరణములను మరియు సత్యపు వివేకమును వారి ముందు

వుంచును.” అనగా ఈ నిధులనే వారి ముందుంచి ఆధ్యాత్మిక విజ్ఞానము వారికి విషదీకరించును.

ఇంకను ఇట్లు తెలిపిరి. “ప్రజలు ఈ నిధులను స్వీకరించు, స్వీకరించుచు అలసిపోవుదురు. కావున ఒక్క సత్యాన్వేషకుడు కూడ ఆధ్యాత్మికంగా దరిద్రునిగా, బీదవానిగా వుండడు. సరికదా సత్యపు ఆకలి దప్పికలు ఎంతగా నుంటే వారికి అంత అధికంగా సత్యపు పవిత్ర పదార్థములు, వివేకపు తీయని పానీయమును త్రాగించెదరు. అనగా సత్యపు పవిత్ర పదార్థము వారికి లభించును. మసీహ్ మౌవూద్ ద్వారానే వారికి సరియైన ఇస్లాం బోధనలు, వివేకపు తీయని పానీయము లభించును. ఒక వేళ వీరు వివేకపు పానీయమును త్రాగు వారైనచో విధ్వంసం సృష్టించు అనిర్మిత ప్రతస్పందనలు తెలిపియుండేవారు. అల్లాహ్ ఆస్థానమున మోకరిల్లుచు ఒక నిర్మాణాత్మకమైన నిరసనలు తెలిపియుండేవారు.

ఇట్లనిరి. “స్వచ్ఛమైన విద్యల వజ్రములతో వారి ఒడిలలో నింపబడును.” ఇస్లాం విద్య ఒక గొప్ప నిజమైన నిధి. వజ్రముల వలె గలదు. దీనితో వారి జోలీలు నింపబడును. “పవిత్ర ఖుర్ఆన్ సారము, ఉద్దేశమతో నిండిన అత్తరు సీసాలు వారికి అందించబడును” (అనగా ఖుర్ఆన్ సుగంధము వారికి లభించును).

## శిలువ ఖండన, పందిని హతమార్చుట వివరణ

మరల ఇట్లనిరి. “మరొక ముఖ్య చిహ్నమేమనగా ! మసీహ్ మౌవూద్ అవతరించి శిలువను ఖండించి, పందిని హతమార్చును. మెల్లె కన్ను గల దజ్జాల్‌ను సంహరించును. వారి శ్వాస గాలి ఏ అవిశ్వాసికి చేరునో అతడు వెనువెంటనే మరణించును. ఈ చిహ్నముల వాస్తవికత

కూడ ఆధ్యాత్మికంగానే ఆధారపడి యున్నది. అదేమనగా! మసీహ్ మౌవూద్ ప్రపంచములో ప్రభవించి శిలువ మత గౌరవ, ప్రతిష్టలను తన పాదాల క్రింద నలుగగొట్టును. పందుల నిస్సిగ్గు, (పందుల నిర్లజ్జత అది కూడ జంతువే) ''అసభ్యత గల వారిని ప్రాపంచిక నయనములు ప్రకాశవంతముగా కలిగి వుండి ఎవరైతే ధార్మికముగా అంధులో ఒక వికారపు గడ్డ కలిగి వుందురో వారిని నేరారోపిగా నిలిపి వారి తిరస్కృత అస్థిత్వాన్ని నాశనం చేయును." వీరి అసత్యపు ప్రమాణాలను, అస్థిత్వాన్ని ఈ నిదర్శనముల ద్వారానే ఖండించవలెను." అనగా నేత్రముపై పుండు లాగా తేలెను. "వారిని నిదర్శనముల స్పష్టమైన ఖడ్గముతో" (కాటేసే ఖడ్గముతో కూడిన నిదర్శములతో) నిందకు గురి చేసి అంతమొందించును." ఈ నిదర్శనములతో అసత్యపు ప్రకటనలను, ఉనికిలను అంతము చేయవలెను. "ఒక్క నేత్రము గల వారే కాక ముహమ్మదీయ మతమును అవహేళనగా చూచు" అనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి మతమును ఎవరు అగౌరవముగా చూచినా. "మసీహ్ నిదర్శనముల ప్రకోప శ్వాసతో ఆధ్యాత్మికముగా హతమార్చబడును''. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అవతరించి నిదర్శనములతో అతనిని సంహరించును. "సంక్షిప్తముగా ఈ పంక్తులన్ని నాకు తెలుపబడినవి వాస్తవముగా సూచనప్రాయముగా నున్నవి. ఎవడేని దీనిని అర్థము చేసుకున్నను, చేసుకోకపోయినను తుదకు కొంత కాలము నిరీక్షించిన తర్వాత తమ నిరాధార ఆశలను వీడిన తర్వాత ఒక రోజు అందరు ఇటు వైపు వత్తురు".

*(ఇజాలయె ఔహామ్ - రూహాని ఖజాయిన్ సంపుటి 3 పుట 141-143 సూచన)*

నేడు కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మాత్రమే క్రైస్తవ మత వ్యాప్తికి ఎదురొడ్డి నిలిచి వారికి సవాలు విసిరినారు. ఆ కాలములో భారత దేశములోని వేలాది, లక్షలాది ప్రజలు క్రైస్తవులగు చుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ దాడిని ఎదుర్కొనుటయే కాక ఇస్లాం ప్రతిష్టను మరల నిలిపిరి. ఆఫ్రికాలో క్రైస్తవ దాడిని అహ్మదియ్య సంస్థ ఎదుర్కొనెను. ఇస్లాం అందమైన చిత్రమును చూపి, వేలాది, లక్షలాది క్రైస్తవులను అహ్మదియ్య ముస్లిములుగా చేసెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం చేసి చూపిన మసీహ్ ఘనకార్యములివే. అల్లాహ్ దయానుసారము అహ్మదియ్య సంస్థ వారందించిన బోధనలు, నిదర్శనములతో హృదయాలను జయించుచు ముందుకు సాగుచున్నది. ఇన్షాఅల్లాహ్ అభివృద్ధి చెందును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వాక్కు ప్రకారము వీరొక రోజు నిరాశ చెంది మన వైపు వత్తురు.

ఏ విధముగా వీరి అసత్యము, మోసమును అంతము చేయవలెనను అంశాలకు వివరణ ఇది. పందిని సంహరించుట, శిలువలను విరగ్గొట్టుట, దజ్జాల్‌ను ఎదురించు భావమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లు వివరించిరి. నేను చెప్పినట్లు నేడు కూడ అహ్మదియ్య సంస్థయే క్రైస్తవమును ఎదురించుచున్నది. గత కొద్ది రోజుల క్రితం ఏషియా నుండి ప్రసారమయ్యే జియో, ARY టి.వి లేదా ఇటువంటి టి.విలోనే ఒక కార్యక్రమము ప్రసారమగుచుండెను. అందులో ఒక అల్లామా డా॥ అస్రార్ అహ్మద్ గారిట్లు ప్రసంగించిరి. ముస్లిం పండితులు మూర్ఖులై యుండిరి, ధార్మిక విద్య లేకుండెను, పవిత్ర ఖుర్‌ఆన్ విద్య లేకుండెను, బైబిల్ విద్య కూడ లేకుండెను. మిర్జా గులాం అహ్మద్ గారు విద్యావంతులై, బైబిల్

విద్య కూడ కలిగి యుండిరి. ఇతర మతముల విద్య కూడ కలిగియుండిరి. అందుకే వారు క్రైస్తవమును ఎదురించి, వారి నోరు మూయించిరి. వారి పదముల భావన ఈ విధముగానే యుండెను. (వారు (అ) తెలిపినట్లు) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పక్కా ప్రణాళికతో, గట్టి నిదర్శనములతో వారిని ఎదుర్కొనిరని వారు అంగీకరించినారు. క్రైస్తవ దాడిని నిరోధించి, ముస్లిములు క్రైస్తవులు కాకుండా రక్షించిన వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారేనని కూడ వారు అంగీకరించిరి. అనంతరం వారు దీనికి వివిధ నిరాధార భావములు తెలుపుచున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంకు వ్యతిరేకముగా మాట్లాడుచు వారు మసీహ్ కాలేరని అనిరి. ఏది ఏమైనప్పటికి క్రైస్తవమునకు పోటీగా నిలబడి దాని బోధనలను నిదర్శనములతో ఖండించిన వీరుని పేరు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అని నేటి వరకు అంగీకరించబడును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వాక్కు ప్రకారము వీరు నేడు విశ్వసించినను, విశ్వసించకున్నను ఏదో ఒక రోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇచ్చిన మసీహ్ నిదర్శనములతోనే దాజ్జల్‌ను నాశనం చేసినామని, కనుక వారే మసీహ్ మౌవూద్ అని విశ్వసించవలయును.

## ముస్లిం సమాజము నుండే మసీహ్ మౌవూద్ ప్రభవించవలసియుండెను

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లు తెలిపిరి. మరియమ్మ కుమారుడు దైవదూతల భుజాలపై హస్తము వాల్చి

అవతరించునని హదీస్‌ను పొరపాటుగా, బాహ్య స్థితిలో అర్థము చేసుకున్నందుకు ముస్లిములు నేటి వరకు మసీహ్ నిరీక్షణలో వున్నారు. వీరి ఈ భావము సమంజసము కాదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ హదీసు ద్వారానే వివరించిరి. వారిట్లనిరి.

"వాగ్దత్త మసీహ్ ఈ సమాజములోనే ఒక వ్యక్తి అగునను విషయముపై పైన పొందుపరచిన నిదర్శనములే కాక బుఖారి, ముస్లింలో ఈ క్రింది హదీసు గలదు. అందులో امامکم منکم ,اَمَّکُمۡ مِنۡکُمۡ అని వ్రాసియుంది. అనగా వారు మీ ఇమామ్, మీలో నుండే ప్రభవించును. ఈ హదీసు రాబోవు ఈసాకు సంబంధించినదే అయినందున వారి లక్షణములుగా 'హకమ్', 'అదల్' అని వివరించనైనది. కావున ఇ పదములకు ముందు గల ఇమామ్ అను పదము కూడ వారికే చెందుతుంది. ఇక్కడ مِنۡکُمۡ అని అనుచరులనే ఉద్దేశించి తెలుపనైనదనుటలో ఎలాంటి సందేహం లేదు. కాని వారిలో ఎవరు మసీహ్ మౌవూద్‌గా ప్రకటించుకోలేదు. అందు వలన అల్లాహ్ దృష్టిలో అనుచరుల ప్రతినిధి అయిన వ్యక్తినే مِنۡکُمۡ అను పదము సూచించుచున్నది. (అనగా అల్లాహ్ దృష్టిలో వారు అనుచరుల ప్రతినిధిగా వారి స్థానమునే కలిగియున్నారు.) వీరి గురించి క్రింది సూక్తిలో అనుచరుల ప్రతినిధి అని తెలుపబడినది. وَاٰخَرِیۡنَ مِنۡهُمۡ لَمَّا یَلۡحَقُوۡا بِهِمۡ వారు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక శిక్షణ పొందిన ప్రజలని ఈ సూక్తి ద్వారా స్పష్టమగుచున్నది. కనుక వారు అనుచరుల ప్రతినిధి అయినారు. ఈ సూక్తి వివరణ హదీసులో ఇట్లు గలదు.

لَوْ كَانَ الْإِيْمَانُ مُعَلَّقًا بِالثُّرَيَّا لَنَالَهُ رَجُلٌ مِّنْ فَارِسَ మసీహ్ మౌవూద్, మహ్దికి ప్రత్యేకించబడిన లక్షణము ఈ పారసీ వ్యక్తిలో సూచించబడినవి. అనగా విశ్వాసము, దైవ ఏకత్వముతో శూన్యమై, హింసతో నుండిన భూమిని మరల న్యాయముతో నింపుట ఈ వ్యక్తి అనగా మహ్ది, మసీహ్ మౌవూద్ కార్యమే. నేనే అతడిని."

*(తుహ్ఫా గోల్డవియా - రూహాని ఖజాయిన్*
*సంపుటి 17 పుట 114-1115)*

## ఒకే వ్యక్తి రెండు నామములు మసీహ్, మహ్ది మసీహ్ మౌవూద్ ధార్మిక యుద్ధములను అంతము చేయును

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇంకా ఇట్లు వివరించిరి. "ఇబ్నె మాజహ్ పుస్తకములో لَا مَهْدِيَّ إِلَّا عِيْسٰى అను హదీసు ఇదే నామముతో ప్రఖ్యాతి గాంచి యున్నది. హాకిమ్ పుస్తకము ముస్తద్రక్ లో అనస్ బిన్ మాలిక్ ఉల్లేఖించినారు. ఈ కథనము ముహమ్మద్ బిన్ ఖాలిద్ అల్‌జన్ది, అబ్బాన్ బిన్ సాలిహ్ సాలిహ్ ద్వారా, హసన్ బస్రీ ద్వారా, అనస్ బిన్ మాలిక్ ద్వారా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి ఉల్లేఖించినారు. ఈసా లక్షణము, బోధనా పద్ధతి వచ్చే వాడే మహ్ది అని ఈ హదీసు భావము. అనగా దుష్టత్వమును ఎదురించడు, యుద్ధము చేయడు. ఈ హదీసును బలపరచు హదీసును ఇమామ్ బుఖారి (రహ్మ) తన సహీ బుఖారిలో వ్రాసినారు. దాని పదములు ఇట్లు గలవు. يَضَعُ الْحَرْبَ అనగా మహ్ది రెండవ నామము మసీహ్ మౌవూద్. ధార్మిక

యుద్ధములను పూర్తిగా అంతము చేయును. ధర్మము కొరకు యుద్ధము చేయకుము, సత్యపు కాంతులు, సద్గుణముల మహిమలు, దైవ సన్నిహిత చిహ్నముల ద్వారా ధర్మమును వ్యాపింపజేయుమని అతను ఆజ్ఞాపించును. కావున స్పష్టముగా నేను తెలుపునది ఏమనగా ! నేటి నుండి ఎవరైనా ధర్మముకై యుద్ధాలు చేసినచో లేదా అట్టి వారిని బలపరచినను లేదా వారికి బహిరంగంగాను, రహస్యంగాను తోడ్పాటు లేదా సూచనలు చేసినను లేదా తమ హృదయాలలో అటువంటి ఆలోచనలను కలిగియున్నను వారు అల్లాహ్, ప్రవక్త అవిధేయులగుదురు." (ముస్లిములు ధర్మము పేరున యుద్ధము చేసినచో) "వీరి వీలునామములు, హద్దులను, విధులను అతిక్రమించిన వాడగును".

నేటి ముస్లిముల పరిస్థితులు దీనిని బలపరచుచున్నవి. ఈ యుద్ధములు అల్లాహ్ ఆజ్ఞ మేరకు అయినచో అల్లాహ్ ఇట్లు నుడివెను. وَكَانَ حَقًّا عَلَيْنَا نَصْرُ الْمُؤْمِنِينَ *(అర్రూమ్ అధ్యాయము : 48)* విశ్వాసులకు సహాయమందించుట మా కర్తవ్యము. అల్లాహ్ సహాయము లభించనప్పుడు ఆలోచించవలెను. యుద్ధములు చేయు అధిక కాంక్ష యున్నచో కనీసం ఇస్లాం పేరున యుద్ధములు చేయకూడదు.

ముస్లిములు శత్రు జాతుల చేతుల్లో ఓడిపోవుటకు రావలసిన వాగ్దత్త మసీహ్ వచ్చినాడనుటకు అల్లాహ్ తరపున ఒక స్పష్టమైన సంకేతము. يَضَعُ الْحَرْبَ అనుసారము ధార్మిక యుద్ధముల ఆజ్ఞ నిలిపివేయబడెను. కాని యుద్ధము చేయదలచినచో నిరద్యనములు, సాక్ష్యాలతో చేయుము. ఇస్లాం పేరున నేడు ముస్లిములు చేయుచున్న యుద్ధముల ఫలితములు

అల్లాహ్ సాక్ష్యము ప్రకారము ముస్లిములకు విరుద్ధముగా యున్నాయను విషయము విధితమే. స్వచ్ఛమైన విశ్వాసులైనచో సహాయం చేయుదునని అల్లాహ్ వాగ్దానం చేసినాడు. ఇక్కడ రెండు విషయాలు గలవు. ఈ ముస్లిములు విశ్వాసులు కారు. లేదా ఇది యుద్ధముల సమయం కాదు. ఆ సమయం దాటిపోయినది. ఈ రెండు విషయములు వీరిలో గలవని గుర్తుంచుకొనుము. ఎందుకనగా ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మాటను విననందుకు వీరు విశ్వాసులుగా వుండలేరు. మసీహ్, మహ్ది ప్రకటన తర్వాత అతని మాటను నికారించినప్పుడు దైవ సహాయమునకు అర్హులు కారు. కనుక ఈ కాలములో మసీహ్, మహ్ది ప్రకటన చేయువాడు సత్యవంతుడు.

## అల్లాహ్ వైపు నుండే ప్రభవించినానని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రమాణపూర్వక ప్రకటన

వారు తమ సత్య నిదర్శనానికి అసత్యవాదులెవ్వరు చేయలేనంతటి గొప్ప ప్రమాణము చేసిరి. వారిట్లు తెలిపిరి.

"నా ప్రాణము ఎవరి అధీనములో నున్నదో ఆ అల్లాహ్ పై ప్రమాణము చేసి తెలుపుచున్నాను. నన్ను అతడే పంపి, అతడే నా పేరు సందేశహరుడు అని సూచించెను. అతడే నన్ను మసీహ్ మౌవూద్ అని పిలిచెను. సుమారు మూడు లక్షల వరకు అతడే నా సత్యమునకు పెద్ద పెద్ద సంకేతములు వ్యక్తపరచెను. వాటిలోని కొన్ని ఉదాహరణగా ఈ పుస్తకములో కూడ వ్రాయబడినవి. వేలాది సంఖ్యలో నున్న అతని మహిమాన్విత కార్యములు, స్పష్టమైన సంకేతములు నా సత్యమును బలపరచుచు సాక్ష్యమివ్వనిచో నేనెవరితో అతని సంభాషణను

బహిరంగపరచే వాడిని కాదు. ఇది అతని వాణి అని నేను గట్టిగా అనలేకపోయేవాడిని. కాని అతని మాటలకు సహాయముగా అతను ఆచరించి చూపెను. అవి అతని ప్రకాశవంతమైన ముఖమును చూపుటకు స్పష్టమైన, కాంతివంతమైన దర్పణముగా పనిచేసెను".

*(తతిమ్మ హఖీఖతుల్ వహీ-రూహాని ఖజాయిన్ సంపుటి 22 పుట 503)*

అల్లాహ్ పేరుతో ప్రమాణము చేయు వ్యక్తి సత్యవంతుడు కానిచో అల్లాహ్ వారితో ఏ విధముగా వ్యవహరించును. స్వయముగా చూడుము అసత్య సందేశహరుని గురించి అల్లాహ్ ఇట్లు తెలిపెను.

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ. لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ

(అల్‌హాఖ్ఖహ్ :45, 46) అనగా కొన్ని విషయాలను అతడు మాకు అంట గట్టి వుండినచో మేము అతనిని తప్పక మా కుడిచేతిలో బంధించువారము. మరల ఇట్లనెను. ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ *(అల్‌హాఖ్ఖహ్ :47)* అనగా తర్వాత నిశ్చయముగా మేమతని ప్రాణధమనిని కోసి వేయువారము.

నేను ప్రవక్తను, నాకు సకల సహాయములు అందుచున్నాయని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రకటించిన తర్వాత అల్లాహ్ వారి ప్రాణ ధమనిని కోసివేసినాడా ? లేదా తన వాక్కు

وَكَانَ حَقًّا عَلَيْنَا نَصْرُ الْمُؤْمِنِينَ *(అర్రూమ్ అధ్యాయము : 48)* అనగా విశ్వాసులకు సహాయము చేయుటను మాపై విధిగావించుకున్నాము. వాగ్దానం అనుసారము సహాయం చేయుచున్నాడో లేదో తెలుపుము. మారు మూల గ్రామము నుండి వెలువడిన ఒక పిలుపు నేడు పూర్తి వైభవముగా

ప్రపంచమంతటా వ్యాపించినది. నేడు 181 దేశములలో సంస్థ స్థాపించబడినది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించు వారు నేడు యూరప్, అమెరికా, ఆఫ్రీకాలోని సుదూర అడవులలోను, మండుచున్న ఎడారులలో, వివిధ దీవులలో కూడ యున్నారు. వారు సత్యవంతులని విశ్వసించుటకు ఈ దైవ నిదర్శనములు సరిపోవా! వీరు అసత్యవంతులే అయినచో అల్లాహ్ తన సిద్ధాంతం ప్రకారం ఎందుకు బంధించలేదు. అల్లాహ్‌కు దైవవాణులు అంటగట్టినందుకు ఎందుకు సర్వనాశనం చేయలేదు. ఇది గమనించవలసిన విషయము. ఆలోచించి వివేకముతో నిర్ణయాలు తీసుకొనుము. తమ ఇహ, పరలోకాలను ఎందుకు నాశనం చేసుకుంటున్నారని నేను ముస్లిములను అడుగుచున్నాను. ఒక వ్యక్తి పాకిస్తాన్‌లో కొద్ది రోజుల క్రితం తనను తాను మహ్దీగా ప్రకటించుకొనెను. పరస్పరం కాల్పుల తర్వాత అతనిని బంధించి కారాగారానికి పంపినారు. అసత్యవంతుని పరిస్థితి ఇది. అతని ఫలితం మీ ముందు వెంటనే వచ్చినది. ఇంతుకు ముందు కూడ ఇలాంటివి అనేకం సంభవించినవి.

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఆకాశపు సాక్ష్యము

నేనింతకు ముందు తెలిపినట్లు వారి సత్యానికి మరొక ఆకాశపు సాక్ష్యము సూర్య,చంద్ర గ్రహణములు సంభవించుట. ఈ చిహ్నము మానవ ప్రయత్నములతో బహిర్గతమగుట అసాధ్యము. ఒక నిర్దిష్ట వ్యవధిని విధించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం 1400 సంవత్సరముల క్రితమే భవిష్యవాణి చేసి మనకు తెలిపిరి. విజ్ఞాన శాస్త్రం చాలా అబివృద్ధి చెందిన

ఈ కాలములోను ఒక నిర్దిష్ట వ్యవధిని విధించి రమజాన్ నెలలో ఫలానా తేదీన సూర్య గ్రహణం, ఫలానా తేదీన చంద్ర గ్రహణం నిర్ణీత తేదీలలో సంభవించునని భవిష్యవాణి చేయుట సాధ్యము కాదు. హదీసులో ఇట్లు గలదు.

اِنَّ لِمَهْدِيِّنَا اٰيَتَيْنِ لَمْ تَكُوْنَا مُنْذُ خَلْقِ السَّمٰوٰتِ وَالْاَرْضِ. تَنْكَسِفُ الْقَمَرُ لِاَوَّلِ لَيْلَةٍ مِّنْ رَمَضَانَ وَتَنْكَسِفُ الشَّمْسُ فِي النِّصْفِ مِنْهُ۔

*(సునన్ దారె ఖుత్ని–కితాబుల్ ఈదైన్–బాబ్ సిఫతు సలాతిల్ ఖుసూఫి)*

అనగా భూమ్యాకాశములు సృష్టించినప్పటి నుండి ఎవరి కొరకు ప్రత్యక్ష్యము కాని రెండు చిహ్నాములు మా మహ్ది సత్యమునకు నిదర్శనముగా బహిర్గతమగును. రమజాన్ మాసములో చంద్రునికి చంద్ర గ్రహణ రాత్రులలోని మొదటి రాత్రి సూర్యుని సూర్య గ్రహణ తేదీలలోని మధ్య తేదీన గ్రహణము సంభవించును.

1984 రమజాన్ నెలలో 13.14.15 తేదీలలోని 13వ తేదీన మధ్య రాత్రి చంద్ర గ్రహణం సంభవించినది. ఇదే నెలలో 27,28,29 తేదీలలోని 28వ తేదీన సూర్య గ్రహణం సంభవించినది. ఇది వారి సత్యానికి స్పష్టమైన సంకేతము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి. ఇప్పుడు నేను తప్ప మరెవ్వరు ప్రకటన చేయలేదు. కొందరు మౌల్వీలు ఖమర్ మొ॥ విషయములో వాదించుచున్నారు. కొందరి దృష్టిలో రెండవ రాత్రి తర్వాతి చంద్రుణ్ణి, మరి కొందరు మూడవ రాత్రి తర్వాతి చంద్రుణ్ణి ఖమర్ అందురు. బలపరచు ఈ సంకేతము కంటే పూర్వము హజ్రత్ మసీహ్

మౌవూద్ అలైహిస్సలాం తప్ప మరెవరైనా ప్రకటన చేసిరా? కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక్కరే ఇటువంటి ప్రకటన చేసిన వారుండిరి. అనేక సంకేతములు పూర్తగుచున్నాయని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్పష్టముగా తెలిపిరి. నేను తప్ప మరెవరైనా అవతరించియున్నచో చూపగలరు. ఎందుకనగా సమయము తప్పక కోరుచున్నది. భూమ్యాకాశ చిహ్నములు వారిని బలపరచుచున్నందున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారే నిజమైన సత్యప్రకటితులు. కనుక వారు మరొకరిని చూపలేరు. అల్లాహ్ తెలిపిన ప్రవక్తుత్వపు ప్రమాణము వారిని దృవీకరించుచున్నది. వారు పవిత్ర ఆచరణ కలవారని, వారి గతం, యవ్వనం పవిత్రముగానే యున్నదని స్వయముగా కొందరు అంగీకరించినారు. విద్యావంతులై యుండిరి, వారిని మించి మరెవరు ఇస్లాం సేవ చేయలేదు. దీనిని ఇతరులు కూడ అంగీకరించినారు. అన్ని చూచిన తర్వాత కూడ వివేకముపై తెరలు పడియున్నచో అల్లాహ్‌యే వారిని రక్షించుగాక! ఎందుకనగా ఎవరికైనను అంగీకరించే అనుగ్రహము కూడ అల్లాహ్‌యే కల్గించును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి.

"నేను సత్యవంతుణ్ణి కానిచో పదునాల్గవ శతాబ్దపు ముజద్దిద్‌నని నా వలె ప్రకటించిన వారెవరైనా యున్నారా! దైవవాణితో కూడిన ప్రకటనలతో సకల వ్యతిరేకులకు పోటీగా నేను స్థిరముగా నున్నట్లు ఇంకెవరైనా యున్నారా! تَفَكَّرُوْا وَتَنَدَّمُوْا وَاتَّقُوْا اللّٰهَ وَلَا تَغْلُوْا (అనగా గమనించుము, సిగ్గుపడుము, అల్లాహ్‌కు భయపడుము ఎందుకు నిర్లజ్జ కార్యములలో మితిమీరి పోవుచున్నారు.) "మసీహ్ మౌవూద్‌నను నా

ప్రకటన అసత్యమైనచో మీరు భావిస్తున్న మసీహ్ మౌవూద్‌ను మీరందరు కృషి చేసి ఈ రోజులలోనే (నా ముందు) నేనుండగానే ఆకాశము నుండి దిగువచ్చునట్లు చేయుము. కాని మీరు నిరీక్షించుచున్న వారు ఇక లేరు. వారు ఆకాశము నుండి దిగివచ్చినప్పుడే నా ప్రకటన వీగి పోయి, నేను నిందుతున్ని అగుదును". (నాడు వారు (అ) అందరికి సవాలు విసిరిరి.) "మీరు సత్యవంతలే అయినచో మసీహ్ ఇబ్నె మర్యమ్ ఆకాశము నుండి త్వరగా దిగిరావాలని మీరందరు కలిసి దుఆలు చేయుము. మీరు సత్యవంతులే అయినచో మీ దుఆ స్వీకరించబడును. ఎందుకనగా! సత్యవంతుల దుఆ అసత్యవంతులకు విరుద్ధముగా స్వీకరించబడుతుంది. కాని ఈ దుఆ ఖచ్చితముగా స్వీకరించబడదు. ఎందుకనగా మీరు పొరపాటు పడుచున్నారని గమనించుము. మసీహ్ అవతరించినాడు కాని మీరు వారిని గుర్తించలేదు. మీ వెఱ్ఱితలంపులు ఇక ఎన్నటికి పూర్తి కావు. ఈ కాలము గడిచిపోవును. (వీరిలో ఎవ్వరు) మసీహ్‌ని (ఆకాశము) నుండి దిగివచ్చుటను చూడరు."

*(ఇజాల ఔహామ్ హిస్స అవ్వల్ - రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 179)*

ఇంకను వారిట్లనిరి.

"అందు వల్లనే వీరు ధర్మ, సత్య శత్రువులని నేనంటున్నాను. ఇప్పటికి వీరిలో నుండి కొందరైనా తమ హృదయములను సవరించుకొని నా వద్దకు వచ్చినచో వారి అనుచిత, పనికి మాలిన సందేహములను నివృత్తి చేయుటకు నేను సిద్ధముగా యున్నాను. అల్లాహ్ నా సత్యమునకు సాక్ష్యముగా అనేక భవిష్యవాణీలను అత్యంత స్పష్టముగా పగలు ప్రకాశించునట్లు బహిర్గతము చేసినాడో నేను వారికి చూపెదను"?

## మసీహ్ మౌవూద్ ప్రేమను హృదయములలో నిలుపుదునని, వారి వర్గమునకు సకల వర్గములపై విజయము ప్రసాదింతునని అల్లాహ్ వాగ్దానము గలదు

వంద సంవత్సరాల తర్వాత సైతం ఎవరైనా రాదలచినచో తమ హృదయములను సవరించుకొని రావలసిందిగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం షరతును విధించినారు. అలా వచ్చిన వారు సత్యాన్ని గ్రహించుచున్నారు.

వారు (అ) ఇట్లు తెలిపిరి. "ఈ అజ్ఞాన మౌల్వీలు తెలిసి, తెలిసి తమ కనులను మూసుకున్నచో మూసుకోనివ్వండి. వారి వల్ల సత్యానికి ఏ నష్టము లేదు. ఈ భవిష్యవాణులను పరిశీలించి ఫిర్ఔన్ స్వభావము గల అనేకులు గల్లంతుగుట నుండి రక్షింపబడు కాలం అతి సమీపములోనే కలదు. అల్లాహ్ ఇట్లు తెలిపెను. నీ సత్యము హృదయములలో స్థిరపరచు వరకు దాడి చేయుదును. కావున ఓ మౌల్వీలారా! మీకు అల్లాహ్‌తో జగడమాడు శక్తి యున్నచో జగడమాడుము. నా కంటే ముందు మరియమ్మ కుమారునితో యూదులు క్రూరంగా ప్రవర్తించి శిలువపై హతమార్చినామని భావించినారు. కాని అల్లాహ్ వారిని శిలువ పై మరణించుట నుండి కాపాడినాడు. అసత్యవాది, మోసగాడు అను కాలము నుండి నలువది కోట్ల మంది దైవముగా భావించునట్టి వారి వైభవముగా హృదయములలో జనించినది. ఒక సామాన్య మానవున్ని దైవముగా భావించి వీరు అవిశ్వాసము నవలంభించిరి. కాని ఇదంతా యూదులకు గుణపాఠంగా జరిగింది." (అనగా అల్లాహ్ యూదులకు ఇట్లు సమాధానమిచ్చినాడు) "వారు ఎవరినైతే అసత్యవాదిగా ముద్రించి తమ కాళ్ల క్రింద నలుపాలనుకున్నారో ఆ మసీహ్

ఇబ్నె మర్యమ్ గడించిన వైభవం వల్ల నలభై కోట్ల మంది మానవులు సాష్టాంగములు చేయుచున్నారు. మరియు వారి పేరు చెప్పినచో మహారాజులు సైతం తలవంతురు. అందు వల్ల మసీహ్ ఇబ్నె మర్యమ్ వలే అన్యారాధన వృద్ధికి నేను మార్గం కాకూడదని దుఆ చేసినాను. అల్లాహ్ అలాగే చేయునని నేను దృఢ నిశ్చయముతో యున్నాను. అల్లాహ్ నాకు అనేక మార్లు ఇట్లు తెలిపెను. అతడు నాకు అత్యంత వైభవమును ప్రసాదించి నా అభిమానాన్ని హృదయాలలో నిలుపును. నా జమాఅత్‌ను ప్రపంచమంతటా వ్యాప్తింపచేయును. అన్ని వర్గములపై నా వర్గమునకు విజయము ప్రసాదించును. నా వర్గపు ప్రజలు విజ్ఞానం, వివేకములలో అద్భుతమైన ప్రావీణ్యతను పొంది తమ సత్యపు వెలుగు, నిదర్శనముల చిహ్నముల ద్వారా అందరి నోళ్ళు మూయించెదరు". (అల్లాహ్ దయవల్ల ఈ సంఘటనలు ప్రతి దేశములోను బహిర్గతమగుచున్నాయి.) "ప్రతి జాతి ఈ చెలిమ నుండి నీరు త్రాగును, ఈ సంఘము వేగముగా వృద్ధి చెంది అతి త్వరగా భూమిపై వ్యాపించును. అనేక అడ్డంకులు విపత్తులు ఎదురగును. కాని అల్లాహ్ వాటన్నిటిని తొలగించి తన వాగ్దానమును పూర్తి చేయును. అల్లాహ్ నన్నుద్దేశించి ఇట్లు తెలిపినాడు. నేను నీకు శుభములపై, శుభములను ప్రసాదింతును. ఎంతగానంటే మహారాజులు నీ వస్త్రముల నుండి శుభములు వెతుకుదురు.

ఓ శ్రోతలారా! ఇవి అల్లాహ్ వాక్కులని గ్రహించి ఈ విషయాలను గుర్తుంచుకొనుము. ఈ భవిష్యవాణీలను తమ పెట్టెలలో భద్రపరచుకొనుము. ఒక రోజు తప్పక పూర్తి అగును. నా అత్మలో ఎటువంటి పుణ్యము లేదు. నేను చేయవలసిన కార్యము చేయలేదు. నన్ను నేను కేవలం ఒక అవివేకి

కూలీగానే భావించుచున్నాను. ఇది అల్లాహ్ నాపై చూపిన దయయే. కావున ఈ సర్వాధికారి అయిన అల్లాహ్‌కు కృతజ్ఞతలు. ఇన్ని లోపములున్నను ఈ మట్టి కుండనే (విధేయున్ని) అతడు స్వీకరించెను."

*(తజల్లియాతె ఇలాహియ్యా-రూహాని ఖజాయిన్ సం 20 పుట 408-410)*

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రకటన లేదా భవిష్యవాణి పూర్తగుటను మనము ప్రతి రోజు చూచుచున్నాము. ప్రతి ధర్మపు వారు గమనించవలసిన విషయం ఇది. అల్లాహ్ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తో చేసిన వాగ్దానము ప్రకారం జమాఅత్ ప్రతి రోజు అభివృద్ధి చెందుట మనము చూచుచున్నాము. ముస్లిములు గమనించవలసిన విషయమేమనగా అవతరించవలసిన మసీహ్, మహ్దీ అవతరించిరి. వారి సత్యమునకు అనేక నిదర్శనములు ఖుర్ఆన్, హదీసులలో కలవు. ఖుర్ఆన్, హదీసులలో కూడ లభించును. వీటిలోని ఒకటి రెండింటిని నేను ప్రస్తావించినాను. ఈ కాలము కూడ వారి రాకను కోరుచున్నది. ఇంకా ఎందుకు నిరీక్షించుచున్నారు. ఓ ప్రజలారా! గమనించుము. క్రైస్తవులకై రావలసిన మసీహ్ కూడ వచ్చిరి. సర్వ మతములను ఏకము చేయుటకు అవతరించవలసిన వారు అవతరించిరి. కావున ఒకరి మనోభావాలను మరొకరు గౌరవించుటను మసీహ్, మహ్దీ నేర్పవలసి యున్నది. సర్వ ధర్మముల ప్రవక్తలను గౌరవించుటను ఈ మసీహ్, మహ్దీయే నేర్పించవలసి యున్నది. ప్రపంచములో శాంతిని, ప్రేమానుభావాలను విస్తరింపచేయవలసినచో ఈ మసీహ్ మౌవూద్‌యే విస్తరింపచేయవలెను. ఈ మసీహ్ మౌవూదే ప్రపంచ మానవాళి

దుఃఖములు, ఆపదలు, ఇబ్బందుల నుండి విముక్తి కల్పించగలడు. మానవున్ని అల్లాహ్ దరిచేర్చి అతని ముందు మోకరిల్లు విధానాలను ఈ మసీహ్ మౌవూద్‌యే తెలపిరి. ప్రపంచము ఈ విషయములను పొందగోరినచో సమస్త సందేశహరుల భవిష్యవాణీల ప్రకారము రావలసిన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్య ప్రేమికులు, మసీహ్ మహ్దీ బోధనలను అనుసరించవలెను. లేనిచో అల్లాహ్ ప్రకోపముతో కూడిన ఛాయ కమ్ముకున్నట్లు కనిపించుచున్నది. వీటి గురించి అల్లాహ్‌తో వార్త పొంది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనకు తెలిపియున్నారు. ప్రతి అహ్మదీ తన సంస్కరణ గురించి శ్రద్ధ వహించుచు, తన సంస్కరణతో పాటు ప్రపంచమును కూడ దీనితో హెచ్చరించవలెనని అహ్మదీయులకు కూడ నేను సూచించుచున్నాను. ఈ ప్రాపంచికులను అల్లాహ్ కరుణించి వాస్తవమును గ్రహించే అనుగ్రహము వారికి ప్రాసదించుగాక! *(ఆమీన్)*

☼ పలు పాశ్చాత్య దేశములు, పత్రికల తరపున పత్రికా స్వేచ్ఛ, అభిప్రాయ స్వాతంత్ర్యము పేరిట ముస్లిముల మనోభావాలను గాయపరచు, హింసాత్మక వ్యవహారమును అవలంభించు, ద్వంధ వైఖరితో కూడిన ప్రమాణముల ప్రస్థావన.

☼ ముస్లిముల అంతర్గత పరిస్థితి వలన కూడ పాశ్చాత్య దేశీయులు ముస్లిములకు ప్రతికూలముగా మాట్లాడుటకు సాహసించుచున్నారు. ముస్లిములు స్వీయ తప్పిదముల వలన అత్యంత భయానక పిరిస్థితితో బాధపడుచున్నారు.

☼ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో గల ప్రేమ వలన మనము మన దుఆలలో ముస్లిములకు అధిక సమయము కేటాయించవలసిన అవసరమున్నది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో గల ప్రేమా భావము వలన అధికాధికముగా దురూద్ పంపుట ఈ కాలపు ఇమామ్‌ను గుర్తించిన ప్రతి అహ్మదీయుని కర్తవ్యము.

☼ వాతావరణములోని అణువణువు దురూద్ సుగంధముతో కలకలాడుటకు సహృదయముతో దురూద్‌ను వ్యాపింపజేయుము. ఈ దురూద్ ద్వారనే మన దుఆలన్ని అల్లాహ్ ఆస్థానమునకు చేరి ఆమోదించబడవలెను.

☼ (పవిత్ర ఖుర్ఆన్, ప్రవక్త హదీసులు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రవచనముల ఆధారముగా దురూద్ షరీఫ్ ప్రాముఖ్యత, శుభములను ప్రస్తావించుచు అధికముగా దురూద్ చదివేందుకు ముస్లిం సమాజమునకు ప్రత్యేక పిలుపు.

**జుమా ప్రసంగము దివి: 24 ఫిబ్రవరి 2006**

**మస్జిద్ బైతుల్ ఫుతూహ్-లండన్-ఇంగ్లాండ్**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

اِنَّ اللهَ وَمَلٰٓئِكَتَهٗ يُصَلُّوْنَ عَلَى النَّبِيِّ ۔ يٰٓاَيُّهَا الَّذِيْنَ

اٰمَنُوْا صَلُّوْا عَلَيْهِ وَسَلِّمُوْا تَسْلِيْمًا ○

*(అల్ అహ్‌జాబ్:57)*

గడిచిన వ్యాసాలలో ప్రస్తావించిన అనగా పాశ్చాత్య దేశాలు, పత్రికలు పత్రికా స్వేచ్ఛ మరియు అభిప్రాయ స్వేచ్ఛల పేరిట ముస్లిముల మనోభావాలను గాయపరచు హింసాత్మక చర్యల. ద్వంద వైఖరులను కొన్ని దేశాలు, పత్రికలు ప్రారంభించినాయి అను విషయాలను క్లుప్తముగా తెలిపెదను. ఇందుకు నిరసనగా కొన్ని దేశాల, పత్రికలకు వ్యతిరేకముగా

ముస్లిముల వైఖరి గురించి కూడ కొంత ప్రస్తావింతును. ఈ నిరసనలు వ్యక్తిగతంగాను, సామూహికంగాను మరియు ప్రభుత్వ పరంగాను జరుగుచున్నాయి. ముస్లిం దేశాల ఆర్గనైజేషన్ పాశ్చాత్య దేశాల ఇటువంటి దుశ్చర్యలకు వ్యతిరేకంగా ఒత్తిడి తెచ్చి క్షమాపణలు చెప్పిస్తామని తెలిపినారు. పత్రికా స్వేచ్ఛ, అభిప్రాయ స్వేచ్ఛ పేరున ప్రవక్తలను దూషించుటకు విరుద్ధముగా ఒక చట్టము తీసుకువచ్చుటకు సైతం ఒత్తిడి తెస్తామని తెలిపిరి. లేనిచో ప్రపంచపు శాంతికి విఘాతం కలుగుతుంది. ఇస్లాం దేశాల లేదా ఈ ఆర్గనైజేషన్‌ల ఉత్తమ స్పందన ఇది. అల్లాహ్ తాలా ముస్లిం దేశాలను ప్రపంచ శాంతిని కాంక్షించు తీర్పులు చేయువారగుగాక!

## పాశ్చాత్య దేశాలు, పత్రికల ద్వంద వైఖరి

ఇరాన్‌లో కొన్ని రోజుల క్రితం ఒక పత్రిక ఇలా ప్రకటించినది. వారిందుకు ప్రతీకారంగా తమ పత్రికలో రెండవ ప్రపంచ యుద్ధ సమయములో యూదులలో వ్యవహరించిన విధానపు చిత్ర పటముల పోటీలు నిర్వహిస్తామని తెలిపినారు. ఇది ఇస్లాం యొక్క ప్రతిస్పందన కాదు. అభిప్రాయ స్వేచ్ఛ అని నినదించు పాశ్చాత్య దేశాలు తమ పత్రికలో అసభ్య చిత్రములను ప్రచురించుటను పత్రికా స్వేచ్ఛగా భావిస్తారు. వారు చేసేది తప్పుగా భావించరు. లేదా ప్రపంచములో అవాంతికి కారణమైన చర్య పట్ల మనము ఏ ధర్మాన్ని గాని లేదా దాని స్థాపకున్ని గాని లేదా ప్రవక్తల లేదా జాతుల పట్ల గల దురాలోచనలను విస్మరించి ప్రపంచములో ప్రేమాభిమానములు పెంపొందించవలెనని అందురు. కాని ప్రపంచ

సంక్షోభానికి కారణమైన చిత్ర లేఖనము ప్రచురించిన డెన్మార్క్ పత్రిక సంపాదకులు ఇరాన్ ప్రకటనపై ఇలా స్పందించినారు. రెండవ ప్రపంచ యుద్ధములో యూదులను గూర్చి చిత్రించు లేఖనములు ఒక జాతిపై దౌర్జన్యము చేయుట లేదా చేయక పోవుటను గూర్చి చిత్రించు చిత్రములు. ఏ ప్రవక్తను దూషించుట లేదా అనుమానించుటను గురించి చిత్రించబడేవి కావు. ఇంకను డెన్మార్క్ పత్రికా సంపాదకులు ఇలా తెలిపినారు. ఈ పోటీలో మేము పాల్గొనము. మా పాఠకులకు తెలుపునది ఏమనగా! ఇంకా మేము నైతిక విలువలకు కట్టుబడే యున్నాము. హజ్రత్ ఈసా అలైహిస్సలాం లేదా హోలోకాస్ట్‌ల చిత్రపటములను మేము ప్రచురించలేము. అందు వల్ల ఇరానీ పత్రిక లేదా మీడియాలో ప్రసారమగు చెడు అభిరుచిలో జరుగు పాటీలో పాల్గొనము. ఇది వీరి పరిస్థితి, వారికైతే వేరు మరియు ముసిముల మనోభావాలే వేరని భావించుచున్నారు. ఈ చర్యలకే వారు పాల్పడుచున్నారు.

## ముస్లిముల భయానక దీన స్థితి

ఇక వారి స్థాయిని కూడ చూడగలరు. కొన్ని రోజుల క్రితం ఇక్కడి రచయిత ఒకరు 17 సం॥ల క్రితం నాటి ఒక విషయాన్ని రచించిరి. వారికి ఆస్ట్రియాలోని ఒక కేసులో మూడు సంవత్సరాల కారాగార శిక్షకు గురైనారు. వారి విధానము ఇది. తాము సహించలేదు. కాని మన పరిస్థితి ఏ విధముగా కలదని కూడ సమీక్షించుకోవాలి. పాశ్చాత్య దేశాలు ఈ సాహసానికి ఒడిగట్టుటకు మనము ఏమైనా కారణమవుచున్నామో

గమనించాలి. నాకు తెలిసినంత వరకు ముస్లిం దేశాలు వీరి అధీనములోనే కలవని తుదకు వారి వద్దకే తిరిగి వచ్చుదురని పాశ్చాత్య దేశాలకు తెలుసు. అంతర్గత పోరులో వారు కోరుతారు. ఏ యూరప్ దేశాలకు వీరుద్ధంగా వారి వస్తువులపై నిషేధము విధించినారో సాధారణ పరిస్థితి నెలకొన్న తరువాత ఆ వస్తు సామాగ్రినే కొనుగోలు చేస్తారని వారికి తెలుసు. ముస్లిం దేశాల మార్కెట్‌లోనే లేని వస్తువులు మళ్లీ వీరి మార్కెట్‌లో దర్శనమిస్తాయి. మరియు ఆయా దేశాలలో నివసించు ముస్లిములు కూడ ఆ వస్తువులను వినిగియోస్తారు లేదా తింటున్నారు. అత్యధిక నిరసనలు ప్రతిస్పందనలు వ్యక్తమవుచున్న డెన్మార్క్ దేశములోను రెండు లక్షల మంది ముస్లిములు కలరు. పాకిస్తాన్ ముస్లింలే వీరిలో అధికంగా కలరు. వారు కూడ ఈ వస్తువులను వాడుచున్నారు. ఇవన్ని తాత్కాలిక ప్రతిస్పందనలే అయినందున అతి త్వరగానే చల్లబడుతాయి.

ముస్లిముల పరిస్థితిని కూడ గమనించుము. ఇరాక్‌లో తాజాగా ఇమామ్ బార్‌గాహ్ గోపురమును బాంబులతో పేల్చినారు. ఇందుకు ప్రతిచర్యగా సున్నీల మస్జిదులపై దాడులకు దిగి వాటిని నాశనం చేసినారు. ముస్లిములు పరస్పరము కలహించుకోవాలనే శత్రువుల పన్నాగమేనని వారు ఆలోచించలేదు. ఎందుకనగా ఈ బాంబులు, పేలుడు సామాగ్రి కూడా ఆయా దేశాల నుండే తీసుకుపోబడతాయి. వీరి అవివేకము వలన ఈ విషయాన్ని గమనించలేక పోయిరి. ఉద్రేకము వర్గ పోరు వలన ఏమి చేయవలెనో వీరికి తోచదు. మరో వైపు కపటవాసులు శత్రువుతో కలిసి లాభాన్ని పొందుచున్నారు. అందువల్ల వారికి ఆలోచించు అవకాశమే చిక్కనివ్వరు. ఇరాక్‌లో ప్రస్తుతం నెలకొని యున్న పరిస్థితులు ఆ దేశాన్ని

(Civil War) అంతర్ యుద్ధము వైపు నడిపించుచున్నాయి. ఇది ప్రారంభములో కూడ అయింది. ఈ పరిస్థితులను అక్కడి నాయకులు సైతం అదుపు చేయలేక పోవుచున్నారు. ముస్లిములు పరస్పరము కలహించుకొను దుస్థితి అఫ్ఘానిస్తాన్ లోను కలదు. పాకిస్తాన్‌లోను కలదు. ఒక వర్గము మరో వర్గముపై దౌర్జన్యము చేయ చూచుచున్నది. ధర్మము పేరుపై పరస్పరం ఒకరినొకరు చంపుకొంటున్నారు. కాని అల్లాహ్ తాలా ఉపదేశమేమనగా

وَمَن يَقْتُلْ مُؤْمِنًا مُّتَعَمِّدًا فَجَزَآؤُهُ جَهَنَّمُ خَالِدًا فِيهَا
وَغَضِبَ اللّٰهُ عَلَيْهِ وَلَعَنَهُ وَأَعَدَّ لَهُ عَذَابًا عَظِيمًا ○

*(అన్నిసా:94)*

ఒక విశ్వాసిని బుద్ధిపూర్వకముగా హతమార్చిన వానికి నరకమే ప్రతిఫలము. దాని యందతడు దీర్ఘ కాలముండును. అల్లాహ్‌కు అతడు అనిష్టుడు, అతనిని శపించెను. అతని కొరకు అతడు చాలా కఠిన శిక్షను సిద్ధపరచివున్నాడు.

**ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవిధేయత,**
**మసీహ్ మహ్ది తిరస్కరణే ముస్లిముల అనైక్యత,**
**బలహీనతకు ముఖ్యకారణము**

అశాంతిని కలిగించు, ఉద్రేకము రగిలించు ధార్మిక నాయకుల మాటలు విని నేడు వీరు ఒకరినొకరు చంపుకుంటున్నారు. ఈ సంక్షోభము అంతా వారి ద్వారానే సృష్టించబడింది. హత్యలు చేసి పుణ్యాన్ని పొంది

స్వర్గపు వారసులు అగుటకు విధ్వంసాలు, హత్యాకాండలు జరుగుచున్నాయి. కాని అల్లాహ్ ఇలాంటి వారిని తన శాపమునకు గురిచేసి నరకములో పడవేయునని తెలుపుచున్నాడు.

ఈ స్వర్గపు ఆశచూపే పాకిస్తాన్, బంగ్లాదేశ్ లేదా ఇతర దేశాలలో అహ్మదీయులను షహీద్ చేయుచున్నారు. తద్వారా నరకానికి వెళ్లే కార్యములు చేయించుచున్నారు. ముస్లిములు ఈ చర్యల వల్లనే ఇస్లాం శత్రువులు లాభాన్ని పొంది వారి శక్తిని నిర్వీర్యం చేయుచున్నారనే నేను తెలుప దలచినాను. కాని ముస్లిములు దీనిని గమనించుట లేదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆజ్ఞను విస్మరించినందుకే ఈ అవివేకము, అనైక్యత అని గుర్తించుట లేదు. ఇంకను మసీహ్, మహ్దీని తిరస్కరించుచున్నారు. ప్రతి ఒక్క అహ్మదీయుడు అల్లాహ్ తాలాతో దుఆ చేయాలని ఇంతకు ముందు కూడ తెలిపినాను. అల్లాహ్ వీరికి వివేకమును, గ్రహించు శక్తిని ప్రసాదించుగాక! మోసగాళ్లు, శత్రువుల చేతిలో వీరు ఆటబొమ్మలుగా మారి పరస్పరము చంపుకొని ఇస్లాంను అప్రతిష్ట పాలు చేయకుండు గాక!

ఇస్లాం శత్రువులు ముస్లిములను ఏదో విధంగా అవమానపరచి, అప్రతిష్ట పాలు చేయుటకు యత్నించినప్పుడు అహ్మదీయులకు బాధకలుగుతుంది. ఎందుకనగా వీరు మన ప్రియ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వర్గము వారమని లేదా వారి వర్గమునకు చెందిన వారని ప్రకటింతురు. ఈ తప్పుడు త్రోవ పట్టిన ముస్లిములలో అధికులు తమ అవివేకము మరియు పండితుల, నాయకుల ప్రకటనలలో పడి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుచున్నారు. వీటికి ఇస్లాంలో

ఎలాంటి స్థానము లేదు. అల్లాహ్ తాలా మన దుఆలను స్వీకరించుచు వీరు అటువంటి పండితుల బంధనముల నుండి రక్షించుగాక! వీరు ఇస్లాం నిజమైన బోధనలను అవగాహన చేసుకొని ఇస్లాంపై గల అభిమానపు ఆక్రోశములో తెలిసి తెలియక ఇస్లాం అప్రతిష్ట పాలగుటలో కారణమగుచున్నారు. అలా జరగకుండు గాక! అల్లాహ్ తాలా వీరికి సన్మార్గము చూపుగాక! ఎందుకనగా వీరి ఈ దుశ్చర్యల వలన ఇస్లాం శత్రువులకు ఇస్లాంను అభాసుపాలు చేయు అవకాశం లభించుచున్నది. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వ్యక్తిత్వంపై కూడ అసత్య ఆరోపణలు చేయు అవకాశం చిక్కుచున్నది.

కావున నేడు ఆరోపణలు అత్యధికంగా అగుచున్నందు వల్ల దుఆలే చేయవలసిన అవశ్యకత కలదు. ఎందుకనగా ఇస్లాం ప్రపంచం తమ తప్పిదముల వలన అత్యంత భయానక పరిస్థితులను ఎదుర్కొంటున్నది. మనలో ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రేమాభిమాలున్నచో వారి జాతికై అత్యధికంగా దుఆలు చేయవలెను. ఇటుగా అధిక దృష్టిసారించవలసి యున్నది.

## దుఆలు చేయు, శుభములు పొందుటకు సరియైన విధానము

మనము దుఆలు ఏ విధముగా చేయవలెనో నేడు నేను వివరించెదను. మన దుఆ చేయు విధి, విధానాలను కూడ ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారే నేర్పినారు. వీటి ద్వారానే మన సంస్కరణ సాధ్యమై, దుఆలు స్వీకరించబడు దృశ్యములను చూడగలుగుతాము.

ఒక హదీసులో ఇలా కలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ప్రవచించినారని హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) ఉల్లేఖించినారు. దుఆ భూమ్యాకాశముల మధ్య నిలుపబడుతుంది. మీరు మీ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పై దురూద్ పంపనంత వరకు అల్లాహ్ ఆస్థానమున ఆయా దుఆలు స్వీకరించబడవు.

*(తిర్మిజి కితాబుస్సలాత్ బాబ్ మా జాఅ ఫీ ఫజ్లుస్సలాతి అలన్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం)*

ఈ విషయాన్ని స్పష్టపరుస్తూ అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్ లో ఇలా తెలిపినారు.

إِنَّ اللَّهَ وَمَلَائِكَتَهُ يُصَلُّونَ عَلَى النَّبِيِّ يَا أَيُّهَا الَّذِينَ
آمَنُوا صَلُّوا عَلَيْهِ وَسَلِّمُوا تَسْلِيمًا ○

*(అల్ అహ్జాబ్ : 57)*

అనగా అల్లాహ్ అతని దైవదూతలు, నిశ్చయముగా సందేశహరునిపై దయానుగ్రహములు పంపుదురు. ఓ విశ్వాసులారా! మీరు కూడ అతనిపై దురూద్ తరచుగా, శాంతిని పంపుము.

పవిత్ర ఖుర్ఆన్‌లో అనేక ఆచిరంచవలసిన ఆజ్ఞలు కలవు. వాటిని ఆచరించిన ఫలితముగా అల్లాహ్ ప్రియులమై అతని వరములకు వారసులుగా నిర్ణయిచంబడుతాము. స్వర్గములోకి ప్రవేశిస్తాము. ఇక్కడ ఆజ్ఞ ఏమనగా! ఈ కార్యము అత్యంత ముఖ్యమైన, గొప్ప కార్యము. అల్లాహ్ తన దూతలను కూడ ఈ కార్యముపైనే నియమించినాడు. అల్లాహ్ స్వయముగా తన ప్రియ ప్రవక్త సల్లల్లాహు అలైహిస వలసల్లంపై దురూద్,

శాంతిని పంపుచున్నాడు. అందు వల్లనే ఈ కార్యము చేయుట వల్ల లేదా ఆచరించుట వల్ల అల్లాహ్ స్వయముగా చేయు కార్యమును చేసిన వారవుతారు. అల్లాహ్ ఆజ్ఞలపై నడిచినందుకే గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదించినచో అల్లాహ్ స్వయముగా చేయు కార్యములో భాగస్వాములైతే ఇంకెంత ప్రసాదించునో! స్వచ్ఛతతో పంపబడిన దురూద్ నిశ్చయముగా జాతి సంస్కరణకు కారణమవుతుంది, మన సంస్కరణకు తోడ్పడుతుంది. మన దుఆలు స్వీకార్హత పొందుటకు వారధి అవుతుంది. దజ్జాల్ ఉపద్రవము నుండి మనలను రక్షించుటకు తోడ్పడుతుంది.

హదీసులలో దురూద్ యొక్క అనేక లాభాలను గూర్చి తెలుపుట జరిగింది. ఒక ఉల్లేఖనములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు. నాపై దురూద్ పంపిన వారే ప్రళయ దినాన నాకు అత్యంత సమీపముగా ఉందురు.

*(తర్మిజి - కితాబుస్సలాత్ - బాబ్ మా జాఅ ఫీ ఫజ్లుస్సలాతి అన్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం)*

ఇంకను ఇలా సెలవిచ్చిరి.

ఏ వ్యక్తి అయితే నాపై హృదయ పూర్వకముగా దురూద్ పంపుతాడో వానిపై అల్లాహ్ తాలా పది మార్లు దురూద్ పంపుతాడు. వానికి పది స్థానముల (అధిక) స్థాయిని ప్రసాదించును. (పది పుణ్యములు పొందుపరచును) పది పాపాలను క్షమించును.

*(సునన్ నిసాయి కితాబుస్సహ్: బాబ్ అల్ఫజలు ఫిస్సలాతి అలన్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం)*

హృదయ పూర్వకముగా పంపవలెనను షరతు కలదు. దుఆలు

చేయు లేక చేయించు అనేక మంది ఇలా వ్రాస్తున్నారేమనగా! మేము చాలా దుఆలు చేయుచున్నాము. చాలా చాలా దుఆలు చేయుచున్నాము, కాని మీరు కూడ దుఆ చేయుము. దురూద్ పఠిస్తున్నాము అయినను చాలా కాలం నుండి మా దుఆలు స్వీకరించబుడట లేదు. దురూద్ ఏ విధముగా పంపవలెనో మనకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మే తెలిపినారు. صَادِقًا مِّنْ نَّفْسِهٖ స్వచ్ఛతతో పంపవలెనో మనకు తెలిపినారు. దురూద్ పంపుచు ప్రతి ఒక్కరు తమ హృదయాలను పరిరక్షించుకొనుము. తమ ఆత్మమను పరిశీలించుకొనుము. ఇందులో ప్రపంచ కోరికలు ఎన్ని కలవో, ఎంత హృదయపూర్వకంగా దురూద్ పంపుచున్నామో గమనించుము.

ఈ విషయాన్ని గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపినారు.

"స్థిరత్వాన్ని పొందుటకు దురూద్ షరీఫ్ ఒక గొప్ప సాధనము. సాంప్రదాయబద్ధంగా లేక అలవాటు ప్రకారం కాక ప్రవక్త రసూలుల్లాహ్ ఔన్నత్యము, ఉపకారమును గుర్తించుచు వారి ఉన్నత స్థానముల, స్థాయిల అభివృద్ధికై, వారి సఫలీకృతమునకై అత్యధికంగా దురూద్ పఠించుము. దీని ఫలితముగా దుఆలు స్వీకరించబడు తీయని, రుచికరమైన ఫలములు మీకు లభించును."

దురూద్ పంపు విధానములివి.

మరల వారిట్లనిరి.

"(ఓ ప్రజలారా!) దయామయ దేవుని, కారుణ్యమూర్తి లక్షణముల స్వరూపి అయిన ఈ ఉపకార ప్రవక్త సల్లంపై దురూద్ పంపుము.

ఎందుకనగా ఉపకారానికి బదులు ఉపకారమే. వారి సల్లం ఉపకారముల స్పృహ లేని హృదయములో విశ్వాసము లేనట్లే లేదా నాశనమగు స్థితిలో అవిశ్వాసము కలదు. ఓ అల్లాహ్! ఈ నిరక్ష్యరాసులైన రసూల్, ప్రవక్తపై దురూద్ పంపుము. వీరే ప్రథమ (కాలం) వారిని తృప్తి పరచినట్లే చివరి (కాలం) వారిని కూడ తన పానీయం ద్వారా తృప్తి పరచినాడు. వారిని తన రూపంలో రూపంగా మార్చినారు. వారిని పవిత్రులలో చేర్చినాడు".

*(ఈజాజుల్ మసీహ్ అరబి నుండి అనువాదము-*
*రూహాని ఖజాయిన్ సంపుటి 18 పుట 5-6)*

ఈ విధముగా ప్రత్యేక శ్రద్ధతో దురూద్ పంపినప్పుడు ఒక సామూహికత పెంపొందిన దురూదే తన ప్రభావాన్ని చూపుచుంది. దురూద్ ప్రభావము చూపుట లేదను వారు ఈ హదీసు మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వాఖ్యలను గమనించాలి. దురూద్ పంపుటలో ఎన్నడు విసుగు చెందని తన అంతరాత్మను పరీక్షించుకోవాలి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు సెలవిచ్చిరి. నాపై దురూద్ పంపనివారు లోభులు. పిసినారులు. అట్టివారు లోభితనము వలన పాపాత్ములుగా పరిగణించబడుటయే కాక అల్లాహ్ అనుగ్రహములకు దూరమవుచున్నారు. ఎలా అనగా! ఒక్క సారి దురూద్ పంపిన వారిపై అల్లాహ్ పది సార్లు దురూద్ పంపును.

*(జలావుల్ ఇఫ్‌హామ్ పుట 327 ప్రచురణ 1897 అమృత్సర్)*

అల్లాహ్ శాంతిని పొందు కార్యమునే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు సైతం మిగిలిన దుఆలన్నిటి కంటే కేవలం దురూద్ మాత్రమే పంపినారు.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఉల్లేఖములో ఇట్లు సెలవిచ్చిరి. ఒక వ్యక్తి వద్ద నా ప్రాస్తవన వచ్చినప్పుడు నాపై దురూద్ పంపని వాడు దుష్టస్వభావి, విశ్వాసఘాతకుడు.

*(జలావుల్ ఇఫ్‌హామ్ పుట 327 ప్రచురణ 1897 అమృత్సర్)*

హజ్రత్ అబూమకర్ సిద్ధీఖ్ రజియల్లాహు తాలా అన్‌హు ఇట్లనిరి. "ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్ పంపుట ఇద్దరు బానిసలను విముక్తిని కల్పించుట కంటే ఉత్తమమైనది. వారి సల్లం ఆశ్రయమును పొందుట అల్లాహ్ మార్గములో ప్రాణాన్ని అర్పించుట లేదా పవిత్ర యుద్ధము చేయుట కంటే మేలైనది".

*(తఫ్సీర్ దుర్రె మన్సూర్- తారీఖ్ ఖతీబ్ ఈ తర్ఘీబ్ ఇస్ఫహాని సౌజన్యముతో -దురూద్ షరీఫ్ పుట 160)*

అర్థంలేని జిహాద్ మరియు ఇతరులతో యుద్ధములు కూడ జరుగుచున్నవి. పరస్పరం ఒకరినొకరు చంపుకుంటున్నారు. నిరక్షరాస్యులు, అజ్ఞాన ముస్లిముల మనోభావాలను రెచ్చగొట్టి వీరికి మీరు తప్పుడు దిశా నిర్దేశం చేస్తున్నారే, ఇదేనా ఇస్లాం ? అని ఈ ఉలమాలను ప్రశ్నించుము. ఇస్లాం బోధనలు ఏమనగా ? ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి అసభ్య, అసంబద్ధ వాఖ్యలు విన్నప్పుడు వారి ఉపకారాలను వివరించుము. వారిపై దురూద్ పంపుము. మీ జిహాద్ కంటే ఇది ఉత్తమమైనది. దుఆలలో, దురూద్ పఠించుటలో గడుపుట ప్రాణాన్ని అర్పించుట కంటే శ్రేష్టమైనది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ కాలములో దీని ఆవశ్యకత మరింత కలదు. విద్వాంసానాకి దిగకుండా దుఆలలో,

దురూద్ పంపుట పట్ల శ్రద్ధ చూపుము. స్వీయ సంస్కరణకు కృషి చేయాలి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై మనము ఎంత ప్రేమాభిమానాన్ని కలిగి యున్నామో తమ తమ ఆత్మలను పరిశీలించుకొనుము. కొన్ని వర్గముల స్వలాభమునకై మన ఆవేశాన్ని ఆసరాగా తీసుకొనుట లేదు కదా ? అని గమనించాలి.

మన స్సంస్కరణ పట్ల శ్రద్ధ చూపుచూనే అల్లాహ్, ప్రవక్త సల్లం ఇష్టకరమైన మార్గాన్నే పంచుకొనమని, తప్పుడు విధానాలకు తావు ఇవ్వకుండానే మన సమాజములో గల ముస్లిములకు అర్థమయ్యేలా వివరించుము. ఆ మార్గాలు ఏమనగా! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపిరి. నా ఆమోదముతో మీరు స్వర్గములో ప్రవేశించదలచినచో నాపై దురూద్ పంపుము.

ఒక ఉల్లేఖములో ఇట్లు గలదు.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రజియల్లాహు అన్హు తెలిపిరి. "నాపై దురూద్ పంపని వ్యక్తికి ఏ ధర్మము లేదు".

*(జలావుల్ ఇఫ్హామ్ - ముహమ్మద్ బిన్ హమ్దాన్*
*మరూజి సౌజన్యముతో)*

మరో సందర్భమున వారిట్లనిరి.

"అల్లాహ్‌ను అధికముగా స్మరించుచు నాపై దురూద్ పంపుట ఇబ్బందులను దూరము చేయును".

*(జలావుల్ ఇఫ్హామ్ - ఫస్లుల్ ముక్తినుస్సాదిస్ వల్ ఈష్రూన మిన్*
*మవాతినిస్సలాతి అలైహి సల్లల్లాహు అలైహి వసల్లం)*

ఆహారపు, స్థితిగతుల దారిద్ర్యం కలదు. పాశ్చాత్య (దేశాలు) తమ కొరకు ఒక విధానాలను మరియు ముస్లిముల కొరకు మరోరకమైన విధానాలను పాటించుచున్నాయి. నేడు ముస్లిములు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు పరిష్కారమేమనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అత్యధికముగా దురూద్ పంపుచూ, దురూద్ పఠించుటలో అల్లాహ్ ఏ శుభములనైతే జతపర్చినాడో వాటిని పొందవలెను.

ఒక ఉల్లేఖములో ఇట్లు కలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరని హజ్రత్ అనస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించినారు. ఒక్క రోజులో వెయ్యి సార్లు నాపై దురూద్ పంపిన వ్యక్తి ఈ జీవితములోనే స్వర్గములోని తన స్థానాన్ని తిలకించును".

*(జలావుల్ ఇఫ్హామ్ - ఇబ్నుల్ ఖాజి, కితాబుస్సలాత్ అలన్నబియ్య సల్లల్లాహు అలైహి వసల్లం సౌజన్యము)*

దురూద్ శుభములు ఈ ప్రపంచాన్ని కూడ స్వర్గముగా మార్చగలవు. ఈ పుణ్య కార్యములు, పవిత్ర పరివర్తనాలే ఈ ప్రపంచాన్ని స్వర్గములా మార్చుటయే గాక పరలోకములోను స్వర్గపు వారసులను చేస్తుంది.

నేను హజ్రత్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినట్లు నేను విన్నానని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ బనిల్ ఆస్ (రజి) ఇలా ఉల్లేఖించినారు.

"ముఅజ్జిన్ అజాన్ ఇచ్చినప్పుడు మీరు విన్నచో మీరు కూడ అతని పలుకు ఆయా పదాలనే ఉచ్చరించుము. నాపై దురూద్ పంపుము. నాపై దురూద్ పంపిన వ్యక్తిపై అల్లాహ్ పదిరెట్లు కరుణను చూపును. అల్లాహ్‌తో నాకు మధ్యవర్తిత్వాన్ని అర్థించుము. ఇది స్వర్గపు స్థాయిలలో ఒక ఉన్నత

స్థానము. దీనిని అల్లాహ్ తన ఒక ప్రియ దాసునికి ఇచ్చును. అది నేనే అని భావించుచున్నాను. అల్లాహ్‌తో నాకు మధ్యవర్తిత్వాన్ని అర్థించిన వారికి సిఫారసు ధర్మబద్ధమగును".

*(సహీ ముస్లిం - కితాబుస్సలాత్ బాబ్ ఇస్తిజాబుల్ ఖౌల్ మిస్ల ఖౌలిల్ ముఅజ్జిని లిమన్ సమిఅహు సుమ్మ యుసల్లి అలన్నిబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం)*

ప్రతి అహ్మది అజాన్ తరువాతి దుఆను కంఠస్తం చేసి పఠించవలెను. దురూద్ విశిష్టత, దాని లాభాలు విశదమైనాయి. కాని దురూద్ ఏ విధముగా పంపవలెనని ప్రశ్నించువారు కూడ యున్నారు. చాలా మంది అనేక రకాల దురూద్‌లను సృష్టించినారు. అయితే దీనిని గూర్చి ఒక హదీసు కూడ గలదు.

హజ్రత్ కాబ్ ఉజ్రహ్ రజియల్లాహు అన్‌హు ఇట్లు తెలిపిరి. మేము ఇట్లంటిమి. ఓ అల్లాహ్ ప్రవక్తా! మీపై సలాం (శాంతిని) పంపుట మాకు తెలుసుగాని మీపై దురూద్ ఎలా పంపవలెను. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّعَلٰى اٰلِ مُحَمَّدٍ كَمَا صَلَّيْتَ عَلٰى اِبْرَاهِيْمَ اِنَّكَ حَمِيْدٌ مَّجِيْدٌ۔ وَبَارِكْ عَلٰى مُحَمَّدٍ وَّعَلٰى آلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلٰى اِبْرَاهِيْمَ اِنَّكَ حَمِيْدٌ مَّجِيْدٌ۔

*(సహీ తిర్మిజి - అబ్వాబుల్ విత్ర్ బాబ్ మాజాఅ ఫీ సిఫతిస్సలాతి అలన్నబియ్యి సల్లల్లాహు అలైహి వసల్లం)*

నమాజ్‌లో గల దురూద్ మరింత వివరముగా గలదు.

దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒకరికి వ్రాయుచు ఇట్లు వ్రాసిరి.

"మీరు నమాజ్ తహజ్జుద్ మరియు ఇతర సంస్కరణలలో నిమగ్నమగుము. తహజ్జుద్‌లో చాలా శుభములు కలవు. పనికి మాలిన తనం మంచిది కాదు. పనికి మాలని వాడు మరియు విశ్రాంతి ప్రియుడు ఎలాంటి ఫలితాన్ని పొందలేడు". అల్లాహ్ ఈ విధముగా నుడివెను.

وَالَّذِينَ جَاهَدُوا فِينَا لَنَهْدِيَنَّهُمْ سُبُلَنَا وَإِنَّ اللَّهَ لَمَعَ الْمُحْسِنِينَ۔

*(అల్ అన్కబూత్:70)*

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నోరు నుండి జాలువారిని దురూద్ షరీఫే ఉత్తమమైనది. అదేమనగా

اَللّٰھُمَّ صَلِّ عَلٰی مُحَمَّدٍ وَّعَلٰی اٰلِ مُحَمَّدٍ کَمَا صَلَّیْتَ عَلٰی اِبْرَاھِیْمَ وَعَلٰی آلِ اِبْرَاھِیْمَ اِنَّکَ حَمِیْدٌ مَّجِیْدٌ.

" اَللّٰھُمَّ بَارِکْ عَلٰی مُحَمَّدٍ وَّعَلٰی آلِ مُحَمَّدٍ کَمَا بَارَکْتَ عَلٰی اِبْرَاھِیْمَ وَعَلٰی آلِ اِبْرَاھِیْمَ اِنَّکَ حَمِیْدٌ مَّجِیْدٌ.

మరల ఇట్లనిరి.

పవిత్రుల నోటి నుండి వెలువడిన పదాలలో కొంతైనా శుభములు

యుండును. అలాంటి పవిత్రుల నాయకులు, ప్రవక్తల అధిపతి నోటి నుండి వెలువడిన వాక్కులలో ఎన్ని శుభములు యుండునో ఊహించు కోవచ్చును. ఈ దురూద్ షరీఫే మిగతా దురూద్‌లన్నిటిలో అత్యంత శుభప్రదమైనది".

(వివిధ దురూద్ షరీఫ్‌లు గలవు. వాటన్నింటిలో ఈ దురూద్ షరీఫే ఉత్తమమైనది.) "నేను సైతం దీనినే పఠిస్తాను. నిర్ణీత సంఖ్యను పాఠించవలసిన అవసరము లేదు. ప్రేమాభిమానం, స్వచ్ఛత, శోకము మరియు విధేయతతో పఠించవలెను. చంచల స్వభావం, పావశ్యపు భావము జనియించి హృదయము సంతృప్తి పొందు వరకు తప్పక (దురూద్) పఠించుము".

*(మక్తూబాతె అహ్మదియ్య - సంపుటి 1 పుట 17-18)*

నేను చెప్పినట్లు మనము నమాజ్‌లో చదివేది ఇదే దురూద్. అధికముగా దీనినే చదువవలెను. సంఖ్యను పట్టించుకోకూడదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సూచించిరి.

హదీస్‌లో తెలిపినట్లు ఒక వెయ్యి సార్లు అనగా! ఎక్కువలో ఎక్కువ అని అర్థము. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కొందరికి సంఖ్యలలో తెలిపినారు. కొందరికి 700 వందల సార్లు మరి కొందరికి 1100 వందల సార్లు పఠించమని తెలిపినారు. వ్యక్తి యొక్క వికాసాన్ని బట్టి ఈ ఆజ్ఞలు మారుచుంటాయి. కావున మనమంతా ఈ దురూద్ షరీఫ్‌ను పఠించవలెను. అందు వల్లనే హజ్రత్ మసీహ్ అలైహిస్సలాతు వస్సలాం గారి దైవవాణిని కూడ ఖిలాఫత్ జూబ్లి దుఆలలో చేర్చినాను.

سُبْحَانَ اللّٰہِ وَبِحَمْدِہٖ سُبْحَانَ اللّٰہِ الْعَظِیْمِ ۔ اَللّٰھُمَّ صَلِّ عَلٰی مُحَمَّدٍ وَّعَلٰی اٰلِ مُحَمَّدٍ

ఇదే కాదు నేను దురూద్ షరీఫ్‌ను పూర్తిగా పఠించమని తెలిపినాను. కావున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పఠించిన అసలైన దురూద్ షరీఫ్‌నే మనము మన దుఆలలో పఠించవలెను. కాని అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వాక్యములను గుర్తుంచుకొని ఒక ప్రత్యేక స్థితి వచ్చే వరకు పఠించవలెను. అలా అయిననప్పుడే అల్లాహ్ వరములకు వారసులము అవుతాము.

## దుఆలతోనే విజయములు లభించును

ఇది కడపటి వారి కాలము. ఇందులోనే ఇస్లాంకు విజయాలు అభించును. ఈ విజయములు ఖడ్గములు లేదా తుపాకుల లేదా తోపుల మరియు తూటాలతో ప్రాప్తించవని మనందరికి తెలుసు. ఇందు ముఖ్య ఆయుధము దుఆయే యుండును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు లభించిన నిదర్శనముల, సంకేతముల అస్త్రముతోనే ఇన్షాఅల్లాహ్ ఇస్లాం విజయం సాధించును. అల్లాహ్ సామీప్యత, శుభములు పొందుటకు, దుఆలు స్వీకరించబడుటకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్ పంపమని అల్లాహ్ తెలిపినారు. ఇవన్ని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దురూద్ పంపనిదే సాధ్యము కావని వివిధ సూక్తులలో, హదీసులలో తెలుపుటను గమనించినాము. హజ్రత్ మసీహ్

మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కూడ తనకు ఈ స్థాయి దురూద్‌తోనే లభించినదని తెలిపిరి. రాబోవు విజయములతోను దీనికి ప్రత్యేక సంబంధం కలదు. అల్లాహ్ తాలా తమను మసీహ్ మహ్దిగా చూసిన స్థాయిని గూర్చి ఒక దైవ వాణిని ప్రస్తావించుచు ఇట్లు తెలిపిరి".

అనంతరం ఈ దైవవాణి అందినది.

صَلِّ عَلٰى مُحَمَّدٍ وَّ عَلٰى اٰلِ مُحَمَّدٍ سَيِّدِ وُلْدِ اٰدَمَ وَخَاتَمَ النَّبِيِّيْنَ۔

అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి కుటుంబంపై దురూద్ పంపుము. వారే ఆదం పుత్రుల నాయకులైన, ఖతామున్నబియ్యాన్. తనకు లభించిన ఉన్నత స్థానము, గౌరవము దీని వల్లనే, ఆ ప్రేమ ఫలితమే. సుబ్‌హానల్లాహ్ అల్లాహ్ ఆస్థానములో విశ్వనాయకునికి ఎంతటి ఔన్నత్యము కలదు . ఎంతటి సామీప్యత కలదు. వారి ప్రేమ కూడ అల్లాహ్ ప్రేమ అగును. వారి విధేయునికి ప్రపంచమంతా విధేయత చూపును". ఇక్కడ మరో విషయం కూడ నాకు జ్ఞాపకం వచ్చింది. అదేమనగా! ఒక రాత్రి నేను అత్యధికముగా దురూద్ పఠించగా నా హృదయు ప్రాణము దానితో నిండెను. ఆ రాత్రి స్వప్నములో ఇట్లు చూచితిని. దైవ కాంతివంతపు మష్కలను దైవదూతలు నా ఇంట్లోకి తెచ్చి ఒకరు ఇలా అనిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు నీవు పంపిన శుభములే ఇవి.

మరొక సంఘటన కూడ గుర్తుకు వచ్చినది. ఒక మారు దైవవాణి అందినది. దాని అర్థమేమనగా! దైవదూతలు వైరములో కలరు. ధర్మ పునరుజ్జీవానికి దేవుడు ఉత్సాహంలో యున్నాడు. కాని వారిపై పునరుజ్జీవాన్ని ఇచ్చేవారెవరో తెలియ లేదు. అందుచే వారిలో విభేదాలు

కలవు. ఇందులోనే ప్రజలు ఒక జీవింపజేయువాడిని వెతుకుటను చూచితిని. ఇలా ఒక వ్యక్తి నా ముందుకు వచ్చి ఇట్లనిరి. "هٰذَا رَجُلٌ يُّحِبُّ رَسُوْلَ اللهِ అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఈ వ్యక్తి అమితంగా అభిమానిస్తున్నాడు. ప్రవక్తను ప్రేమించటమే ఈ పదవికి ముఖ్య షరతు అది వీరిలో కలదు".

"రసూల్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి కుటుంబంపై దురూద్ పంపు అను దైవవాణిలో ఈ రహస్యమే కలదు. దైవ కాంతుల అనుగ్రహములోనూ వారి కుటుంబీకులపై ప్రేమకు గొప్ప స్థానము కలదు. ఎవరినైతే అల్లాహ్ ఎన్నుకుంటాడో వారు వీరిని పవిత్రుల, పరిశుద్ధుల వారసులుగా దర్శిస్తారు. సర్వ వివేక, విజ్ఞానములకు వీరి వారసలవుతారు".
*(బరాహీనె అహ్మదియ్య నం. 3- హాషియ దర్ హాషియా రూహాని ఖజాయిన్ సంపుటి 1 పుట 597, 598)*

## ఇస్లాం పునర్వైభవమునకు మసీహ్ మౌవూద్ (అ) జామఅత్‌లో చేరి ప్రయత్నించవలెను

ఈ రోజు ధర్మ పునరుద్ధరణకు, ఇస్లాం పోగొట్టుకొనిన వైభవమును తిరిగి స్థాపించుటకు, ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను రక్షించుటకు, అల్లాహ్ నియమించిన ధైర్యవంతునినుసరించి, అల్లాహ్ అతనికి బోధించి గట్టి నిదర్శనములను, అతని బోధలను పాటించుట వలన ఇస్లాం, ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకము సంపూర్ణ వైభవముగా ప్రకాశించుచు ప్రపంచములో ఉన్నత స్థానములో నిలుచును.

**ఇన్‌షాఅల్లాహ్** రెపరెపలాడు చుండును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ కాలపు ప్రాముఖ్యతను వివరించుచు లోకులను సంబోధించిన సంక్షిప్త రూపమిది. ఈ రోజులలో ఇస్లాం ఆపదలలో చిక్కుకొనియున్నది. అందుకే దాని వైభవమును పునరుద్ధరించుటకు ఒక జమాఅత్ ను స్థాపించెను. అందువలన ముస్లింలను ఇట్లు సంబోధించెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై నలువైపుల నుండి దాడులు జరుగుచున్నప్పుడు కూడ అల్లాహ్ వారి గౌరవమును కాపాడుటకు సంసిద్ధుడు కాడా ? అతడు దురూద్ పంపును. మొండితనమును వీడి గాఢముగా ఆలోచించుము.

మొత్తము పాఠము ఈ క్రింది విధముగా నున్నది.

“అల్లాహ్ ఈ కష్టకాలములో కేవలము తమ అనుగ్రహము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్పదనమును చాటుటకు సంకల్పించి గుప్తముగా ఇస్లాం సహాయ ఏర్పాట్లు చేసి ఒక జమాఅత్‌ను స్థాపించెను. ఇస్లాం కొరకు బాధపడువారిని, దాని గౌరవ, మర్యాదలు హృదయాలలో నున్న వారిని నేనడగదలచినదేమనగా ఈ కాలము నందు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అన్యాయముగా, దౌర్జన్యముగా అవమానపరచి, పవిత్ర ఖురాన్ ను కించపరచినట్టి కాలము మరేదైనా సంభవించినదా ? తెలుపగలరు. విశ్వాసుల స్థితిగతులు చూచి చాలా దుఃఖము, విచారము కలుగును. కొన్ని సమయాలలో వారిలో ఈ అవమానమును గుర్తించు జ్ఞానము కూడలేనిది చూచి బాధతో కృంగిపోయెదను. అల్లాహ్ వద్ద ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవము ఎంత మాత్రము లేకుండెనా ? ఇంత పెద్ద ఎత్తున అన్యాయము,

దౌర్జన్యము జరిగినప్పటికి అతడు తమ దూతలను పంపి ఇస్లాం వ్యతిరేకుల నోళ్ళను మూసి వేసి వారి (స.అ.స) వైభవమును, పవిత్రతను ప్రపంచములో వ్యాపింప జేయకుండెనా? స్వయముగా అల్లాహ్, అతని దూతలు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్ పంపుదురు. మరి ఇట్టి అవమాన సమయమున ఈ అనుగ్రహము బహిర్గతమగుట ఎంతో ఆవశ్యకమైనది. అల్లాహ్ దీని ప్రకటన ఈ పరపంర రూపములో చేసెను.

*(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 8,9, ఎడీషన్ క్రీ.శ. 2003)*

ఈ వాక్యమును చూడుము. తమను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో సంబంధమేర్పరచుకున్న జమాఅతె అహ్మదీయ్యపై చాలా పెద్ద బాధ్యత పడును.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకముగా ఒక అవమానకరమైన తుఫాన్ చెలరేగినపుడు నిశ్చయముగా అల్లాహ్ దూతలు వారి (స.అ.స) పై దురూద్ పంపుదురు, పంపుచుందురు, పంపుచున్నారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యప్రియుడైన ఈ కాలపు ఇమామ్ వర్గములో చేరియున్న మనము కూడ ప్రార్థనలను దురూద్‌గా మలపి నిశ్చల హృదయముతో వాతావరణ అణువు అణువు ప్రకాశించునట్లు చేసి మన మొత్తము ప్రార్థనలు ఈ దురూద్ ద్వారా అల్లాహ్ ఆస్థానములో చేరి అంగీకార యోగ్యత పొందునట్లు చేయుట మన కార్యము, ధర్మము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మన ప్రేమానురాగాలుండునట్లు వారి (స.అ.స) కుటుంబముతో యుండవలెను. అల్లాహ్ ఈ వార్తాహరుడు శాంతి భద్రతలు ప్రేమానురాగాలు మరల ప్రపంచములో పుట్టించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయిని ఉన్నత స్థానమునకు

చేర్చుచున్న ఈ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక పుత్రునిని గుర్తించి అతని వర్గములో చేరునట్లు అల్లాహ్ ముస్లిం సమాజమునకు అల్లాహ్ గ్రహణశక్తి, తెలివి నొసంగుగాక! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో సంబంధమేర్పరచినప్పటికి పదనాలుగు సంవత్సరముల తరువాత కూడ జరుగుచున్న ఈ ముహర్రం నెలలోనే ఈ భూభాగములోనే మరల ముస్లిం, ముస్లిం రక్తమును ప్రవహింప జేయుచున్నది, మరల చూడుము. ఏ మాత్రము గుణపాఠము పొందక ఇప్పటి వరకు రక్తము ప్రవహింప జేయుచు పోవుచున్నారు. అల్లాహ్ వీరికి తెలివి నొసంగుగాక! ఈ కార్యమును వదిలి తమ హృదయాలలో అల్లాహ్ భయమును పుట్టించి ఇస్లాం నిజమైన బోధను అమలు చేయు వారిగా అల్లాహ్ వీరికి జ్ఞానము నొసంగుగాక ! వీరు చేయుచున్న దంతయు కాలపు ఇమామ్‌ను గుర్తించనందులకు జరుగుచున్నది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను నిరాకరించుట వలన జరుగుచున్నది.

ఈ కాలపు ఇమామ్‌ను గుర్తించి స్వీకరించిన ప్రతి అహ్మదీ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమ వలన పుట్టు ఉత్సాహముతో తమ కొరకు ఇతర ముస్లింల కొరకు కూడ అల్లాహ్ ముస్లిం సమాజమును వినాశనము నుండి రక్షించుటకు చాలా చాలా దురూద్, ప్రార్థనలు చేయు బాధ్యత చాలా గొప్ప బాధ్యత ప్రతి అహ్మదీ పై గలదు.

మనము ముస్లిం సమాజము కొరకు చాలా చాలా ప్రార్థనలు చేయవలెనని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమ కోరును, వ్యతిరేకుల అభిప్రాయాలు కూడ సరియైనవి కావు. ఇంకను ఏ ఏ కష్టనష్టములు, పరీక్షలను ముస్లింలు ఎదుర్కొన వలసి యున్నదో, వీరికి

వ్యతిరేకముగా ఏ ఏ ప్రణాళికలు చేయబడుచున్నవో తెలియదు. అల్లాహ్ అనుగ్రహించు గాక!

అల్లాహ్ మమ్ములను సదా సక్రమ మార్గములో నడుపుగాక! అతడు మమ్ములను ఈ కాలపు ఇమామ్‌ను విశ్వసించు భాగ్యము కల్పించినందులకు మనము అతనికి కృతజ్ఞతలు తెలుపుట ఎంతో అవసరము. అతనిని విశ్వసించిన తరువాత (స్థిరత్వము) అతని విధులు నిర్వహించు భాగ్యము నొసంగుగాక! సదా తాను సమ్మతించు మార్గములపై నడుచు వానిగా చేయు గాక!

☼ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై దురూద్ రద్దు, ఇస్లాం ఆజ్ఞలను మార్పు, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను, కాలాన్ని అంతము చేయువారని ఆరోపించుచు అత్యంత నిరాధారమైన నింద మోపుచున్నారు.

☼ అల్లాహ్ తాలా దయ వల్ల మాపై నిందలు మోపి ఆరోపించు వారి కంటే మాకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అత్యధిక ప్రేమ కలదు.

☼ డెన్మార్క్ పత్రికలలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అవమాకరమైన కార్టూన్‌ల ప్రచురణను గూర్చి అహ్మదియ్య జమాఅత్‌నకు విరుద్ధముగా ఝంగ్ దిన పత్రికలో అసత్య, అవాస్తమైన వార్తను దాష్టికముగా దౌర్జన్యముగా ప్రచురించిరి.

☼ అసత్య వార్తలను వ్యాపించు వారి పట్ల నేను "لَعۡنَةُ اللّٰهِ عَلَى الۡكَاذِبِيۡنَ అనగా అసత్యులపై అల్లాహ్ శాపము పడుగాక!" అని అందును. అల్లాహ్ తాలా ఈ దుస్వభావులను తన శిక్షకు నిదర్శనం చేయుగాక!

**జుమా ప్రసంగము దివి : 3 మార్చి 2006**
**మస్జిద్ బైతుల్ ఫుతూహ్-లండన్-ఇంగ్లాండ్**

أَشْهَدُ أَنْ لَّآ إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ . اَلرَّحْمٰنِ الرَّحِيْمِ . مٰلِكِ يَوْمِ الدِّيْنِ .
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ . اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ .
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ .

## ఝంగ్ పత్రిక లండన్ దౌష్ట్యముగా అహ్మదియ్యా జమాఅత్‌ను గూర్చి అసత్య, నిరాధారమైన వార్తను ప్రచురించినది

అహ్మదియ్యా జమాఅత్ విశ్వాసాలకు సంబంధం లేని వార్తలను లండన్ నుండి వెలువడే నిన్నటి ఝంగ్ వార్తా పత్రికలో ప్రచురించి, వారు తమ దుష్టత్వాన్ని ప్రదర్శించిరి. అది మా విశ్వాసాలకు విరుద్ధమే కాక ఏ విషయాన్ని ఇక్కడ ప్రస్తావించిరో అది కూడ అసత్యము, అవాస్తము. ఈ వార్త పాకిస్తాన్‌లోను ప్రచురితమై యుంటుంది. నిన్న కానిచో నేడు ప్రచురితమవుతుంది. ఎందుకనగా ఈ పత్రిక తన అమ్మకాలను పెంచుకొనుటకు అనైతిక చర్యలకు పాల్పడి అసత్య వార్తలను ప్రచురించుటను అలవర్చుకున్నారు. వీరి పాకిస్తాన్ ఎడీషన్‌లో మన గురించి నిత్యం విషం కక్కుతు అసత్యమాడు విషయము మనకు తెలుసు.

కొద్ది రోజుల క్రితం డెన్మార్క్ పత్రికలో వ్యర్థపు, నీచమైన చిత్రపటములు వేసినారు. ఇతరులు కూడ వేసినందు వల్ల ముస్లిములలో తీవ్రమైన బాధ, ఆక్రోశము రగులుటచే దీక్షలు చేస్తూ ర్యాలీలు తీస్తున్నారు. సరైన దిశా నిర్దేశం చేయువారు, ప్రవాహాన్ని అదుపు చేయు వారెవరు లేనప్పుడు ఇటువంటి ప్రతిస్పందనలే ప్రదర్శితమవుతాయి. ఎందుకనగా ముస్లిములు ఎలాంటి వారైనను నమాజ్ చేయు వారైనా, లేకున్నా సత్కార్యులు చేయువారైన కాకున్న, ప్రవక్తను అవమానపరచినప్పుడు చాలా ఉద్రేకాన్ని చూపుతారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ వార్తను గురువారం ప్రచురించుట, జుమా రోజు చాలా ప్రాంతాలలో ర్యాలీలు తీసి దీక్షలు చేసి అహ్మదీయులకు వ్యతిరేక వాతావరణాన్ని కల్పించ కృషి చేసిరి. ఇది అత్యంత హింసాయుత, సంక్షోభం సృష్టించి ఈ వార్తలతో అవివేక ముస్లిములను రెచ్చగొట్టి అహ్మదీయులను హింసించ తలచినారు. వీరు అహ్మదీయులకు విరుద్ధంగా అవివేక, అజ్ఞాన ముస్లిములను రెచ్చగొట్టు ఏ అవాకాశాన్ని విడిచిపెట్ట కూడదని ప్రయత్నింతురు.

ఈ వార్తను మనలో చాలా మంది చదివే యుంటారు. అందరు చదువవలెను. కనుక నేను ఈ వార్తను చదివి వినిపిస్తాను. ఈ వార్త కూపన్ హేగన్‌కు సంబంధించినది. వీరి రిపోర్టర్ డాక్టర్ జావేద్ కనూల్ గారిల్లు వ్రాసిరి. "తన పేరు వివరాలు బయటపెట్టకూడదన్న నిబంధనతో డెన్మార్క్ గూఢచార అధికారి ఒకరు కార్టూన్ల అంశంపై వ్యాఖ్యానించుచు ఝంగ్ వార్త పత్రికకు ఇట్లు తెలిపిరి. సెప్టెంబర్ 2005లో ఖాదియాన్ డెన్మార్క్ వార్షిక సభ జరగుచుండగా అందులో వారి ముఖ్య కేంద్ర అధికారులు పాల్గొన్నారు. వారి ప్రతినిధి బృందం ఒకటి డైనిష్ మంత్రిని

కలిసి జిహాద్ అంశంపై మాట్లాడుతు తామే నిజమైన ఇస్లాం బోధనలను విస్తరించుటలో అగ్రగాములమని తెలిపారని ఆ అధికారి అన్నారు. వారికి మేము ప్రత్యేకంగా తెలుపక పోయినప్పటికి ఇదే మా నినాదము. ఇది వాస్తవం కూడ.

మరల ఇలా వ్రాసినారు. "వీరి ప్రవక్త మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ (అ) జిహాదును రద్దు చేసిరి". కాని షరతులతో నిషేధించిరి.

మరల ఇలా వ్రాసినారు. "మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ (అల్లాహ్ క్షమించుగాక!) ఇస్లాం ఆజ్ఞలను మార్చినారు. ఇది ఖచ్చితంగా నింద, ఆరోపణే. (ఇంకా వీరి దౌష్టత్యం చూడండి) ఎందు వలననగా "ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనల, కాలము అంతమైనది".

అల్లాహ్ క్షమించుగాక! పత్రిక వారు వ్రాస్తున్నారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుయాయులు కేవలం సౌదీ అరేబియాలో మాత్రమే కలరని ఖాదియానీలు నమ్మబలుకుట వల్ల సెప్టెంబర్ 30వ తేదీన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల జిహాద్‌నకు సంబంధించి 12 చిత్ర పటములను డైనిష్ పత్రిక ప్రచురించింది. సౌదీ అరేబియా యొక్క ఏ ఇస్లాం దేశము జనవరి ప్రారంభం వరకు కూడ తమ నిరసనలను తెలుపక పోవుట వల్ల ఖాదియానీల మాటలు నిజమేనని తాము నమ్మినామని ఆ డైనిష్ ఉత్తరాధికారి అన్నారు. O.I.C. (ముస్లిం దేశముల సమాఖ్య) మౌనం కూడ మన నమ్మకాన్ని పెంచింది. ఈ ఉన్నతాధికారి మా ప్రతినిధికి ఆ సమావేశపు వీడియో టేపు కూడ వినిపించిరి. అది డైనిష్, ఉర్దు, ఆంగ్ల భాషలలో సంభాషణ కలదు.

*(రోజ్‌నామా ఝంగ్ లండన్ - 2 మార్చి 2006 పుట 1-3)*

అనగా మూడు భాషలలోనూ (సంభాషించినట్లు) తెలిపిరి.

అసత్యమునకు నిలకడ యుండదనునట్లు ఇది చాలా నిరాధారమైన వార్త. డాక్టర్ జావేద్ కనూల్ ఝంగ్ పత్రిక ముఖ్య ప్రతనిధి కావచ్చు. మొదట వీరు డెన్మార్క్‌లో యున్నారనుకున్నాము. కాని ఇటలీలో యున్నారని తెలిసినది. అక్కడి నుండే ఝంగ్ పత్రికకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరు చట్టపరంగా డెన్మార్క్ గూర్చి ఈ వార్తను ఏ పత్రికలోను ఇవ్వలేరని నాకు తెలిసింది.

మొదటి విషయమేమనగా! సెప్టెంబర్‌లో జమాఅత్ సభ జరిగిందని వ్రాసినారు. (లేదా నినదించినారు) కాని అహ్మదియ్య జమాఅత్ జల్సా గత సంవత్సరం సెప్టెంబర్‌లో అక్కడ జరగనే లేదు. నేను వెళ్లినందు వల్ల సెకండే న్యూయెన్ దేశాల జల్సా స్వీడన్‌లో ఉమ్మడిగా జరిగింది. మేమేమి మాట్లాడినామో ఎమ్.టి.ఏ ద్వారా అందరు విన్నారు.

డెన్మార్క్‌కు నేను వెళ్లినందున ఒక హొటల్‌లో జరిగిన వేడుకలో (Reception) పత్రిక ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, ఇతర విజ్ఞులు, ప్రభుత్వ అధికారలు మరియు ఒక మంత్రి కూడ పాల్గొన్నారు. అక్కడ పవిత్ర ఖుర్ఆన్, హదీసు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గూర్చి, ఇస్లాం అందమైన మరియు శాంతి పూర్వక బోధనలను ప్రస్తావించినాము. ఎలాంటి దాపరికం లేకుండా అక్కడ అంతా బహిరంగంగానే జరిగింది. దానిని అక్కడి పత్రికలు ప్రచురించుటయే కాక టీ.విలోనూ ప్రసారం చేసినారు. నేను ఉపన్యసించినది, ఎమ్.టి.ఏలో ప్రసారం అయినది తప్ప ఎలాంటి రహస్య సమావేశం జరగలేదు. అప్పుడు ప్రసారం చేయనిచో ఇప్పుడు చూపిస్తాము.

నా ఉపన్యాసములో ఇటువంటి వారిని గూర్చే ప్రస్తావిస్తు ఇటువంటి కొద్ది మందే ఇస్లాంను అభాసుపాలు చేస్తున్నారే కాని ముస్లిములలో అత్యధికులు ఇటువంటి సంక్షోభాన్ని, ఉగ్రవాదాన్ని, జిహాద్‌ను ఇష్టపడరని తెలిపినాను. ఏదేమైనా మాపై నీచమైన ఆరోపణ చేసినారు. అత్యంత అసత్యుడు కూడ ఇలా వ్యాఖ్యానించడు నేడు ప్రతిది రికార్డ్ అవుతుందని గుర్తుంచుకోవాలి. వారి మాట ప్రకారం ఉర్దు, ఇంగ్లీషు, డైనిష్ భాషలలో వీడియోటేపు యున్నచో సత్యవంతుడైనచో ఆ టేపును చూపండి, మాకు ఇవ్వండి. మాట్లాడే వారెవరో స్పష్టమగును.

**ఈ అసత్య వార్తను వ్యాపించువారితో**

**ఇది ఖచ్చితముగా అబద్ధమని,**

**لَعۡنَۃُ اللّٰہِ عَلَی الۡکٰذِبِیۡنَ అంటున్నాము.**

మొదటగా ఈ అసత్య వార్తను వ్యాపించువారిలో ఇది ఖచ్చితముగా అబద్ధమని "అసత్యులపై అల్లాహ్ శాపము" అని అంటున్నారు. నీవు సత్యవంతుడివే అయితే సూటిగా ఇవే పదాలను పలుకుము. కాని అల్లాహ్‌పై అణువంత భీతి యున్నను వారు పలికిన అసత్యం వల్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆ క్రిందకు వీరు వచ్చారు. జమాఅత్‌నకు విరుద్ధముగా ఇటువంటి హేయమైన చర్యలు గతములోను జరిగినాయి. ఇప్పటికి జరుగుచూనే యున్నాయి. వీరు మనకు నష్టాన్ని కలిగించ చూసిన ప్రతి సారి అల్లాహ్ వారిని విఫలం చేసినాడు. అహ్మదియ్య జమాఅత్ పై గతం కంటే అధికంగా అనుగ్రహించి తన ప్రేమ వ్యక్తపరచినాడు.

## కార్టూన్లకు విరుద్ధముగా అహ్మదియ్య జమాఅత్ స్పందన, ప్రయత్నం

చిత్ర పటాల సంక్షోభం మొదలైన తర్వాత ఈ విషయంపై మొట్ట మొదట అహ్మదియ్య జమాఅతే స్పందించి, పత్రిక వారిని నిలువరించేందుకు కృషి చేసిందని నేను ముందే వివరించినాను. డిశంబర్, జనవరిలో మరోసారి ఆ పత్రికకు వ్రాయుచు మా అభిప్రాయాన్ని స్పష్టముగా తెలిపినాము. ఆ సమయంలో నేను ఖాదియాన్‌లో యున్నాను. మా ముబల్లిఘ్ కూడ ఆ పత్రికకు వ్రాసినారు. వారి ఇంటర్‌వ్యూ కూడ పత్రికలో ప్రచురించినారు. అహ్మదియ్య జమాఅత్ ప్రతిస్పందన తెలుపుచు పత్రిక వారు వీరు విధ్వంసానికి దిగకుండా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉన్నత ప్రవర్తనను తమ నడవడిక ద్వారా వ్యక్తపరుస్తారని వ్రాయుచు ఇంకను ఇట్లు పేర్కొన్నారు. అయితే ఈ చిత్రపటముల వల్ల వారికి బాధలకు గురికాలేదని కాదు. వాటి వల్ల వారి హృదయం కూడ గాయపడింది. ఈ బాధ వారిని చిత్రపటాలపై వ్యాసం వ్రాయుటకు ప్రేరేపించింది. దానినే డెన్మార్క్ పత్రికలో ప్రచురించినారు.

ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు గల ప్రేమ జమాఅత్‌లోను అభిమాన అగ్ని కలదు. అందువల్లనే యూరప్ క్రైస్తవం నుండి ఇస్లాం అహ్మదియ్యత్‌లో చేరిన యూరప్ వాసులు కూడ అదే ప్రేమ, అభిమానంతో నిండి యున్నారు.

ఒక డెన్మార్క్ అహ్మదీ ముస్లిం అబ్దుస్సలాం మెద్సన్ ఇంటర్‌వ్యూను Venster Bladet పత్రిక 16 ఫిబ్రవరి 2006న ప్రచురించింది. అది సుదీర్ఘమైన ఇంటర్‌వ్యూ. దాని కొంత భాగాన్ని వినిపిస్తాను.

అనువాదము: మెడ్సన్ గారు ఇలా వ్యాఖ్యానించారు. డెన్మార్క్ ప్రధాన మంత్రి ముస్లిం దేశాల రాయబారులతో మాట్లాడవలసింది. ఎందుకనగా ఈ చిత్ర పటములను చూచి ప్రజలు ఆగ్రహంతో యున్నారు. కావున ప్రధాన మంత్రి ముస్లిం దేశాల రాయబారులతో మాట్లాడి యుండినచో ఇది ఎంతటి ముఖ్య విషయమో, దీని ఫలితాలెలా యుంటాయో వారికి అర్థమయ్యేది. ఈ చిత్రపటముల ప్రచురణపై ఎలాంటి ప్రతిస్పందనైతే వ్యక్తమవుతుందని తాను భావించానో అదే జరుగుతున్నది. ఎందుకనగా నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి ముస్లింనకు జీవితపు ప్రతి విషయంలోను ఆదర్శ వంతులు. అలాంటి వారిని దూషించినప్పుడు ప్రతి ముస్లిం బాధపడుచు, విచారాన్ని వ్యక్తం చేయును.

అబ్దుస్సలాం గారు ఇంకను ఇట్లు వ్యాఖ్యానించిరి. ఈ చిత్ర పటముల ప్రచురణ వల్ల యూలన్డ్ పోస్టన్ పత్రికకు లభించినదేమిటి? ఇంకను ఇట్లు వ్రాసిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన, పవిత్ర రూపు రేఖలు ఎలా ఉన్నాయో స్పష్టంగా కలదు. కావున ఇది ఒక అవివేక చర్యని వారు వ్యాఖ్యానించిరి.

ఇంకను వారిట్లు పేర్కొనిరి. డెన్మార్క్‌లో దూషణ చట్టము కలదు. గతములో నేను దీని అవసరం లేదని వాధించేవాణ్ణి కాని ఈ సంక్షోభాన్ని అపుటకు, నివారించుటకు ఈ చట్టాన్ని అమలు (Apply) చేయుట అనివార్యము. ఇక ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ను దూషించుటకు అది అల్లాహ్‌కు సంబంధించిన విషయము అతడే శిక్షించునని వ్యాఖ్యానించిరి. ఒక యూరోపియన్ అహ్మదీ ముస్లిమునకు ఎంతటి దృఢ విశ్వాసం కలదో చూడుము.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల జరిగిన హేయమైన చర్యపై ఇది మా స్పందన లేదా నిరసన.

## ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అభిమానము

అల్లాహ్ దయ వల్ల మమ్ములను నిందించి, ఆరోపించే వారి కంటే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై లక్షల, కోట్ల రెట్లు అధిక ప్రేమ మాకు గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మాకు చూపిన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుందర బోధనల వల్లనే ఇదంతా మా హృదయాలలోను కలదు. దీనినే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అందంగా చూపినారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంది గొప్ప స్థానమని نَعُوْذُ بِاللّٰه ఏ అహ్మదీ భావించలేదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు గల అత్యధిక ప్రేమ వల్ల హస్సాన్ బిన్ సాబిత్ యొక్క ఈ పద్యాన్ని పఠించుచు వారు కంటతడి పెట్టుకునేవారు.

كُنْتَ السَّوَادَ لِنَاظِرِىْ فَعَمِىَ عَلَيْكَ النَّاظِرُ
مَنْ شَاءَ بَعْدَكَ فَلْيَمُتْ فَعَلَيْكَ كُنْتُ اُحَاذِرُ

*(దీవాన్ హస్సాన్ బిన్ సాబిత్ రజియల్లాహు అన్హు)*

అనగా నీవే నా కనుపాపవి. నీ మరణము వల్ల నా కనులు అంధకారమైనవి. నీ తరువాత ఎవరు మరణించినా సరే నాకు మాత్రం నీ మరణ భయమే యుండెను.

ఈ పద్యమును తాను వ్రాసియుంటే బాగుండునని హజ్రత్ మసీహ్

మౌవూద్ అలైహిస్సలాం అనేవారు. ఇటువంటి వ్యక్తిని గూర్చి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే గొప్ప వాడినని భావిస్తారనుట లేదా వారిని విశ్వసించే వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే గొప్ప, ఉన్నత స్థానమిస్తారనుట అత్యంత హేయమైన అపవాదము. ప్రతి క్షణం ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమతో నిండిన దృశ్యాలు వారిలో దర్శనమిచ్చును. ఒక చోట వారిట్లు తెల్పిరి.

اُس نور پر فدا ہوں اُس کا ہی میں ہوا ہوں

وہ ہے میں چیز کیا ہوں بس فیصلہ یہی ہے

అనగా ఆ జ్యోతిపైనే తన సర్వస్వాన్ని అంకితం చేస్తున్న వారిని గూర్చి نَعُوْذُ بِاللّٰه ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థానం ఇప్పుడు లేదని అనుట సమంజసం కాదు. మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని స్థానం గొప్పదని, హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని చివరి ప్రవక్త అను విషయము మా విశ్వాసము కానే కాదు. మీరు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై చిత్రపటములు ప్రచురించండి. అన్నారను వారిపై اِنَّا لِلّٰهِ وَاِنَّا اِلَيْهِ رَاجِعُوْنَ, لَعْنَةُ اللّٰهِ عَلَى الْكَاذِبِيْنَ పఠించుచున్నాము. చిత్ర పటములు మా ప్రోద్బలముతోనే ప్రచురించినారనుట, మా అనుమతికై ఎదురుచూసినారనుట చాలా దుస్సహాసము. ఆ పత్రిక పాఠకులు డెన్మార్క్‌లో చాలా తక్కువ. ఈ ఉర్దు పత్రిక వార్తనందించుచు ముందు వెనుక ఆలోచించాలి.

## ముస్లిం ప్రభుత్వములు స్వార్థ ముల్లాల, దుష్ట శక్తుల చక్రంలో చిక్కకూడదు

డెన్మార్క్ ప్రభుత్వం ఇంతటి అవివేకి కాకపోవచ్చు కాని ఈ వార్తను

వ్రాయు, ప్రచురించు వారు ఖచ్చితముగా అవివేకులను తలపిస్తున్నారు. వీరి హృదయాలలో దురుద్దేశం తప్ప మరేమి లేదు. ఇలా ముస్లిములను తప్పుదోవ పట్టించి, రెచ్చగొట్టుట ద్వారా ముస్లిముల దేశాలలో బంగ్లాదేశ్, పాకిస్తాన్, ఇండోనేషియాలలో ఎక్కడైతే అహ్మదియ్యత్‌నకు వ్యతిరేకత వుందో సంక్షోభం సృష్టించతలచారు. ఈ దేశాలలో కొందరు స్వార్థపరులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించడానికి పిలుపునిస్తారనుటలోను సందేహం లేదు. ఎందుకనగా అహ్మదీయులకు విరుద్ధంగా ప్రతి ఉద్యమం ప్రభుత్వ వ్యతిరేకత రూపు సంతరించు కొనుటను చూసినాము. అందుచే వీరు విజ్ఞతను ప్రదర్శించి స్వార్థ ఉలమాల వంచకుల చేతిలో మోస పోకూడదు. ఇక మా దృష్టిలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పద్యాన్ని పఠించుటతో స్పష్టమైనది. ప్రతి అహ్మదీ హృదయములో గల స్థానం స్వయముగా వారికి తెలుసు. ఈ విషయాన్ని గత ఖుత్బాలలోను ప్రస్థావించినాను. కార్టూన్లపై మనము విచారాన్ని వ్యక్తం చేసినాము. చేస్తూనే వున్నాము. ప్రపంచమంతా మా నిరసన వ్యాసాలు, పత్రికా ప్రకటనలు ప్రచురితమయ్యాయి. ఎవరినో బాధపెట్టడానికి లేదా ముస్లిములకు భయపడి ఇదంతా చేయలేదు. ఇదే మా విశ్వాసము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో సంబంధాన్ని తెంచుకున్నచో మా జీవితాలకై అర్థమే లేదు. ఈ విషయాన్ని స్పష్టం చేయుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొన్ని వ్యాఖ్యానాలను వినిపిస్తాను.

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం

## బోధనల సారాంశము

వారిట్లనిరి.

“لَا اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰہ యే మా ధర్మ సంక్షిప్త సారాంశము. హ్రజత్ సయ్యద్నా, మౌలానా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతమున్నబియ్యీన్ (సందేశహరుల ముద్ర), ఖైరుల్ ముర్సిలీన్ (సర్వోత్తమ ప్రవక్త). వీరి ధర్మము సంపూర్ణమయ్యెను. ఏ మార్గమును అనుసరించి మానవుడు అల్లాహ్ దరి చేరునో అది అత్యంత స్థాయికి చేరుకొనెనని ఈ ప్రాపంచిక జీవితములో మా విశ్వాసము. దీనితోనే మేము అల్లాహ్ దయ వల్ల ఈ ప్రపంచము నుండి వెళ్లిపోవుదుము”. (అనగా ఈ విశ్వాసముతోనే మేము ఈ ప్రపంచము నుండి వెళ్లెదము)

*(ఇజాలయ ఔహామ్, రూహాని ఖజాయిన్ సంపుటి 3 పుట 169,170)*

ఇదే మా విశ్వాసము. దీనినే హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మాకు బోధించిరి. ఇలాంటి విశ్వాసం గల వారి పట్ల వారి (సల్లం) ప్రమేయం లేకుండానే అల్లాహ్ సామీప్యం పొందినారని, ప్రవక్తుత్వం లభించిందని ఎలా అనగలము.

మరల వారిట్లనిరి.

“ఇస్లాం ధర్మ మార్గమే సరియైనది. ఆకాశము క్రింద ఒకే ప్రవక్త, ఒకే గ్రంథము కలదు. అనగా హ్రజత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తలందరిలోను అత్యున్నతులు, వైభవంతులు. సందేశహరులందరిలో పరిపూర్ణులు, శ్రేష్టులు మరియు ఖతామున్నబియ్యీన్, మానవులలో ఉన్నతులు. వీరి అనుసరణతోనే అంధకారం దూరమై, అల్లాహ్

లభించును. ఈ లోకములోనే మోక్షపు లక్షణాలు స్పష్టమగును. సత్య, పరిపూర్ణ మార్గదర్శనాలు గల పవిత్ర ఖుర్ఆన్ ద్వారానే సత్య బోధనలు, జ్ఞానము లభించి మానవ కలుషితం నుండి హృదయం పవిత్రమవుతుంది. మానవ దృష్టత్వం, అశ్రద్ధ, అనుమానాల ముసుగుల నుండి విముక్తుడై దృఢ విశ్వాస స్థాయికి చేరును.

*(బరాహీనె అహ్మదియ్య హర్ చహార్ హిసస్, హాషియా దర్ హాషియ నెం.- రూహాని ఖజాయిన్ సంపుటి 1 పుట 557,558)*

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పైనే ప్రవక్తుత్వం పరిపూర్ణమైంది. వారి బోధనల ద్వారానే అంధకారం దూరమై కాంతి లభించును. ఇక ఏదైనా వారి ద్వారానే లభించును. అల్లాహ్ సామీప్యము, నిజమైన మోక్షము లభించును. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలతోనే హృదయములు పరిశుద్ధమవుతాయి.

మరల వారిట్లనిరి. "సత్యాన్ని ప్రకటించుటలో మా నబీ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప సంస్కర్తగా యుండిరి. నశించిన సత్యాన్ని ప్రపంచములో మరల స్థాపించిరి. అంధకారములో యున్న ప్రపంచాన్ని తమ అవతరణతో కాంతివంతం చేయుటలో మన నబీ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఎవరు సాటిరారు. తమ జాతి యావత్తు బహుదైవారాధనను విడిచి ఏకత్వ వాదాన్ని స్వీకరించే విశ్వాసపు ఉన్నత శిఖరాలకు చేరుకునే వరకు వారు మరణించలేదు. తమ స్వచ్ఛత, విశ్వాసం, సత్యముతో చేసిన కార్యములకు ప్రపంచములో ఉదాహరణలు లభించవు. ఇంత గొప్ప విజయము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తప్ప మరే ప్రవక్తకు లభించలేదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అత్యంత

అంధకారములో పడి సహజంగానే ఒక గొప్ప సంస్కర్తను కోరుచున్న కాలములో అవతరించుటయే వారి ప్రవక్తుత్వానికి నిదర్శనము. లక్షల మంది మానవులు విగ్రహారాధన విడిచి ఏకత్వాన్ని, సన్మార్గాన్ని ఎంచుకున్న తర్వాతే వారు ఈ ప్రపంచము నుండి నిష్క్రమించిరి. నిజమైన సంస్కరణ వారితోనే జరిగింది. జంతువు వలె జీవితాన్ని గడిపేవారికి మానవ విలువలను నేర్పి వారిని మానవుల నుండి విజ్ఞానవంతుల్ని చేసినారు. విజ్ఞానవంత మానవులలో ఆధ్యాత్మికతను పెంపొందించి నిజమైన దైవంతో సంబంధాన్ని నెలకొల్పి దైవాంశ సంభూతుల్ని చేసినారు. అల్లాహ్ మార్గములో వారిని మేకల వలె వధించి, చీమల వలె పాదాల క్రింద నలిపినను విశ్వాసాన్ని విడువక ప్రతి ఆపదలోను ముందుకే సాగినారు. కావున ఆధ్యాత్మికతను పెంపొందించుటలో మా నబీ సల్లల్లాహు అలైహి వసల్లం గారే నిజమైన ఆదాం. వీరి ద్వారానే మానవ విశిష్టతలు పరిపూర్ణమై సర్వోత్తమ శక్తులు పని చేయుటను ఆరంభించాయి. మానవ ఏ సహజ లక్షణము, దుర్భరము కాలేదు. వారిపై ప్రవక్తుత్వము కాల ప్రకారం అంతమగుటయే కాక ప్రవక్తుత్వ ఔన్నత్యములోను పూర్తి అయినది. ఎలా అనగా వారు దైవ లక్షణాలకు పరిపూర్ణ ప్రతిరూపం. కనుకనే వారి ధర్మశాసనం సుందరంగాను, వైభవంగాను కలదు. ముహమ్మద్, అహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అను రెండు నామాలు కలవు. వాటి ఉద్దేశము మరియు వారి ప్రవక్తుత్వములో ఎలాంటి లోపం లేదు. అది ఆది నుండే విశ్వమంతటికి చెందియుండెను.

*(లెక్చర్ సియాల్కోట్ - రూహాని ఖజాయిన్*
*సంపుటి 20 పుట 2016,207)*

ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయోజనము నేటికి కొనసాగుతున్నదని అహ్మదియ్య జమాఅత్ బోధన.

వారిట్లు తెలిపిరి.

"ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతముల్ అన్బియా అనగా మా నబీ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత మరే నూతన ధర్మ శాసనం గాని, గ్రంథము గాని నూతన ఆజ్ఞలు రావు." (మిర్జా గులాం అహ్మద్ గొప్పవారు, నూతన శాసనం తీసుకువచ్చారని భావించుచున్నారని వీరు అంటున్నారు) "ఇదే గ్రంథముండును, ఇవే ఆజ్ఞలుండును. నా గూర్చి నబీ లేదా రసూల్ అనుట నూతన ధర్మ శాసనం, నూతన ఆజ్ఞలు నేర్పిస్తారనే ఉద్దేశము ఎంత మాత్రము కాదు. అల్లాహ్ తాలా నిజమైన అవసరము ఏర్పడినప్పుడు ఎవరినైనా ఎన్నుకున్నచో వారితో వ్యాఖ్యానిస్తారని తెలుపుటయే ముఖ్య ఉద్ధేశము. వారికి రహస్యజ్ఞానం ఇచ్చినందుచే నబీ అంటారు". (అల్లాహ్ తాలా ఎవరితోనైతే అత్యధికంగా సంభాషించునో వారినే నబీ అంటారు.) ఇలా ఆ నిర్ణీత నబీ అను బిరుదు పొందును. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శాసనాన్ని نَعُوذُبِاللہ రద్దు చేసి నూతన శాసనం ఇస్తారని అర్థము కాదు". (ఇదే మాపై ఆరోపణ) ఇక ఏది లభించిన ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పరిపూర్ణముగా అనుసరిచుట వల్లనే లభించును".

*(అల్‌హకమ్ : 10 జనవరి 1904 పుట 2)*

ప్రకటన చేయువారు సర్వము వారి నుండే పొందుతున్నానని, వారు లేనిదే ఏమి లభించదని స్పష్టంగా తెలిపినారు. వీరే ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్య విధేయులని వీరిని విశ్వసించువారు

కూడ నమ్ముతున్నప్పుడు అసత్యారోపణలు చేయుట ముస్లిములను రెచ్చగొట్టుటయే కాక షైతాన్ శక్తుల ఈర్ష్యపు అగ్ని వీరిని దహిస్తుంటుంది. షైతాన్ ఎల్లప్పుడు తోడుగా యుంటుంది. వీరి కళ్లు జమాఅత్ అభివృద్ధిని చూసి సహించలేవు. వీరు గతంలోను ఇటువంటి నీచమైన చర్యలకు పాల్పడినారు. ఇప్పుడు కూడ పాల్పడుచున్నారు. ఇక ముందు పాల్పడుదురు. వీరి నీచమైన చర్యల వల్ల జమాఅత్ అభివృద్ధికి ఎలాంటి ఆటంకము కలుగదు. **ఇన్షాఅల్లాహ్.**

## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దృష్టిలో ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహోన్నతమైన స్థానము

ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహోన్నత స్థానమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి. "ఆ మహోజ్వలమైన కాంతి మానవునికి ప్రసాదించబడినా మానవులందరిలో సర్వోత్తముడైన మానవునికే విశేషంగా అనుగ్రహించబడినది. ఆ కాంతి దేవదూతల లోను, నక్షత్రాల లోను లేదు. సూర్య, చంద్రాదులలోను ఆ కాంతి లేదు. అది భూ, సముద్రాలలోను, నదులలోనూ లేదు. అది ఎర్రటి రత్నాలలోను, మాణిక్యాల్లోను, ఇంద్రనీలాల్లోనూ మరియు వజ్రవైఢూర్యాలలోనూ లేదు. (అనగా) ఆ కాంతి భూమ్యాకాశపు ఏ పదార్థములోనూ లేదు. కేవలం అది పరిపూర్ణ మానవునిలోనే కలదు. పరిపూర్ణులు, సర్వశ్రేష్టులు మరియు అత్యున్నతులు, మహా వ్యక్తే అయిన

మా సయ్యద్, మౌలా సయ్యదుల్ అన్బియా, సయ్యదుల్ అహ్యా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంలోనే కలదు. (మా యజమాని ప్రవక్తల నాయకులు సంస్కరణ నాయకులైన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) అందుకే ఆ మహా కాంతి వారికి ప్రసాదించబడినది. తమ తమ విశ్వాసాన్ని బట్టి వారిని విశ్వసించిన వారికి కూడ ఇవ్వబడింది. న్యాసము అనగా సమగ్ర మానవుని ఇంద్రియములైన వివేక, విజ్ఞానము, మనసు ప్రాణము, స్పృహ భయము, ప్రేమ గౌరవము మరియు స్వరూపము, సర్వ ఆధ్యాత్మిక, జాతికి వరములు అల్లాహ్ తాలా వారికే అందించినాడు. అల్లాహ్ తాలా ఈ సూక్తి اِنَّ اللّٰهَ يَأْمُرُكُمْ اَنْ تُؤَدُّوا الْاَمَانٰتِ اِلٰٓى اَهْلِهَا ప్రకారం ఆ సర్వోన్నత మానవున్ని న్యాసములను వాటి అధికారికి అప్పగించమని ఆజ్ఞాపిస్తున్నాడు.) ఈ న్యాసములన్నిటిని దైవ ఆస్థానములో అప్పగించును. అనగా అతనిలోనే లీనమై, అతని మార్గములోనే అంకితమిచ్చును. ................. ఇంతటి ఉన్నతమైన వైభవము సంపూర్ణంగా మా నాయకులు, అధికారి, సంరక్షకులు, నిరక్షరాస్య సత్య ప్రవక్త అయిన ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంలోనే లభిస్తుంది.

*(ఆయినా కమాలాతె ఇస్లాం - రూహాని ఖజాయిన్ సంపుటి 5 పుట 160,161)*

తమ ప్రయోజనాలు తప్ప మరో లక్ష్యము లేని వారు కూడ తాము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమికులమని భావించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను వారి కంటే గొప్పవారని మనము భావిస్తామని ఆరోపిస్తున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల పేర్కొన్న వీరు తమ

ఉలమాల నుండి లక్షవ వంతైనా, ఇంత గొప్ప పదాలైనా చూపగలరా ? వీరు ఎవరినైతే అసత్యవాది అంటున్నారో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభ వ్యక్తిత్వాన్ని గూర్చి ఆ సత్య ప్రేమి పేర్కొన్న వాక్కులు ఇవి. అణుక్షణం వారు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గూర్చి చూపిన తెగువ, ప్రేమ, వాత్సాల్యాన్ని వీరు తమ వ్యాసాలలోను చూపవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇంకను ఇట్లు తెలిపినారు. ఇదే జమాఅత్ బోధన. దీనిపై జమాఅత్ నడుస్తున్నది. తాము చట్ట పరిధిలో యుంటూ అన్ని సహిస్తున్నాము.

వారిట్లనిరి.

“మా ధర్మ సారాంశమిదే. అన్యాయంగా దైవ భీతి రహితులై మా ఉత్తమ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను (చెడు పదాలతో) గూర్చి చెడుగా మాట్లాడుతు, వారిపై అపవిత్ర ఆరోపణలు చేయుచు దుర్భాషలను వదలని వారితో మేమెలా సంధి చేసుకోగలము. నేను నిజం తెలుపుచున్నాను. భూమిపైనున్న సర్పాలతోనూ, వన తోడేళ్ళతోనూ సంధి చేసుకోగలము. కాని మా తల్లిదండ్రుల కంటే, మా ప్రాణం కంటే అధిక ప్రియమైన మా ప్రవక్తపై అపవిత్ర పదాలతో దాడులు చేయువారితో మేము సంధి చేసుకోలేము. అల్లాహ్ మాకు కూడ ఇస్లాంపై మరణమివ్వుగాక! విశ్వాసమును పోగొట్టుకునే ఏ కార్యము మేము చేయలేము”.

ఇదే మా బోధన. దీనినే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మాకు బోధించినారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ప్రేమాభిమానాలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రగిలించిరి.

ఇంకనూ అహ్మదీయులే نَعُوْذُ بِاللهِ (అల్లాహ్ క్షమించుగాక!) డెన్మార్క్ ప్రభుత్వాన్ని, పత్రికను చిత్ర పటములు వేయుటకు (encourage) ప్రేరేపించినారనుట, వారి వల్లనే ప్రచురించినారన్న వారిపై అల్లాహ్ శాపము పడాలని మాత్రమే కోరెదము.

## ఖడ్గపు జిహాద్ వాస్తవికత

జిహాద్ రద్దు చేశారన్నది మరో ఆరోపణ. ప్రథమంగా వారు ఈ ఆరోపణే చేసినప్పటికి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను نَعُوْذُ بِاللهِ ప్రవక్తగా విశ్వసించమని, వారి బోధనలు రద్దు చేయబడ్డాయన్నది ముఖ్య అంశము. అందుచే ఆ విషయమునే ముందుగా వివరించితిని. జిహాద్ రద్దు చేసినారని వీరు పేర్కొన్నారు. గత కొన్ని రోజుల క్రితం ఏ శక్తులకైతే ముస్లిం నాయకులు వత్తాసు పలుకుతున్నారో వారి ఒత్తిడి, మాట ప్రకారం నేడు కొన్ని ముస్లిం సంఘాలు జరుపుతున్న చర్య జిహాద్ కాదని అసలు అది ఇస్లాం బోధనే కాదని తెలిపిన వీరి ప్రకటనలు పత్రికలలోనూ ప్రచురితమైనాయి. అహ్మదియ్య జమాఅత్ విశ్వాసము, సిద్ధాంతము, బోధన కూడ ఇదే. ఇస్లాం బోధనల ప్రకారం నేడు జిహాద్ అవసరం లేదు.

ఇదే విషయం పట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు సెలవిచ్చిరి.

“మా నబీ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులు అవిశ్వాసుల దాడి నుండి ఆత్మ రక్షణకై లేదా శాంతిని నెకొల్పుటకు మాత్రమే యుద్ధాలు చేసినారు. ఎవరైతే ఖడ్గపు బలంతో ధర్మాన్ని ఆపాలని భావించినారో వారిని ఖడ్గముతోనే నిలువరించినారు. కాని ఇప్పుడు ఏ వ్యతిరేకి ధర్మముపై కత్తి ఎత్తుట లేదు. ముస్లిం అయ్యేవారిని ఎవరు

ఆపుచున్నారు ? మస్జిద్‌లో నమాజ్ సలుపుట, గట్టిగా అజాన్ ఇచ్చుటను ఎవరు నిరోధించుచున్నారు ?"

*(తిర్యాఖుల్ ఖులూబ్ - రూహాని ఖజాయిన్*

*సంపుటి 15 పుట 159, 160)*

అనగా అజాన్ ఇచ్చుటను ఎవరాపుచున్నారు ? పాకిస్తాన్‌లో అహ్మదీయులను మాత్రమే ఆపుచున్నారు. అయినను మేము మౌనంగానే యుంటున్నాము. ఎలాంటి నిరసన తెలుపుట లేదు. అజాన్ లేకుండానే నమాజ్ చదువుచున్నాము.

మరో చోట వారిట్లనిరి.

"సహీ బుఖారి" *(కితాబుల్ అన్బియా బాబ్ నుజూలె ఈసా ఇబ్నె మర్యమ్)* "లో يضع الحرب అనగా మసీహ్ మౌవూద్ యుద్ధము చేయడని మసీహ్ మౌవూద్ గొప్పతనము గూర్చి స్పష్టమైన హదీసు గలదు. ఒక వైపు వీరే సహీ బుఖారీని పవిత్ర ఖుర్‌ఆన్ తర్వాత అత్యంత సరియైన గ్రంథమంటూ, మరో వైపు దానికి వ్యతిరేక హదీసులపై తమ విశ్వాసాన్ని వుంచుట ఆశ్చర్యం కల్గించే విషయము".

*(తిర్యాఖుల్ ఖులూబ్ - రూహాని ఖజాయిన్*

*సంపుటి 15 పుట 159, 160)*

ఇదే అహ్మదియ్య జమాఅత్ విశ్వాసము, దీనినే ఖుర్‌ఆన్, హదీసు ధృవీకరిస్తుంది. నేడు వీరు జిహాద్, జిహాద్ అని నినదించుచు దాని మాటున ఉగ్రవాదానికి పాల్పడుచున్నారు. కావున ఇది జిహాద్ కాదని, ఇది ఇస్లాం బోధనలకు పూర్తిగా వ్యతిరేకమని బహిరంగంగానే ప్రకటించినాము. ప్రకటించుచున్నాము. ఇక ముందు కూడా ప్రకటిస్తూనే యుంటాము.

కరాచీలో నిన్ననే ఆత్మాహుతి దాడి జరిగింది. ఇటువంటి దాడులలో తమ దేశ పౌరుల ప్రాణాలనే తీయుచు ఇస్లాంను అభాసుపాలు చేయుచున్నారు. ఇట్టి తప్పుడు చర్యలకు పాల్పడి ఇస్లాం, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను వీరే నిరాకరించుచున్నారు. కాని ప్రపంచానికి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశాన్ని అందించు జిహాద్‌ను అహ్మదీయులు చేయుచున్నారు. ఈ ఉగ్రవాదము ఇస్లాంనకు విరుద్ధమైనది, జిహాద్ ప్రయత్నాలలో అహ్మదీయలు ఇంతకు ముందెన్నడు పాల్గొనలేదు. ఇక ముందు కూడ పాల్గొనబోరు. ఏదేమైనా ఇది అహ్మదియ్య జమాఅత్‌ను అభాసుపాలు చేయుటకు జరిగిన ప్రయత్నము.

**జమాఅత్‌నకు వ్యతిరేకంగా అసత్య వార్త, నీచ పన్నాగాలపై ముఖ్యోద్ధేశాన్ని బహిర్గతం చేయుటకై పూర్తి దార్యప్తు చేయించబడును.**

ఈ పత్రిక వారికి నేను తెలుపునదేమనగా! ఇది చట్టానికి రక్షణ లేని దేశం కాదని గుర్తుంచుకొనుము. పాకిస్తాన్ వలె ముల్లాల ఇష్ట ప్రకారం చట్టాన్ని అమలు చేయుచు న్యాయం చేయరేమో గాని వీరిలో ఇంకా న్యాయం వుంది. మేము పూర్తి సమాచారాన్ని సేకరించి నివేదికలను తెప్పిస్తున్నాము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు రద్దైనాయని అహ్మదీయులు నమ్మబలకటం వల్లనే ఈ చిత్రపటము ప్రచురించినామని డెన్మార్క్ అధికారి తెలిపినారని చెప్పి ఇందులో డెన్మార్క్ ప్రభుత్వ హస్తం కూడ యుందని వారిపై కూడ ఆరోపణ యుంది. కాని అక్కడి ప్రధాన మంత్రి ఇది కేవలం పత్రిక పనేనని, దీనిని తాము అసహ్యంచుకుంటున్నామని ప్రకటించిరి. కాని పత్రికా స్వేచ్ఛ వల్ల ఏమి అనలేక పోవుచున్నారు. ప్రత్రికా స్వేచ్ఛ

అనేది వేరే అంశము కాదా? పత్రిక వారేమో ప్రభుత్వ ప్రమేయం కూడ వుందంటున్నారు. ప్రభుత్వం తిరస్కరిస్తుంది. డెన్మార్క్ ప్రభుత్వానికి కూడ ఈ వార్తపై చర్యలు చేపట్టే అధికారం కలదు. నేడు ముస్లిములలో డెన్మార్క్‌పై వ్యతిరేకత యుంది. ఈ పత్రిక (ఝంగ్)పై అనుచిత వార్తను ప్రచురించి ఆ ఆగ్రహాన్ని, ఆవేదనను మరింత పెంచింది. ఇదే విషయమై మేము డెన్మార్క్ ఉన్నత రక్షణాధికారిని సంప్రదించగా అలాంటిదేమి జరగలేదని, సంబంధిత వార్త కూడ తమ వద్ద లేదని స్పష్టం చేసినారు. పూర్తి దర్యాప్తు చేసి సమాచారాన్ని సేకరిస్తామని తెలిపినారు. ఝంగ్ పత్రిక వారు గతంలో తమ వద్ద వీడియో టేప్ వుందని (అన్నారు). పత్రికలో వ్రాసినారు. కాని మేము సంప్రదించగానే అసత్యానికి నిలకడ వుండదని నేను తెలిపినట్లు ఇప్పుడు వారు మాట మారుస్తూ వీడియో టేపు కాదు ఆడియో టేపు అంటున్నారు. ఇది పాకిస్తాన్ పత్రికల లేదా వారి ద్వారా నడిచే పత్రికల పరిస్థితి.

మన పై ఇంతటి నీచమైన నింద వేసి అహ్మదీయులకు వ్యతిరేకంగా కుట్ర పన్నినందున ఈ విషయం ఇక్కడితో ఆగదని నేను స్పష్టం చేయుచున్నాను. చట్టం అనుమతించిన వరకు మేము దీనిని ఇన్షాఅల్లాహ్ (అల్లాహ్ అనుగ్రహించినచో) పూర్తి చేయుదుము. దీని వల్ల సత్యస్వభావికులైన ముస్లింలకైనా వీరి పండితుల నైతిక పరిస్థితి తెలుస్తుంది. మనపై ఎల్లప్పుడు ఇటువంటి నీచమైన అపవాదములు మోపుచూనే యున్నారు. కాని మేము నిత్యం సహనం వహించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశమైన క్రింది బోధనల ప్రకారం నడుచుకుంటున్నాము.

వారిట్లనిరి.

"నేను, మా జమాఅత్ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పూర్తిగా అనుసరించుటకే, సన్మార్గముపై నడుచుటకు మరియు పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను తమ ఆచరణాత్మక నడవడితో చేయుటకు అల్లాహ్ తాలా మీకు సహాయ, సహకారాలు అందించును. వీటిని మేము ఆచరణ, ప్రవర్తనతో నిరూపించాలి కాని మాటలతో కాదు. మనము నిశ్చయముగా ఈ విధానాన్ని ఎంచుకున్నట్లయితే ప్రపంచమంతా కలిసి మనల్ని నాశనం చేయాలని చూచినను, నాశనం కామని గుర్తుంచుకొనుము. ఎందుకనగా అల్లాహ్ మనతో యుండును". (ఇన్షాఅల్లాహ్)

*(అల్ హకమ్ - 24 సెప్టెంబర్ 1904, పుట 4)*

అల్లాహ్ మనకు ఈ ఉపదేశంపై ఎల్లప్పుడు ఆచరించే భాగ్యాన్ని ప్రసాదించు గాక! అల్లాహ్ మనతో సదా వుండుగాక! ఈ దుస్వభావికులను గుణపాఠంగా చేయుగాక! (ఆమీన్)

☼ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర జీవిత చరిత్ర ఆధారముగా అభిప్రాయ స్వేచ్ఛ, ధార్మిక స్వాతంత్ర్యము, మత సామరస్యము గూర్చి ఎంతో సుందరమైన సంఘటనల మనోహర ప్రస్తావన.

☼ నేడు ధర్మయుద్ధముల కొరకు ఏర్పరచుకొనిన వ్యవస్థలు సరియైన కారణములు గాని, అధికారములు లేకున్నను యుద్ధ నినాదాలతో, కార్యములతో ఇతర ధర్మముల వారికి అవకాశమిచ్చి నందులకే చాలా మొండితనము, సిగ్గుమాలిన తనముతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అశ్లీల, పనికిరాని దాడులు చేయు ధైర్యము వారిలో పుట్టినది.

☼ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపూర్ణ దయామయులుగా నుండిరి. దయతో నిండిన వారి హృదయము శ్రేష్టమైన పద్ధతులలో తీర్చిన అవసరాలను మరే హృదయము తీర్చలేదు.

*శుక్రవారపు ఉపదేశము- 10 మార్చి 2006*

*మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్, ఇంగ్లాండ్*

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

## ముస్లింల కొన్ని సంఘాల ఇస్లాం వ్యతిరేక చర్యల వల్ల ముస్లిమేతరులకు ఇస్లాంను విమర్శించుటలో సహాయం చేస్తున్నాయి.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నెలకొల్పిన ధర్మం కఠినమైన, హత్యాకాండలను ప్రోత్సహించు ధర్మమే తప్ప మరేది లేదని ఇస్లాంలో మత సామరస్యము, ఓర్పు, స్వాతంత్ర్యపు భావనలు లేనే లేవని ఈ బోధనల ప్రభావములే ముస్లిముల స్వభావములో భాగమై పోయాయని ముస్లిమేతరులు విమర్శించుచున్నారు. దురదృష్టవశాత్తు ముస్లిములలోని పలు పక్షములు, వర్గములు ఈ ఆలోచన భావన కలిగించుటకు, ఏర్పడుటకు సహాయ, సహాకారమందించును. దురదృష్టవశాత్తు వీరి ఈ అభిప్రాయము, ఆచరణే ముస్లిమేతరులలో ప్రత్యేకంగా పశ్చిమములో మన ప్రియ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గూర్చి అసత్య, అనైతిక, అతి అనుచిత, నీచమైన ఆలోచనలు వ్యక్తపరచుటకు అవకాశం

కల్గించెను. కొన్ని పక్షముల, వర్గముల ఆచరణలు ఇస్లాం బోధనలకు, సద్గుణములకు పూర్తిగా విరుద్ధముగా నున్నవని మనకు తెలుసు. ఇస్లాం బోధన ఎంతో మనోహరమైనది. దీని అందము, సౌందర్యముతో అసూయరహితమైనది. కావున ప్రతి వ్యక్తి ప్రభావితము కాక వుండలేడు.

## ముస్లిమేతరులతో సత్ప్రవర్తన గూర్చి ఇస్లాం అందమైన బోధన

అభిప్రాయ స్వేచ్ఛ, ధార్మిక స్వాతంత్ర్యమును గూర్చి ఇస్లాం అందమైన బోధనేమి ? దీనిని గూర్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా ఇట్లు ప్రకటించిరి. (ఇట్లనిరి)

"పవిత్ర ఖుర్ఆన్‌లో పలు చోట్ల ఇస్లాం అందమైన బోధన చర్చ జరిగినది. దానిలో ముస్లిమేతరులతో సత్ప్రవర్తన, వారి హక్కుల పరిరక్షణ, వారితో న్యాయముగా వ్యవహరించుట, వారి ధర్మమును గూర్చి ఎట్టి బలవంతము చేయరాదు, ధర్మమును గూర్చి ఎట్టి కాఠిన్యమును అవలంభించరాదు మొదలగు అనేక ఆదేశములు తమ కొరకు గాక ముస్లిమేతరుల కొరకు గలవు. కొన్ని పరిస్థితులలో యుద్ధముల అనుమతి కూడ గలదు. కాని శత్రువు మొదట ఉపక్రమించినపుడే, ఒడంబడికల ఉల్లంఘన, అన్యాయమవలంభించిన, హత్యాచారము హద్దులు దాటిన లేదా హత్యాచారము చేసినను యుద్ధమునకు అనుమతించబడినది. కాని దీనిలో కూడ ఒక దేశ ఒక వర్గమునకు గాని, బృందమునకు గాని అధికారము లేక యుద్ధము చేయవలెనా లేదా, ఏ విధముగా ఈ హత్యాచారమును అరికట్టవలెనని తీర్మానించుట ప్రభుత్వ కార్యము. కాని ధర్మము పేర యుద్ధమునకు ఏర్పరచుకొనిన ఏ వ్యవస్థ కూడ ఈ కార్యమునకు అర్హత కలిగి లేదు.

## మక్కా అవిశ్వాసుల, ఇస్లాం శత్రువుల క్రౌర్యము, దౌర్జన్యమునకు బదులు ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప సత్‌ప్రవర్తనా నిదర్శనము

ఆఁహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలములో కూడ యుద్ధముల కొరకు ప్రత్యేక పరిస్థితులు సృష్టించబడియుండెను. ఏమియును చేయలేక ముస్లింలకు యుద్ధములు చేయవలసివచ్చెను. కాని నేను తెలిపిన విధముగా నేడు ధర్మయుద్ధముల కొరకు ఏర్పరచుకొనిన వ్యవస్థలు సరియైన కారణములు గాని, అధికారములు లేకున్న యుద్ధ నినాదాల కార్యములతో ఇతర ధర్మముల వారికి అవకాశమిచ్చినందులకే వారు చాలా మొండితనము, సిగ్గుమాలిన తనముతో ఆఁహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అశ్లీల, పనికిరాని దాడులు చేయు ధైర్యము వారిలో కలిగినది. దయామయులు, మానవ రక్షకులు, మానవ జాతి హక్కుల పరిరక్షకులు యుద్ధ సమయములలో కూడ శత్రువునకు సౌలభ్యము కలుగజేయు అవకాశం లభించినచో వెనుకాడే వారు కాదు. వారి జీవిత ప్రతి కార్యము, ప్రవర్తన, వారి జీవిత ప్రతి క్షణము వారు సంపూర్ణ దయామయులుగా నుండిరని సాక్ష్యమిచ్చుచున్నది. దయతో నిండిన వారి హృదయము శ్రేష్టమైన పద్ధతులలో తీర్చిన అవసరాలను మరే హృదయము తీర్చలేదు. శాంతిలో నూ యుద్ధములోనూ గృహములోనూ, ఇంటి బయట కూడ, రోజువారి కార్యక్రమాలలో కూడ, ఇతర ధర్మముల వారితో చేయబడిన ఒప్పందాలలో కూడ గొప్ప ప్రమాణమును ప్రదర్శించిరి. వారు అభిప్రాయ ధార్మిక స్వేచ్ఛ, నిష్పక్షపాత, మతసామరస్యముల గొప్ప స్థాపన ప్రమాణాలను నెలకొల్పిరి. గొప్ప విజేతగా మక్కాలో ప్రవేశించినప్పుడు అపజయమునొందిన జాతితో

క్షమాగుణ, దయాగుణంతో వ్యవహరించిరి. అటులనే ధర్మ స్వాతంత్ర్యపు పూర్తి హక్కును ప్రసాదించిరి. పవిత్ర ఖుర్ఆన్ ఈ ఆదేశమునవలంభించి గొప్ప ఉదాహరణను స్థాపించిరి. ﴿لَا اِكْرَاهَ فِى الدِّيْنِ﴾ (అల్ బఖరహ్ సూక్తి : 257) అనగా ధర్మము మీ హృదయమునకు సంబంధించిన అంశం. మీరు నిజమైన ధర్మమును విశ్వసించి తన ప్రపంచ మేలు ఆకాక్షించుము. తన అనుగ్రహ సౌకర్యములు పొందుము. కాని ఎట్టి బలవంతము చేయబడదు. వారి జీవితము ఇట్టి నిష్పక్షపాత వైఖరులు, ధర్మ, అభిప్రాయ స్వాతంత్ర్యపు ప్రకాశవంతమైన ఉదాహరణములు వారి జీవితములో అనేకం కలవు. కొన్నిటిని నేను ఇక్కడ చర్చించెదను.

ప్రవక్తృత్వ ప్రకటన తరువాతి 13 సంవత్సరములు వారి (స.అ) మక్కా జీవితము ఎంత కఠోరమై, ఎంత బాధాకరమై యుండెనో ఎవరెరుగరు. వారు, వారి అనుయాయులు رضوان الله عليهم (రిజ్వానుల్లాహ్ అలైహిం) ఎన్నో దుఃఖములు, బాధలు సహించిరి. వారు మిట్ట మధ్యాహ్నము మండుటెండలో ఇసుకపై పరుండ బెట్టబడిరి. వేడి రాళ్ళు వారి ఎదలపై పెట్టబడినవి. కొరడాతో బాధపడిరి, స్త్రీలు పాదములు చీల్చి చంపబడిరి. వారు (స.అ) ని వివిధ కష్టములకు గురిచేయబడెను. సాష్టాంగ స్థితిలో కొన్ని సమయములలో ఒంటె పేగులు తెచ్చి వారి నడుముపై పెట్టబడెను. దాని బరువు వలన వారు లేవలేకపోవు వారు. తాయిఫ్ ప్రయాణములో పిల్లలు వారిపై రాళ్ళ వర్షము కురిపించుచు అసభ్య భాషనుపయోగించేవారు. వారి నాయకులు వారిని ప్రోత్సహించే వారు. గాయాల వలన వారు తల నుండి కాళ్ళ వరకు రక్తసిక్తులై వారి పాదరక్షలు కూడ రక్తముతో నిండెను. షూఅబ్ అబూతాలిబ్‌లో వారిని,

వారి కుటుంబ సభ్యులను, వారి అనుయాయులను అనేక సంవత్సరముల వరకు బంధించబడెను. తినుటకు త్రాగుటకు అచట ఏమియును లేకుండెను. బాల బాలికలు కూడ ఆకలితో దప్పిగొని బాధతో రోధించుచుండిరి. ఆ పరిస్థితులలో ఒక అనుచరుడు కాళ్ళ క్రింద ఒక మెత్తటి వస్తువు తాకినపుడు చిమ్మ చీకటి వలన అదేమిటో తెలియక బహుశ తిను వస్తువే యుండవచ్చునని నోటిలో వేసికొనెను. అనగా ఆకలి క్షోభ అంతిమ దశకు చేరియుండెను. పరిస్థితులను భరించలేక దేశత్యాగము చేసి మదీనాకు వలస పోయినను శత్రువు వెంటాడుచు దాడులకు పాల్పడెను. మదీనాలో నివసించు యూదులను వారికి విరుద్ధముగా రెచ్చగొట్టుటకు ప్రయత్నించెను. నేను సంక్షిప్తముగా వివరించిన పరిస్థితులలో యుద్ధము చేయవలసివచ్చినచో బాధితునికి కూడ దాడి సలుపు అవకాశము, ప్రతీకారము తీర్చుకొను అవకాశము లభించినచో హింసకు ప్రతి హింసతో ప్రతీకారము తీర్చుకొనును. యుద్ధములో సర్వము న్యాయపరమైనవేనని నానుడి. కాని మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ పరిస్థితులలో కూడ దయార్ధ్ర హృదయము, అనుగ్రహపు అత్యున్నతమైన ప్రమాణములను స్థాపించిరి. మక్కా నుండి వచ్చి కొద్ది కాలము గడిచి యుండెను. బాధల గాయాలు ఇంకా మానలేకుండెను. వారి (స.అ) నకు తమ బాధల కంటే తమ అనుయాయుల బాధల కలత, పరిజ్ఞానము ఎక్కువేయుండెను. అయినను నైతిక విలువలు, బోధనాంశములు వారి స్వభావ భాగమై యున్నందున ఇస్లాం బోధన నియమ నిబంధనలను వారు భంగపరచలేదు. ఈ రోజులలో కొన్ని పశ్చిమ దేశాలు యుద్ధము చేయు వారితో ఎట్లు వ్యవహరించుచున్నారో, ఏమేమి చేయుచున్నారో

చూడుము. కాని దీనికెదురుగా వారి (స.అ) వ్యవహారపు పద్ధతి చరిత్రలో ఇట్లు గలదు.

బదర్ యుద్ధ సమయములో ఇస్లాం సైన్యము విడిది చేసిన స్థలము సౌకర్యవంతముగా లేకుండెను. అప్పుడు హుబ్బాబ్ బిన్ మన్జర్ (ర.అ) సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇట్లడిగిరి. విడిది కొరకు మీరు ఎన్నుకొనిన స్థలము అల్లాహ్ చూపించినదా లేదా మీరు స్వయముగా ఎన్నుకొనిరా? సైన్య పద్ధతి ప్రకారమిది మంచి స్థలమని మీ అభిప్రాయమా? అప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు నుడివిరి. "యుద్ధ పద్ధతి ప్రకారము ఇది ఎత్తైన, మంచి స్థలమని నేను ఊహించి యుంటిని". అప్పుడు వారు "ఇది సరైన స్థలము కాదు, మీరు సైన్యముతో వెళ్ళి చెలిమను వశపరచుకొనుము. అచట ఒక హౌజ్ నిర్మించుకొనిన తరువాత యుద్ధము చేయుదుము. అప్పుడు మనము నీరు త్రాగవచ్చును. కాని శత్రువునకు త్రాగడానికి నీరు లభించదు". అనిరి. "మంచిది నీ సలహాను పాటింతుము" అని వారనిరి. కనుక అనుయాయులందరు అచట శిబిరము వేసిరి. కొంత సమయము తరువాత ఖురైష్ వాసులు కొందరు నీరు త్రాగడానికి ఆ హౌజ్ వద్దకు వచ్చినప్పుడు అనుయాయులు నిలువరించుటకు ప్రయత్నించిరి. కాని వారు (స.అ.) వద్దు, వారిని నీరు తీసు కోనివ్వుమనిరి.

*(అస్సీరతున్నబ్వియ్య లిఇబ్ని హష్షామ్ సంపుటి 2 పుట 284, ఘజ్వ బదర్ అల్‌కుబ్రా మశూరతుల్ హబ్బాబ్ అలర్రసూలి సల్లల్లాహు అలైహి వసల్లం)*

## ఇస్లాం ఖడ్గముతో కాక సత్‌ప్రవర్తన, అభిప్రాయ స్వాతంత్ర్యము, ధర్మ బోధనతో వ్యాపించెను

శత్రువు కొంత కాలము ముందు ముస్లింలకే గాక వారి పిల్లలకు

కూడ అన్నపానీయాలు దొరక్కుండ చేసియుండెను. కాని వారు (స.అ.) దీనిని విస్మరించుచు శత్రువు సేనా వారి అధీనములో నున్న చెరువు చెలిమ వద్దకు నీరు కొరకు వచ్చినప్పుడు వారిని ఆపలేదు. ఎందుకనగా నైతికముగా ఇది చాలా నీచమైన కార్యము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ కార్యము నైతిక విలువల గొప్ప ప్రమాణము కాదా ? ఇస్లాం ఖడ్గ బలముతో వ్యాపించినదని అందరి కంటే ఎక్కువగా విమర్శిస్తారు. నీటి కొరకు వచ్చిన వారిని మా షరతులను పూర్తి చేసినచో మీకు నీరివ్వబడునని బలవంతము చేసినా చెల్లేది. అవిశ్వాసులు యుద్ధ సమయములలో ఈ విధముగా చేయుచుండిరి. కాని వారట్లు చేయలేదు. దీనిపై ముస్లింలు బలము లేక బలహీనులైయుండిరి, కనుక యుద్ధమును తప్పించుటకు ఈ మేలు చేసియుండిరని అనవచ్చును. కాని ఇది ముమ్మాటికి తప్పు. మక్కా అవిశ్వాసులు ముస్లింల బద్ద శత్రువులని, ముస్లింలను చూడగానే వారి కనులు కోపముతో రక్తసిక్తమగునని ముస్లిం పిల్లలకు కూడ తెలిసియుండెను. కాని ఎవరికి సదుద్దేశము లేకుండెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విధమైన సదుద్దేశ ప్రశ్నే పుట్టదు. ఇదంతయు వారు ఈ అనుగ్రహ వ్యవహారము దయామయునిగా మానవత్వ విలువల స్థాపన కొరకు చేసియుండిరి. వారే ఈ నైతిక విలువలు గుర్తించు శిక్షణ ఇచ్చేదుండెను.

మరణ శాసనం జారి చేయబడిన ఇస్లాం శత్రువు వృత్తాంతము చూడుము. కాని వారతనికి క్షమాభిక్ష ప్రసాదించడమే కాక ముస్లింలలో యుండుచు తమ ధర్మమునాచరించుటకు అనుమతించిరి. కనుక ఈ వృత్తాంతపు చర్చ ఇట్లు గలదు.

అబూజహల్ తనయుడు ఇక్రమ తన తండ్రి వలె జీవితాంతము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో యుద్ధములు చేయుచు వచ్చెను. మక్కా విజయ సమయమున రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం క్షమాపణ, శరణమిచ్చు ప్రకటన తరువాత కూడ ఒక సైనిక దళముపై దండెత్తి పవిత్ర కాబాలో హత్యలకు పాల్పడెను. యుద్ధ నేరముల వల్లనే మరణ శిక్షకు అర్హుడయ్యెను. అపుడు ముస్లిముల నెదురించుటకు ఎవరూ నిలువలేక పోయిరి. అందువలన మక్కాను జయించిన తరువాత ప్రాణ రక్షణ కొరకు అతడు యమన్ వైపు పలాయనమయ్యెను. అతని భార్య రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తో అతని కొరకు క్షమాపణను కోరెను. అప్పుడు వారు దయానుగ్రహముతో అతనిని క్షమించిరి. తరువాత ఆమె తన భర్తను పిలవడానికి స్వయముగా పోయినపుడు క్షమాపణ వార్త వినినను ఇక్రమ నమ్మలేదు. ఎందుకనగా నేను ఎంతో దౌర్జన్యములు చేయుచు ఎంతో మంది ముస్లిములను హతమార్చితిని. అంతేగాక అంతిమ దినము వరకు నేను యుద్ధము చేయుచునే యుంటిని. నన్నెల క్షమించబడునని భావించియుండెను. ఏదో ఒక విధముగా ఆమె నమ్మించి తన భర్త ఇక్రమను వెంట తీసుకొచ్చెను. ఇక్రమ తిరిగి వచ్చి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆస్థానములో హాజరై ఈ విషయపు సాక్ష్యము కోరినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనితో ఆశ్చర్య గొలుపు విధముగా వ్యవహరించిరి. శత్రువు నాయకున్ని గౌరవించవలెనని ముందు వారు నిలబడిరి. ఇక్రమ అడిగిన దానికి నిజమే నిన్ను క్షమించినానని తెలిపిరి.

*(మోత ఇమామ్ మాలిక్, కితాబున్నికాహ్, నికాహుల్ ముశ్రిక్ ఇజా*

*అస్‌లమ్‌త జౌజతుహు ఖిబ్లతుహు)*

ఇక్రమ మరల తమ ధర్మమును పాటించినను అనగా నేను ముస్లిం కాలేకున్నను. విగ్రహారాధకునిగా నున్నను మీరు నన్ను క్షమించితిరా ? మీరు నన్ను మన్నించితిరా ? అని అడిగినప్పుడు వారు అవుననిరి. దీనిపై ఇక్రమ ఇస్లాం వైపు ఆకర్షితుడైన స్థితిలో వివశుడై ఇట్లనెను. ఓ ముహమ్మద్ (స.అ)! మీరు నిజముగా సహనశీలురు, దయార్ద్ర హృదయులు, కనికరించు వారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మంచి వ్యవహారము మేలు చేయు మహిమను చూచి ఇక్రమ (వారిని విశ్వసించెను) ముస్లిమైపోయెను.

*(అస్సీరతుల్ హల్బియా, సంపుటి 3, పుట 109, ముద్రణ బేరూత్,*
*బాబ్ జిక్ర్ మఘాజియ రసూలుల్లాహ్ స.అ.*
*ఫతహ్ మక్కా షరఫహాల్లాహ్ తాలా)*

ఈ విధముగా గొప్ప నైతిక విలువలతో, అభిప్రాయ స్వేచ్ఛ, ధార్మిక స్వాతంత్ర్యము, ధర్మావలంభన అనుమతి వలన ఇస్లాం వ్యాపించినది. నైతిక విలువల అవలంభన, ధర్మ స్వాతంత్ర్యపు బాణము ఇక్రమ వంటి వానిని కూడ గాయపరిచెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైదీలకు, బానిసలకు కూడ వారు కోరిన ధర్మమునవలంభించు అనుమతి నొసంగి యుండిరి.

ఇస్లాం బోధన గురించి ప్రజలకు తెలియదు, కనుక ఇస్లాం ప్రచారము చేయవలెనని అల్లాహ్ ఆదేశము. ఇది మీకు అల్లాహ్ సామీప్యమును ప్రసాదించునని ఈ కోరిక. మీ సానుభూతి కొరకే మేము మిమ్ములను ఇట్లనెదము.

కనుక ఒక ఖైదీ వృత్తాంతమిట్లు వివరించబడినది. సయీద్ బిన్ అబీ సయీద్ ఇట్లనిరి. వారు హ(జత్ అబూహురైరహ్ ర.అ.ను ఇట్లనుచు వినిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నజద్ వైపు సైన్యమును పంపినపుడు బనూ హనీఫా ఒక వ్యక్తి సుమామ బిన్ అసాల్‌ను ఖైదీగా బంధించి తీసుకొచ్చిరి. అనుయాయులు అతనిని మస్జిద్ నబ్వీలో ఒక స్థంబమునకు కట్టివేసిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అతని వద్దకు వచ్చి ఇట్లనిరి. ఓ సుమామ నీతో ఎట్లు వ్యవహరించబడునని నీవు ఊహించుచున్నావు ? అతడిట్లనెను. నా నమ్మకము మంచిదే. మీరు నన్ను హతమార్చినచో మీరొక రక్తము ప్రవహింపజేయువానిని హతమార్చెదరు. మీరు అనుగ్రహించినచో మేలును ఆదరించువానిని మీరు అనుగ్రహింతురు. మీరు ధనమును గోరినచో కోరినంత తీసుకొనుము. అతని కొరకు ఇంత ధనము అతని జాతి వైపు నుండి ఇవ్వబడేది. రెండవ రోజు పొద్దుపోయిన తరువాత వారు (స.అ) మరల వచ్చి సుమామాను అభిప్రాయమేమిటని అడిగిరి. అప్పుడు సుమామ ఇట్లు మనవి చేసెను. మీరు అనుగ్రహించినచో ఒక మేలును ఆదరించేవానిని అనుగ్రహింతురని నేను మీతో నిన్ననే విన్నవించియుంటిని. వారు (స.అ) అతనిని అక్కడే వదిలేసిరి. మూడవ రోజు మరల వారు (స.అ.) అతని వద్దకు పోయి ఓ సుమామ నీ అభిప్రాయమేమిటని అడిగిరి. అతడు నేను చెప్పదలచినదంతయు నిన్ననే తెలిపితినని విన్నవించెను. అప్పుడు వారు స.అ.స ఇతనిని వదిలి వేయుమనిరి. సుమామ స్వతంత్రుడయ్యెను. తరువాత అతడు మస్జిద్ దగ్గరనున్న ఖర్జూరపు తోటలోకి పోయి స్నానమాడెను. మస్జిద్‌నకు తిరిగి వచ్చి కల్మయే షహాదత్ చదివి ఇట్లనెను. ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి

వసల్లం! అల్లాహ్ ప్రమాణము! ప్రపంచమున అందరి కంటే ఎక్కువ నాకు ఇష్టములేని ముఖము మీదై యుండేది. ఇప్పటి పరిస్థితి ఏమనగా అందరికంటే ఇష్టమైన ముఖము మీది. అల్లాహ్ ప్రమాణము! నాకు ప్రపంచమున అన్నిటి కంటే ఇష్టములేని ధర్మము మీదై యుండేది. కాని ఇప్పుడు నాకు చాలా ప్రియమైన ధర్మము మీ ధర్మమే. అల్లాహ్ ప్రమాణము! అన్నిటికంటే ఎక్కువ నేను మీ నగరమును ఇష్టపడేవానిని కాదు. ఇప్పుడు ఈ నగరమే నాకు చాలా ప్రియమైన నగరము. మీ అశ్వరోహణులు నేను ఉమ్రాహ్ చేయగోరినప్పుడు నన్ను బంధించిరి. ఈ విషయములో మీ ఆదేశమేమిటి ?

నేను ఉమ్రాహ్ చేయుటకు వెళ్ళుచుంటిని ఇపుడు మీ ఆదేశమేమిటని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అతడు అడిగెను. అపుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాం స్వీకరించినందులకు శుభాకాంక్షలు తెలిపి ఉమ్రాహ్ చేయుటకు ఆదేశమిచ్చి అతనికి శుభవార్తనిచ్చుచు అల్లాహ్ స్వీకరించుననిరి. అతడు మక్కాకు చేరినప్పుడు ఒకడు ఏమిటి నీవు ధర్మభ్రష్టుడైనావా ? అని అడిగినప్పుడు అతడిట్లు సమాధానమిచ్చెను. కాదు! నేను ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించితిని. అల్లాహ్ ప్రమాణము! ఇక ముందు యమామ నుండి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతించనిదే మీకు ఒక్క గోధుమ గింజ కూడ రాదు.

*(బుఖారి కితాబుల్ మఘాజీ అధ్యాయము వఫద్ బనీ హనీఫా, వహదీసె సుమామతబ్ని అసాల్)*

మరో కథనమేమనగా వారు ఇస్లాం స్వీకరించిన తరువాత

ఉమ్రాహ్ చేయుటకు పోయినపుడు మక్కా "అవిశ్వాసులకు వారు ఇస్లాం స్వీకరించినది తెలిసినపుడు వారిని హింసించుటకు ప్రయత్నించిరి లేదా కొట్టిరి. వారప్పుడు ఒక్క గింజ కూడ రాదు. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి రానంత వరకు రాలేదు. కనుక అతడు తన జాతితో జరిగినదంత తెలిపెను. ఫలితముగా అచటి నుండి ధాన్యము వచ్చుట ఆగిపోయెను. స్థితి చాలా దయహీనముగా మారెను. తరువాత అబూసుఫ్యాన్ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చి ఆకలితో మరణించుచున్న తన జాతిని అనుగ్రహించుమని వేడుకొనిరి. అప్పుడు వారు (స.అ) మీరు ముస్లింలు అయినంత వరకు ధాన్యము లభించదని అనక వెంటనే సుమామను ఈ నిబంధనను ఎత్తివేయము, ఇది అన్యాయము, పిల్లలు, పెద్దలు, రోగులు, ముసలివారికి ఆహారము అత్యవసరము అది వారికి అందవలెనని సందేశము పంపిరి.

*(అస్సీరతున్నబవియ్య లిఇబ్ని హష్షామ్, అసర్ సుమామ ఇబ్నె లసాల్ అల్ హన్ఫీ వల్ఇస్లామియఖురూజహు ఇలా మక్కతి, వ ఖిస్సతు మఅ ఖురైష్)*

రెండో వైపు ఖైదీ సుమామతో మీరిపుడు మా అధీనములోనున్నారు ముస్లిమగుమని అనబడలేదు. మూడు రోజుల వరకు వారితో ఉత్తమ పద్ధతిలో వ్యవహరించబడిన తరువాత స్వేచ్ఛ ప్రసాదించబడెను. మరి సుమామను చూడుము. వారు తెలివిగల వారు కనుక స్వేచ్ఛ లభించిన తరువాత నా ఇహలోక పరలోక మేలు గలదని తాను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వములో చేరుటకు ఒప్పుకొనిరి.

మరొక యూద బానిసను, నీవు నా బానిసవు నా అధీనములో

నున్నవాడవు కనుక నేను చెప్పినది చేయవలెనని బలవంతము చేయలేదు. అతడు వ్యాధికి గురై అపాయకర స్థితికి చేరినప్పుడు అతని అంతమును గూర్చి చింతించిరి. అల్లాహ్ తుది ధర్మశాస్త్రమును ధృవపరచని స్థితిలో ప్రపంచము నుండి వెళ్లక ధృవపరచు స్థితిలో పోయినచో అల్లాహ్ అనుగ్రహ పాత్రుడగునని చింత కలిగెను. అందుకే పరామర్శించుటకు వెళ్లి చాలా ప్రేమతో ఇస్లాం స్వీకరించుమనిరి.

హజ్రత్ అనస్ (ర.అ) కథనము ప్రకారము రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఒక బానిస, యూద బాలుడు అనారోగ్యమునకు గురయ్యెను. అతనిని పరామర్శించుటకు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వెళ్లి అతని తల వైపు ఆసీనులై నీవు ఇస్లాం అంగీకరించుమనిరి. మరో కథనము ప్రకారము అతడు తమ పెద్దల వైపు చూచి తుదకు అనుమతి లభించినదో లేదా స్వయముగానో ఇస్లాం అంగీకరించెను.

*(సహీ బుఖారి, కితాబుల్ జనాయిజ్, ఇజా అస్లమస్సబియ్యు ఫమాత, హదీస్ నెం. 1356)*

ఈ బాలుడు ఇస్లాం స్వీకరించినది నిశ్చయముగా వారి (స.అ.) బానిసత్వములో అతనితో వ్యవహరించిన ప్రేమానురాగము, స్వతంత్ర తాపత్రయమే. కనుక నిశ్చయముగా ఇది సత్య దర్శనము. దీనిని స్వీకరించుటలోనే రక్షణ గలదని అతడు స్వీకరించెను. ఎందుకనగా ఈ దయానుగ్రహి నాకు కీడును తలచడు. వారు (స.అ) నిశ్చయముగా సత్యవంతులు. ఇతరులను సదా ఉత్తమమైన విషయము వైపే పిలుతురు. ఉత్తమమైన కార్యము వైపే పిలుతురు. దానినే ఉపదేశింతురు. ఈ స్వాతంత్ర్యమునే వారు స్థాపించిరి. దీని ఉదాహరణ ప్రపంచములో ఎప్పుడు

లభించలేదు.

వారు సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వ ప్రకటనకు ముందు కూడ అభిప్రాయ స్వేచ్ఛ, ధార్మిక స్వాతంత్ర్యమును, జీవిత స్వాతంత్ర్యమును ఇష్టపడేవారు. బానిసత్వమును ఇష్టపడే వారు కాదు. కనుక హజ్రత్ ఖదీజా రజియల్లాహు తాలా అన్‌హా వివాహము తరువాత తమ ధనము, ఆస్తిపాస్తులు, బానిసలను వారికి అప్పగించిగినప్పుడు వారు హజ్రత్ ఖదీజా (ర.అ) తో ఇవన్నియు నాకు అప్పగిస్తున్నావు మరి వీటిని నేను నా ఇష్ట ప్రకారము వినియోగింతుననిరి. అందుకొరకే గదా నేను ఇచ్చుచున్నానని వారనిరి. అయితే బానిసలకు కూడ స్వాతంత్ర్యము నొసంగెదనని అనినపుడు వారు నేను మీకు ఇచ్చి వేసితిని. మీరు ఇష్టప్రకారము చేయలగరు. నాకెట్టి అభ్యంతరము లేదు. ఇది మీ సొత్తు అనిరి. కనుక వారు అప్పుడే హజ్రత్ ఖదీజా రజియల్లాహు అన్‌హా బానిసలను పిలిచి మీరందరు నేటి నుండి స్వతంత్రులనిరి. ధనములోని అధిక భాగము బీదసాదలలో పంచిపెట్టిరి.

వారు (స.అ.) స్వతంత్రతనిచ్చిన బానిసలలో జైద్ నామము గల ఒక బానిస కూడ యుండిరి. వారు ఇతర బానిసల కంటే చురుకైన వారిగా తెలివైన వారిగా నుండిరి. వారిట్లు ఊహించిరి. నాకిపుడు స్వతంత్రత లభించినది. బానిసత్వ ముద్ర తొలిగిపోయినది. కాని నేను వీరి (స.అ) బానిసత్వములోనే సదా యుండుట నాకు ఉత్తమమైనది. కనుక వారు వారి (స.అ) తో ఇట్లనిరి. మీరు నాకు స్వంతంత్రతనిచ్చిరి. కాని నేను మీ వద్దే బానిసగా యుండెదను. కనుక వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతోనే యుండిరి. వీరిరువురి మధ్య ఆప్యాయత ప్రేమానురాగము పెరుగుచు పోయెను. జైద్ ఒక ధనిక కుటుంబమునకు

సంబంధించినవారై యుండిరి. దోపిడీ దొంగలు వీరిని అపహరించి విక్రయించుచూ పోయిరి. తుదకు వారు ఇక్కడికి చేరియుండిరి. వారి తల్లిదండ్రులు, బంధు మిత్రులు వారిని వెతుకుచుండగా ఈ బాలుడు మక్కాలో నున్నాడని తెలిసినపుడు వారు మక్కా కు వచ్చిరి. వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దనున్నారని తెలిసికొని వారందరు వారి వద్దకు చేరి "మీరు కోరినంత ధనము మాతో తీసికొని మా కుమారుడిని వదులుము. ఇతని తల్లి ఇతని వియోగములో దుఃఖించుచున్నది." అనిరి. అప్పుడు వారు (స.అ) ఇట్లు నుడివిరి. నేనైతే ఇతనికి స్వేచ్ఛను ఎప్పుడో నొసంగితిని, ఇతడిప్పుడు స్వతంత్రుడు. పోదలచినచో పోవచ్చును. నాకెట్టి ధనము అవసరము లేదు." వారు కుమారా! పోదము రమ్మని అనినపుడు కుమారుడిట్లు సమాధానమిచ్చెను. "మీతో కలిసితిని ఇంతే చాలు, అదను దొరికినపుడు అమ్మతో కూడ కలిసెదను. కాని నేనిపుడు మీతో రాలేను. నేనైతే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు బానిసనై పోయితిని. వారితో విడిపోవు ప్రశ్నే లేదు. తల్లిదండ్రుల కంటే అధిక ప్రేమ ఇపుడు నాకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో యున్నది. జైద్ తండ్రి చిన్నాన్న మొదలగు వారు ప్రోద్బలము చేసిరి. కాని వారు నిరాకరించిరి. ఈ పరిస్థితి చూచి జైద్ తండ్రి, చిన్నాన్న తమ స్వగ్రామమునకు వెళ్ళిపోయిరి. జైద్ శాశ్వతముగా ఇక్కడే యుండిపోయిరి.

*(దీబాచ తఫ్సీరుల్ ఖురాన్ రచన హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని - పుట 112)*

ప్రవక్తృత్వము తరువాత వారి స్వతంత్రతా పరిమాణములు నాలుగింతలు పెరిగియుండెను. ఇపుడు వారి సత్ స్వభావమునకు తోడుగా

వారిపై అవతరించు ధర్మశాసనము "బానిసలకు వారి హక్కులిమ్ము ఇవ్వలేనిచో స్వతంత్రము నొసంగమని" ఆదేశించెను.

కనుక ఒక కథనము ప్రకారము ఒక అనుచరుడు తమ బానిసను బాదుచుండగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చూచి ఆగ్రహించిరి. దీనిపై వారు ఈ బానిసకు నేను స్వతంత్రతనిచ్చెదనని అతనిని విడిచి పెట్టిరి. అప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం "నీవు విడిచిపెట్టకున్నచో అల్లాహ్ శిక్షకు అర్హుడగుచుంటివని" అనిరి.

*(సహీ ముస్లిం, కితాబుల్ ఈమాన్ బాబ్ సుహ్బతుల్ ముమాలీక్ హదీస్ సంఖ్య 4308)*

చూడండిపుడు స్వాతంత్ర్యమిట్లుండును. ఇతర ధర్మములవారు తమ అభిప్రాయ ప్రకటన, హక్కు, స్వాతంత్ర్యపు ఒక నిదర్శనము చూడుము. వారి ప్రభుత్వము మదీనాలో స్థిరపడినపుడు స్వాతంత్ర్యపు నిదర్శనము.

హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు కథనము ప్రకారము ఇద్దరు వ్యక్తులు పరస్పరము తిట్టుకొనుచుండిరి. వారిలో ఒకడు ముస్లిం మరొకడు యూదుడుండెను. ముస్లిం ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను మొత్తము ప్రపంచములో గుణాధిక్యము నొసంగి ఎన్నుకొనిన వాని ప్రమాణమనినపుడు యూదుడు మూసాను మొత్తము ప్రపంచములో గుణాధిక్యమునొసంగి ఎన్నుకొనిన వాని ప్రమాణమనెను. అప్పుడు ముస్లిం చెయ్యెత్తి యూదుని చెంపపై కొట్టెను. యూదుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఫిర్యాదు చేసెను. ఇది విని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లింతో వివరము తెలుసుకొని ఇట్లు నుడివిరి. لَا تُخَيِّرُوْنِى عَلٰى مُوْسٰى అనగా నాకు మూసాపై ఆధిక్యతనివ్వకుము.

*(బుఖారి కితాబుల్ ఖుసూమాత్, బాబ్ మా యజ్కురు ఫిల్అశ్ఖాసి వల్ఖుసూమతి బైనల్ ముస్లిమివల్ యహూద్)*

వారి (స.అ.) స్వాతంత్ర్యపు, ధర్మ స్వాతంత్ర్యపు అభిప్రాయ ప్రమాణ మిట్లుండెను. తన ప్రభుత్వము, మదీనాకు ప్రస్థానము తరువాత వారు మదీనా జాతులు, యూదులతో శాంతి భద్రతల పరిరక్షణ కొరకు ఒక ఒప్పందము చేసియుండిరి. దాని ప్రకారము ముస్లిములు అధికులుగా నుండుట వలన లేదా ముస్లిములు కాని వారు ముస్లిములతో కలిసిపోవుట వారుండుట వలన ప్రభుత్వము వారి (సల్లల్లాహు అలైహి వసల్లం) వశమైయుండెను. కాని ఇతర ప్రజలు, ఇతరుల మనోభావాలను లెక్క చేయరాదన్నది ఈ ప్రభుత్వ లక్ష్యము లేకుండెను. వారు (స.అ.) ప్రవక్తలందరిలో ఉత్తములని పవిత్ర ఖుర్ఆన్ సాక్ష్యమిచ్చినను ప్రవక్తల పోటీల వలన వాతావరణము కలుషితమును కాకూడదని యూదుని మాట విని ముస్లింను ఇట్లు హెచ్చరించిరి. మీరు తమ జగడములలో సందేశహరులను లాగకూడదు. నేను మీ దృష్టిలో ప్రవక్తలందరిలో ఉత్తముడను, అల్లాహ్ కూడ దీనికి సాక్ష్యమిచ్చుచున్నాడు. కాని మన ప్రభుత్వము నందు ఒక సందేశహరునిని అనరాని మాట అని అతని హృదయమును గాయపరుచుటను నేను అనుమతించను. నన్ను గౌరవించుటకు ఇతర సందేశహరులను కూడ గౌరవించవలెను.

వారి న్యాయ, స్వాతంత్ర్య ప్రకటన ప్రమాణము అది. వీటిని స్వపక్షము, ప్రతిపక్షము వారిని గౌరవించుటకు వారు స్థాపించియుండిరి. కొన్ని సమయాలలో ఇతరుల మనోభావాలకు అధిక ప్రాముఖ్యతనివ్వబడు చుండెను.

## మానవ విలువలను స్థాపించుటకు, మత సామరస్యమునకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిరుపమాణమైన ఆచరణాత్మక ఉదాహరణ

వారి (స.అ.) మానవత్వ స్థాపన, మత సామరస్యమునకు మరో నిదర్శనము అబ్దుల్ రహ్మాన్ బిన్ అబి లైలా కథనము ప్రకారము సహల్ బిన్ హనీఫ్, ఖైస్ బిన్ సాద్ ఖాద్సియ అను చోట కూర్చొని యుండినపుడు ఒక పార్థివ దేహం వారి వద్ద నుండి తీసుకెళ్లబడెను. వారిరువురు లేచి నిలబడిరి. అది ముస్లిమేతరుని పార్థివ దేహమని వారికి తెలిపినపుడు వారిరువురు ఇట్లనిరి. ఒక సారి నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నుండి ఒక పార్థివ దేహం వెళ్ళినపుడు వారు దాని గౌరవార్థము లేచి నిలబడిరి. ఇదొక యూదుని పార్థివ దేహమని తెలుపబడినపుడు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. اَلَيْسَتْ نَفْسًا అనగా! అతడు మానవుడు కాడా?

*(సహీ బుఖారి కితాబుల్ జనాయిజ్ బాబ్ మన్ ఖామ లిజనాజతి యహూది)*

ఇతర ధర్మము, మానవుని పట్ల గౌరవము ఇది. ఈ నిదర్శనముల వలన మతసామరస్య వాతావరణము నెలకొనును. ఇట్టి ప్రకటనల వల్లనే పరస్పరము మెతక వైఖరి జనించును. ఇట్టి అనుభూతుల వల్లనే మమత, ప్రేమ, శాంతి వాతావరణము జనించును. కాని ఈ కాలపు ప్రజల కర్మల ద్వారా కేవలము అసహ్య వాతావరణము తప్ప మరేమి కనిపించదు.

మరొక కథనము ఇట్లు గలదు. ఖైబర్ విజయ సందర్భములో కొన్ని తౌరాత్ ప్రతులు ముస్లిములకు లభించెను. యూదులు ఆంహజ్రత్

సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి మా పవిత్ర గ్రంథము మాకు ఇవ్వవలెనని వేడుకొనిరి. అప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులను యూదుల మత గ్రంథములు వారికి తిరిగి ఇవ్వలసినదిగా ఆదేశించిరి.

*(అస్సీరతుల్ హల్బియ, బాబ్ జిక్ర్ మఘాజియ సల్లల్లాహు అలైహి వసల్లం, ఘజ్వ ఖైబర్, సంపుటి 3, పేజి 49)*

యూదుల దుర్వ్యవహారము వలన వారికి శిక్షలు పడుచుండెను. అయినను శత్రువుతో కూడ ఇట్లు వ్యవహరించి అతని ధార్మిక భావాలను భంగపరుచటకు వారు ఇష్టపడక పోయిరి.

నేను వివరించిన కొన్ని వ్యక్తిగత సంఘటనలివి. మదీనాలో ఒక ఒప్పందము చేయబడినదని చర్చించి యుంటిని. ఆ ఒప్పందము ప్రకారము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిష్పక్షపాత వాతావరణమును కల్పించుటకు ప్రయత్నించి విధించిన షరతులు, అందిన కథనముల ద్వారా వారు ఆ సమాజములో శాంతి స్థాపన కొరకు కోరునదేమిటో చర్చించదలచితిని. దాని వలన సమాజములో శాంతి, మానవత్వ గొప్పదనము కూడ బలపడవలెనని వారు కోరిరి. మదీనాకు చేరిన తరువాత వారు యూదులతో కుదుర్చుకొనిన ఒప్పందపు కొన్ని షరతులివి.

1. ముస్లిములు, యూదులు పరస్పరము సానుభూతి, అన్యోన్యముతో యుందురు. ఒకరితో నొకరు వ్యతిరేకత, హత్యాచారమునవలంభించరు. (అయినను యూదులు దీనిని సదా భంగపరిచిరి. కాని వారు అనుగ్రహ వ్యవహారమునే అవలంభించిరి. కాని హద్దులు మీరినపుడు యూదులకు వ్యతిరేకముగా విధిలేక కఠిన చర్యలు తీసుకోవలసి వచ్చెను.)

2. రెండవ నిబంధన ఏమనగా ప్రతి జాతికి మత స్వాతంత్ర్యము గలదు. (అధికులు ముస్లిములైనను మీరు మీ ధర్మములో స్వతంత్రులు.)

3. మూడవదేమనగా పౌరులందరి ప్రాణాలు, ఆస్తులు సురక్షితము. ఏవడేని దౌర్జన్యము లేక నేరము చేయునది తప్ప. అందరిని గౌరవించబడును. (దీనిలో ఎట్టి భేదము కూడ యుండదు. నేరము ముస్లిం గాని, ముస్లిమేతరుడు గాని చేసినచో అతనికి శిక్ష పడును. భద్రత అందరి బాధ్యత, ప్రభుత్వ కార్యము)

4. అన్ని విధములైన వివాదములు, స్పర్థల తీర్మానము కొరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ప్రవేశపెట్టబడును. ప్రతి తీర్మానము అల్లాహ్ ఆదేశానుసారము చేయబడును. (అల్లాహ్ ఆదేశమనగా ప్రతి జాతి ధర్మ శాసనము ప్రకారము. అత్యున్నత అధికారిగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యున్నందు వలన న్యాయము వారే చేయవలసి యుండెను. కాని న్యాయము ఆయా ధర్మ శాసన ప్రకారము చేయబడేది. యూదుల ధర్మ శాసన ప్రకారము వారి కొన్ని తీర్పులు అప్పుడు చేయబడినవి. కాని ఇప్పుడు వాటిపై క్రైస్తవులు లేదా ఇతరులు అన్యాయము జరిగినదని అభ్యంతరము తెలుపుదురు. నిజానికి ఆ తీర్పులు వారి ఇష్ట ప్రకారము వారి షరతులపైనే చేయబడి యుండెను.)

మరో షరతు ఏమనగా ఏ పక్షము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి లేనిదే యుద్ధమునకు వెళ్ళరాదు. (ఏ ప్రభుత్వములో వుంటామో ఆ ప్రభుత్వమునకు కట్టుబడి వుండుట అనివార్యము. ఇప్పటి మత యుద్ధ వ్యవస్థలకు కూడ ఈ షరతులు వర్తించును. అనగా నివసించు ప్రభుత్వ సైన్యములో చేరి ప్రభుత్వము లేదా దేశ సైన్యము యుద్ధము

చేసినచో వారు కూడ పాల్గొనుట తప్ప ప్రభుత్వ అనుమతి లేకుండా వారెట్టి యుద్ధము చేయుటకు ఆస్కారము లేదు.)

మరో షరతు ఏమనగా యూదుల, ముస్లిములకు విరుద్ధముగా ఏ జాతైనా యుద్ధము చేసినచో పరస్పర సహాయమునకు సిద్ధమగుదురు. (అనగా రెండు పక్షములలో నుండి ఒక పక్షమునకు విరుద్ధముగా యుద్ధము సంభవించినచో ఆ పక్షమునకు సహాయమందించుట. శత్రువుతో సంధి రూపములో ముస్లింలు, ముస్లిమేతరులిద్దరికి సంధిలో ఏదేని ప్రయోజనము, లాభము కలిగినచో ఆ లాభముతో ప్రతి పక్షము విభజన ప్రకారము లాభము పొందును).

ఈ విధముగనే ఎవడేని మదీనాపై దండెత్తినచో అందరు కలిసి ఎదురింతురు.

మరో షరతు ఏమనగా ఖురైష్ మక్కా వారి సహాయకులకు యూదుల వైపు నుండి ఎట్టి సహాయముగాని శరణము గాని ఇవ్వబడదు. (ఎందుకనగా ముస్లింలను అచటి నుండి మక్కా వ్యతిరేకులే వెడలగొట్టియుండిరి. ముస్లిములు ఇచటికి వచ్చి శరణము పొంది యుండిరి. కనుక ఈ ప్రభుత్వములో యుండువారు ఆ శత్రు జాతితో ఎట్టి ఒప్పందము చేయలేరు, సహాయము పొందలేరు).

ప్రతి జాతి తమ ఖర్చులను స్వయముగా భరించును. ఈ ఒప్పందము ప్రకారము క్రూరుడుగాని, విద్రోహి గాని, పాపాత్ముడు శిక్ష నుండి గాని ప్రతీకారము నుండి గాని సురక్షితముగా నుండడు. (అనగా ఎవడేని క్రూరుడైనను, పాపాత్ముడైనను, తప్పు చేసినవాడైనను అతనికి శిక్ష ఇవ్వబడును. నిష్పక్షపాతముగా వ్యవహరించబడును. అతడు ముస్లిం

గాని, యూదుడు, ఏ ఇతరులైనను శిక్షకు అర్హుడు).

*(సంక్షిప్త సారాంశము: సీరత్ ఖాతమున్నబియ్యీన్ రచన*

*హ॥జత్ మిర్జా బషీర్ అహ్మద్ ర.అ. పుట 279)*

ఈ మత సామరస్యము, స్వాతంత్ర్యమును స్థాపించుటకు వారు (స.అ) నజ్రాన్ బృందమును మస్జిద్ నబ్వీలో ఆరాధించుటకు అనుమతించిరి. వారు తూర్పు వైపు ముఖము చేసి తమ ఆరాధనను పూర్తి చేసిరి. కాని అనుచరులు అలా చేయరాదని భావించియుండిరి. వారు (స.అ) ఫర్వా లేదని తెలిపిరి.

నజ్రాన్ వాసులకు వారు (స.అ.) శాంతి పత్రము నొసంగిన చర్చ కూడ గలదు. దానిలో ముస్లిం సైన్యము ద్వారా ఈ క్రైస్తవుల (నజ్రాన్ నుండి వచ్చిన వారి) సరిహద్దుల భద్రతా బాధ్యతలను వారు (స.అ) స్వీకరించిరి. అదేగాక వారి ఆరాధనాలయాలు, ప్రార్థనా స్థలములు, ప్రయాణికుల ఆశ్రమాలు అవి దూరప్రాంతాలలో గాని, నగరములలో గాని, పర్వతములలో, అరణ్యములలో నుండిన గాని వాటి భద్రత బాధ్యత ముస్లింలది. వారికి వారి ధర్మము ప్రకారము ప్రార్థనలు చేయు స్వాతంత్ర్యముండును. వీటి భద్రత కూడ ముస్లింల కర్తవ్యము. ఎందుకనగా ఇపుడు వీరు ముస్లిం ప్రభుత్వ ప్రజలు కనుక వీరి భద్రతా బాధ్యత కూడ నా కర్తవ్యమని ఆంహ॥జత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుడివిరి.

తరువాత ఇట్లు గలదు. ముస్లింలు తన యుద్ధ కార్యములలో వారిని (క్రైస్తవులను) వారి ఇష్టములేనిది చేర్చలేరు. వారి మత గురువులు, మత పెద్దలు పదవుల నుండి తొలగించబడరు. వారు తమ పనులు ఎప్పటి వలె చేయుచుందురు. వారి ఆరాధనాలయాలలో ఎలాంటి జోక్యము

వుండదు. ఏ రూపములోను ఉపయోగించబడవు. ఆశ్రమములుగా చేయబడవు, మరే ఉద్దేశముతో వారి అనుమతి లేనిదే వినియోగించబడవు. విద్వాంసులు, సన్యాసులు ఎక్కడున్నను వారితో ఎట్టి పన్ను తీసికోబడదు. ఒక ముస్లిం భార్య క్రైస్తవ మతస్తురాలు అయినచో ఆమె ఆరాధన తమ ఆచారము ప్రకారము సలుపుటకు స్వతంత్రురాలు. మత పండితుల వద్దకు తమ సమస్యలను పరిష్కరించుకొనుటకు పోవచ్చును. క్రైస్తవుల మందిరముల మరమ్మతులకు వారు ముస్లిముల నుండి ఏదేని సహాయము అనగా ధన సహాయముగాని నైతిక సహాయము గాని అడిగినచో ముస్లింలు సహాయము చేయుట ఉత్తమమైనది. ఇది రుణముగాని, ఉపకారముగాని కాదు. దీని వలన ఒప్పందమును బలపరచినట్లగుటయే కాక పరస్పర సహాయముతో కార్యములొనరించు ఆస్కారము గలదు.

*(సారాంశము అజ్ జాదల్ మఆద్ ఫీ హుదా ఖైరుల్ ఇబాద్,*

*ఫసల్ ఫీ ఖుదూమ్ వఫద్ నజ్రాన్)*

ధర్మ స్వతంత్రత, సామరస్య స్థాపన కొరకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రమాణములివి. అయినను దౌర్జన్యము, ఖడ్గ బలముతో ఇస్లాం వ్యాపించినదని ఆరోపించుట చాలా తీవ్ర అన్యాయము, దౌర్జన్యము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లు సెలవిచ్చిరి.

"గ్రంథము గల వారు అరబ్బు అన్యారాధకులు దుర్వ్యవహారములో మితిమీరి దుష్కార్యములొనరించి పుణ్యము చేసితిమని భావించి, నేరములు త్యజించక శాంతి భద్రతలను భంగపరచు చుండినప్పుడు అల్లాహ్ తన సందేశహరునికి ప్రభుత్వ అధికారమునిచ్చి బీద సాదలను రక్షించదలచెను.

అరబ్బు దేశము సర్వ స్వాతంత్ర్యము గలదై యున్నందున వారు ఏ రాజు ప్రభుత్వ అధీనములో లేకుండిరి. కనుక ప్రతి పక్షము నిబంధనలను పాటించక ధైర్యముగా జీవించేది. (ఎవడి అధీనములో లేనందుకు ఎట్టి చట్టము లేకుండెను) వారికెట్టి శిక్షా చట్టములు లేకుండెను. కనుక వారు దినదినము నేరములలో మునిగి పోయియుండిరి. కనుక అల్లాహ్ ఆ దేశమును అనుగ్రహించి ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆ దేశమునకు ప్రవక్తగా పంపడమే కాక ఆ దేశమునకు రాజుగా కూడ చేసెను. న్యాయ, సైనిక, ఆర్థిక విషయాలతో క్రోడీకరించి సంపూర్ణమైన చట్టముగా పవిత్ర ఖుర్ఆన్‌ను అవతరింప జేసెను. కనుక ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక రాజుగా మొత్తము వర్గముల అధికారిగా యుండిరి. ప్రతి ధర్మము వారు తమ వ్యాజ్యముల తీర్మానము వారి (స.అ)తో చేయించేవారు.

ఒక సారి ఒక ముస్లిం, ఒక యూదుని వ్యాజ్యము వారి న్యాయస్థానమునకు వచ్చినపుడు వారు పరిష్కరించి యూదుడు సత్యవంతుడని ముస్లింకు వ్యతిరేకముగా వ్యాజ్యపు డిగ్రీ ఇచ్చిరని పవిత్ర ఖుర్ఆన్‌తో నిరూపించబడినది. (దీని చర్చ నేను చేసియున్నాను) కాని కొందరు అజ్ఞాన వ్యతిరేకులు పవిత్ర ఖుర్ఆన్‌ను శ్రద్ధగా చదవక ప్రతి దానిని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వమునకు అంటగట్టుదురు. వాస్తవమునకు ఇట్టి శిక్షలు రాజుగా ఇవ్వబడుచుండెను". (అనగా ప్రభుత్వ కార్యమిది)

ఇస్రాయీల్ సంతతిలో హజ్రత్ మూసా (అ.స) తరువాత సందేశహరులు వేరు, రాజులు వేరే యుండువారు. వారు పరిపాలనపరంగా

శాంతిని స్థాపించువారు. కాని ఆం‌హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమయమున ఈ రెండు పదవులను అల్లాహ్ వారికే (ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకే) నొసంగి నేరస్తులను మినహాయించి మిగిలిన వారితో వ్యవహరించినది ఈ క్రింది సూక్తిలో తెలుపబడినది

وَقُلْ لِّلَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ وَالْاُمِّيّٖنَ ءَاَسْلَمْتُمْ۔
فَاِنْ اَسْلَمُوْا فَقَدِ اهْتَدَوْا۔ وَاِنْ تَوَلَّوْا فَاِنَّمَا عَلَيْكَ الْبَلٰغُ

***(ఆలె ఇమ్రాన్: 21)*** అనగా ఓ ప్రవక్త ! గ్రంధము గల వారి, అరబ్బు అనాగరికులతో “మీరు ఇస్లాం ధర్మములో చేరుదురా! అని అడుగుము. ఇస్లాంను స్వీకరించినచో మార్గదర్శనము పొందెదరు. విముఖులైనచో కేవలము మా కార్యము అల్లాహ్ ఆదేశమును అందజేయుట మాత్రమే.) ఈ సూక్తిలో మీరు వారితో యుద్ధము చేయమని ఈ కార్యము కూడ మీదేనని వ్రాయబడలేదు. ముస్లింలను హతమార్చి, శాంతి భద్రతలను భంగపరచుచు, చౌర్యములలో మునిగిన నేరస్తులతో మాత్రమే యుద్ధము చేయవలెనని తెలియును. ఈ యుద్ధము రాజుగా నుండెను కాని ప్రవక్తృత్వముగా కాదు. (అనగా వారు (స.అ) ప్రభుత్వ అధికారిగా నున్నపుడు యుద్ధము చేయువారు. సందేశహరునిగా యున్నందుకు కాదు.) అల్లాహ్ నుడివినట్లు

وَقَاتِلُوْا فِىْ سَبِيْلِ اللّٰهِ الَّذِيْنَ يُقَاتِلُوْنَكُمْ وَلَا تَعْتَدُوْا ۔ اِنَّ اللّٰهَ لَايُحِبُّ الْمُعْتَدِيْنَ

*(అల్‌బఖరహ్:191)* అనగా అల్లాహ్ మార్గములో మీతో యుద్ధము చేయు వారితో మీరు యుద్ధము చేయుము. అనగా ఇతరులతో సంబంధము లేదు. బలవంతము చేయకుము. బలవంతము చేయువారిని అల్లాహ్

ఇష్టపడడు.”

*(చష్మయె మారిఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 242,243)*

కనుక ఈ ధర్మశాసనము అవతరించిన సందేశహరుడు, తమపై అవతరించిన ఆదేశములను ఎట్లు అతిక్రమించును. మక్కాను జయించినప్పుడు వారు (స.అ) ఇస్లాంలో చేరినచో శాంతి లభించునను షరతు లేకుండానే అందరిని క్షమించినాను అని ప్రకటన చేసియుండిరి. దీని ఒక ఉదాహరణ కూడ మనము చూచియున్నాము. దీనికి అనేక రూపములుండెను. కాని తప్పక ఇస్లాం స్వీకరించినచో క్షమించబడునని ఇందులో లేకుండెను. వివిధ ప్రదేశాలకు వెళ్లినను, చేరినను ఒక పతాకము క్రింద చేరినను, కాబా గృహములో పోయినను, ఎవరి గృహములో కైన పోయినను క్షమించబడునని ప్రకటన చేయబడియుండెను. మనమెక్కడా చూడని ఇదొక గొప్ప ఉదాహరణ, సంపూర్ణముగా ఇట్లు ప్రకటించబడెను. ﴿لَا تَثْرِيْبَ عَلَيْكُمُ الْيَوْم﴾ అనగా! పొమ్ము ఈ రోజు మీకెట్టి ఆక్షేపము లేదు. ఇట్టి ఉత్తమోత్తమ ఉదాహరణములను స్థాపించి ఈ బోధనలనే మనకు కూడ బోధించిన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నకు వేలాది దురూద్, సలాం.

అల్లాహ్ మనందరిని కూడ దీనిని ఆచరించుటకు అనుగ్రహించుగాక! (ఆమీన్)